# కొమురం భీం స్ఫూర్తితో హక్కుల సాధనకై ఉద్యమిద్దాం

**టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్**



**ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి ):** జర్నలిస్టులు ఐక్యంగా ఉంటేనే హక్కులు సాధించుకోవచ్చు అని,పోరాటయోధుడు కొమురం భీం స్ఫూర్తితో హక్కుల సాధన కోసం ఉద్యమించాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం (టీయూడబ్ల్యూజేఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో జైనూర్, సిర్పూర్ యు, లింగాపూర్ మండలాల పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు ఆత్మ ఉకారాం మరణం పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. అనంతరం టియుడబ్ల్యూజే జిల్లా 3వ మహాసభకు సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరవారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం టీ యూ డబ్ల్యు జే అండగా ఉంటుందని అన్నారు.జర్నలిస్టుల ఇండ్ల స్థలాల, ఇండ్లు దీర్ఘకాలిక సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఉద్యమాలు నిర్వహించాల్సి వస్తుందని స్పష్టం చేశారు. జర్నలిస్టుల జిల్లా మహాసభకు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూ డబ్ల్యుజే జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సంపత్ కుమార్, జిల్లా అక్రెడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్, టి యు డబ్ల్యు జే జిల్లా నాయకులు రాధాకృష్ణ చారి, నరేందర్, అబ్దుల్ జమీల్ , రామేశ్వర్ , ఆసిఫ్, దత్త , రాము, రవీందర్, ఈలయ, రోహిదాస్, షర్ఫుద్దీన్, అజీజ్, దిస్సర్, సాబీర్ తదితరులు పాల్గొన్నారు.కొమురం భీం జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఏర్పాటుకొమురం భీం జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. కొమురం భీం జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ చీఫ్ అడ్వైజర్గా అబ్దుల్ రహమాన్, సంపత్ కుమార్, ప్రకాష్ గౌడ్, అడ్వైజర్లుగా అన్వారావు , యోగానంద స్వామి , నాగానంద్, సొసైటీ కన్వీనర్ గా ఆత్రం ఆనంద్ రావు, కోకన్వీనర్లుగా పి నరేందర్ , షేక్ జమీల్, సభ్యులుగా రామేశ్వర్, ఆత్రం రాము, శంకర్, ప్రకాష్, షర్ఫుద్దీన్, దత్త, రోహిదాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సొసైటీ కన్వీనర్ గా ఎన్నికైన ఆనంద్ రావు, చీఫ్ అడ్వైజర్ అబ్దుల్ రహమాన్, సంపత్ కుమార్, ప్రకాష్ గౌడ్ లకు శాలువలతో ఘనంగా సత్కరించారు.

# ఓటు హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ భారీ నిరసన

**మంచిర్యాల /సెప్టెంబర్ 28 (వుదయం ప్రతినిధి):**



ఏఐసీసీ, టీపీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఏకపక్ష ధోరణిని నిరసిస్తూ, ఎస్ఐఆర్ ప్రక్రియలో అక్రమాలు, అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తూ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ లేవనెత్తుతున్న అంశాలను పారదర్శకంగా పరిశీలించాలని, ఓటర్ల హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని, దాని పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుందని తెలిపారు.మంచిర్యాల కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కార్పొరేటర్ తూముల నరేష్ అధ్యక్షతన జరిగిన ఈ నిరసనలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. తర్వాత జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్న కాంగ్రెస్ నాయకులు కలెక్టర్‌ను కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూముల నరేష్, జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, కార్పొరేటర్లు, జిల్లా కాంగ్రెస్ కమిటీ నాయకులు, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, ఎస్సీ, బీసీ, డాక్టర్, మైనారిటీ సెల్ నాయకులు, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ప్రజాస్వామ్య విలువలు, ఓటర్ల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని నాయకులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# అంగన్వాడి కేంద్రంలో ఘనంగా పోషణ మాస వేడుకలు

**మహాదేవపూర్: సెప్టెంబర్ 28(వుదయం ప్రతినిధి) :**



మహాదేవపూర్ మండలం మెట్టుపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఓ రాధికా రెడ్డి, సూపర్వైజర్ స్పందన ఆదేశాల మేరకు పోషణ మాసం కార్యక్రమాన్ని సోమవారం అంగన్వాడీ టీచర్ దీపిక ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పోషకాహార పదార్థాలతో ఏర్పాటు చేసిన ప్రదర్శనను నిర్వహించి వివిధ రకాల ఆహార పదార్థాల్లో లభించే పోషక విలువలను వివరించారు చిన్నారులకు పోషకాహారం అందించడంతోపాటు వారి ఆరోగ్యకరమైన ఎదుగుదలపై తల్లిదండ్రులు ప్రత్యేకశ్రద్ధ వహించాలని సూచించారు గర్భిణీలు బాలింతలు, చిన్నారులకు సమతుల్య ఆహారం అందించడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరచవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో మెట్టుపల్లి సర్పంచ్ వెన్నపురెడ్డి సంజీవరెడ్డి ఉపసర్పంచ్ శ్రీ రాముల రాజయ్య కార్యదర్శి మంజూర్ ఆశా వర్కర్ తిరుపతమ్మ గర్భిణీలు బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు స్వర్ణకార సంఘం ఆర్థిక చేయూత.

**పరకాల సెప్టెంబర్ 28 (వుదయం ప్రతినిధి):**



అనారోగ్యంతో మృతి చెందిన స్వర్ణకార సంఘ సభ్యుడు జంభుకారం రమేష్ తల్లి జంబుకారం వెంకట నరసమ్మ (60) కుటుంబాన్ని స్వర్ణకార సంఘం ప్రతినిధులు పరామర్శించి ఆర్థిక చేయూత అందించారు.సంఘం ఆధ్వర్యంలో కుటుంబానికి 50 కిలోల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు అందజేసి, అన్ని వేళలా అండగా ఉంటామని పరకాల స్వర్ణకార సంఘం సభ్యులు పలువురు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మారుపాక విజయ్ కుమార్, కోశాధికారి మంగళ రమేష్, ఉపాధ్యక్షుడు ఉడ్రోజు ఉత్తం కుమార్, యూత్ వైస్ ప్రెసిడెంట్ మునిగంటి విద్యాసాగర్, సంయుక్త కార్యదర్శి కడార్ల సందీప్, ప్రచార కార్యదర్శి కందుకూరి రంజిత్, సహాయ కార్యదర్శి కందుకూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ అండతో ఈసీ నియంతలా వ్యవహరిస్తోంది



**జ్ఞానేష్ కుమార్‌ను వెంటనే పదవి నుంచి తొలగించాలి**

**– ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి**

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 28 (వుదయం ప్రతినిధి):**

బీజేపీ ప్రభుత్వం అండతో ఎన్నికల సంఘం నియంతలా వ్యవహరిస్తోందని కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. ఎస్ఐఆర్ పేరుతో ఓటర్ల హక్కులను హరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని,ఎన్నికల సంఘం విశ్వసనీయతను కాపాడేందుకు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను వెంటనే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో అవకతవకలను నిరసిస్తూ జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మహాధర్నాలో కంది శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుంచి భారీ ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరుకున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కార్యాలయం ఎదుట బైఠాయించి కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాజ్యాంగం ప్రకారం ముగ్గురు ఎన్నికల కమిషనర్లకు సమాన హక్కులు ఉన్నప్పటికీ, ఇతర కమిషనర్ల సూచనలను పక్కనపెట్టి కేంద్రం అండతో ఈసీ వ్యవహరిస్తోందని కంది శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. "ఎన్నికల సంఘం స్వతంత్రంగా పనిచేయాలి. కానీ కేంద్ర ప్రభుత్వ ఒత్తిడికి అనుగుణంగా వ్యవహరిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం" అని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ పేరుతో ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని ఆరోపించిన ఆయన... దేశవ్యాప్తంగా భారీ సంఖ్యలో ఓటర్ల పేర్లు తొలగించే చర్యలు జరుగుతున్నాయని విమర్శించారు. రెండో విడత ఎస్ఐఆర్‌లో నోటీసుల పేరుతో ఓటర్లను భయాందోళనకు గురిచేస్తున్నారని అన్నారు. "ఈ దేశంలోనే పుట్టి, ఈ మట్టిలోనే పెరిగిన భారతీయులను మళ్లీ తమ పౌరసత్వాన్ని నిరూపించుకోవాలని చెప్పడం అవమానకరం. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది. ఆ హక్కును కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ పోరాడాలి" అని కంది శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను తీవ్రంగా విమర్శించిన ఆయన.. జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని, లేని పక్షంలో కేంద్ర ప్రభుత్వం ఆయనను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. "జ్ఞానేష్‌కుమార్‌ను తొలగించేవరకూ మా పోరాటం కొనసాగుతుంది" అని స్పష్టం చేశారు. ధర్నా అనంతరం జ్ఞానేష్‌కుమార్ దిష్టిబొమ్మ దహనం చేసేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల మధ్య కొద్దిసేపు తోపులాట జరిగింది. ఈ ఘటనలో కంది శ్రీనివాసరెడ్డి మణికట్టుకు స్వల్ప గాయాలయ్యాయి. అనంతరం ఆయన ప్రైవేట్ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించుకున్నారు. మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఖిజర్ పాషా, మార్కెట్ కమిటీ చైర్మన్లు బోరంచు శ్రీకాంత్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ గిమ్మ సంతోష్, రాజు యాదవ్, అనిల్‌ఖాన్, పరమేశ్వర్, సిద్దార్థ ఆనంద్‌రావు, అన్నపూర్ణ, కపిల్, మోతిరాం, షాహిద్, బురుగుల మల్లేష్, రూపేష్‌రెడ్డి, పోతారెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ వ్యవస్థలను బీజేపీ ప్రభుత్వం భ్రష్టుపట్టిస్తోంది

**- జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి**

**– డీసీసీ అధ్యక్షుడు డా. నరేష్ జాదవ్**

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 28 (వుదయం ప్రతినిధి):**




రాజ్యాంగబద్ధమైన వ్యవస్థలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం భ్రష్టుపట్టిస్తోందని డీసీసీ అధ్యక్షుడు డా. నరేష్ జాదవ్ ఆరోపించారు. ఎన్నికల సంఘం విశ్వసనీయతను కాపాడేందుకు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం పనితీరు, ఓటర్ల జాబితా సవరణలో చోటుచేసుకుంటున్న పరిణామాలను నిరసనగా జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం డా. నరేష్‌జాదవ్ నాయకత్వంలో భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుంచి వందలాది మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ సాగింది. ర్యాలీకి ముందు గాంధీచౌక్, అంబేద్కర్ చౌక్‌లలో మహాత్మాగాంధీ, డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో నరేష్ జాదవ్ మాట్లాడుతూ.. ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం కలిగించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉంటుందన్నారు. ఎన్నికల కమిషనర్ల మధ్యే నిర్ణయాలపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఈసీ వ్యవహారశైలిపై ప్రజలకు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు."ఎన్నికల సంఘం తీసుకునే నిర్ణయాలపై కమిషనర్లే అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నట్లు నివేదికలు వస్తున్నాయి. అసలు ఏం జరుగుతుందో ప్రజలకు వెల్లడించాలి. ఎన్నికల వ్యవస్థపై ప్రజల విశ్వాసం దెబ్బతినకుండా ఎన్నికల సంఘం పూర్తి పారదర్శకతతో వ్యవహరించాలి" అని నరేష్ జాదవ్ స్పష్టం చేశారు.ఓటర్ల నమోదు, పేర్ల తొలగింపు-పునరుద్ధరణ, ఫారం-6 మార్పులు, ఓటర్ల డేటాబేస్ నిర్వహణ వంటి కీలక అంశాల్లో పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భారీ సంఖ్యలో ఓటర్ల పేర్లు మూసివేయడంతో జాబితా నుంచి తొలగించబడుతున్నాయని పేర్కొన్నారు. "అర్హత ఉన్న ఒక్క ఓటరు పేరు కూడా అన్యాయంగా తొలగించకూడదు. ప్రతి ఓటరుకు నోటీసు ఇవ్వాలి. తన వాదన వినిపించే అవకాశం కల్పించాలి. ఓటు హక్కును కాపాడటం అంటే ప్రజాస్వామ్యాన్ని కాపాడటమే" అని తేల్చిచెప్పారు. ఎన్నికల కమిషనర్ల మధ్య నమోదైనట్లు నివేదించిన అభ్యంతరాలు, సంబంధిత ఫైళ్లు, అంతర్గత నోట్లు, సమావేశాల మినిట్స్‌ను చట్టపరమైన పరిమితులకు లోబడి బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఐఆర్‌లో ఓటర్ల పేర్ల తొలగింపు, పునరుద్ధరణ విధానంపై స్వతంత్ర సమీక్ష చేపట్టాలని స్పష్టం చేశారు."ఓటర్ల హక్కుల పరిరక్షణ విషయంలో కాంగ్రెస్ పార్టీ వెనక్కి తగ్గదు. ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే చర్యలను ప్రజల తరఫున ప్రశ్నిస్తాం. ఎన్నికల వ్యవస్థను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకునే ప్రయత్నాలను అడ్డుకుంటాం" అని నరేష్ జాదవ్ హెచ్చరించారు. కలెక్టర్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత ధర్నా అనంతరం కాంగ్రెస్ కార్యకర్తలు ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మ దహనం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, కార్యకర్తల మధ్య కొద్దిసేపు తోపులాట జరగడంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్‌కు కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఓటర్ల హక్కుల రక్షణ, ఎస్ఐఆర్‌లో పారదర్శకత, ఎన్నికల సంఘం జవాబుదారీతనంపై తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సోయం బాపూరావు, ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి, బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్, మాజీ డీసీసీ జనరల్ సెక్రటరీ గండ్రత్ సుజాత, మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి, మార్కెట్ చైర్మన్ బోరంచు శ్రీకాంత్‌రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల నాయకులు, పాల్గొన్నారు.

# ఆర్టీసీ ప్రయాణికులకు మరిన్ని బోర్డింగ్ పాయింట్లు

**- రీజనల్ మేనేజర్ డి. విజయభాను**

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 28 (వుదయం ప్రతినిధి):**



ముందస్తు రిజర్వేషన్ చేసుకునే ప్రయాణికుల సౌకర్యార్థం టీజీఎస్ఆర్టీసీ ఆదిలాబాద్ రీజియన్ పరిధిలోని డిపోల నుంచి హైదరాబాద్, సికింద్రాబాద్ వైపు వెళ్లే బస్సులకు అదనపు బోర్డింగ్ పాయింట్లను ఏర్పాటు చేసినట్లు రీజినల్ మేనేజర్ డి. విజయభాను తెలిపారు. దీంతో ప్రయాణికులు తమకు సమీపంలోని నిర్దేశిత స్టేజీల నుంచే బస్సు ఎక్కే అవకాశం ఉంటుందన్నారు.ఇప్పటివరకు బోర్డింగ్ పాయింట్ గురించి డ్రైవర్‌కు ఫోన్ ద్వారా తెలియజేయాల్సి వచ్చేదని, తాజాగా డ్రైవర్ వద్ద ఉన్న టిమ్ మిషన్‌లోనే బోర్డింగ్ పాయింట్ వివరాలు కనిపించేలా సదుపాయం కల్పించినట్లు తెలిపారు.ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్‌కు రిమ్స్, కేబీసీ గార్డెన్, మావల వద్ద, హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్‌కు బోయిన్‌పల్లి, సుచిత్ర ఎక్స్ రోడ్, కొంపల్లి, మేడ్చల్ వద్ద బోర్డింగ్ పాయింట్లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. నిర్మల్, భైంసా, మంచిర్యాల, ఆసిఫాబాద్ డిపోల పరిధిలోనూ పలు ప్రాంతాల్లో ఈ సదుపాయం కల్పించినట్లు తెలిపారు.ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుని సురక్షితంగా, సౌకర్యవంతంగా ప్రయాణించాలన్నారు

# ఓటర్లతో చెలగాటం.. ప్రజాస్వామ్యానికే ముప్పు



**– కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్‌రెడ్డి**

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 28 (వుదయం ప్రతినిధి):** ఓటు హక్కు అనేది ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి ఉన్న ప్రాథమిక హక్కు అని, ఆ హక్కును ప్రశ్నార్థకం చేసేలా ఓటర్ల జాబితా సవరణ జరగకూడదని రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఓటర్ల జాబితాలో మార్పులపై దేశవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం విశ్వసనీయతను కాపాడేందుకు సీఈసీ జ్ఞానేష్‌కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. డీసీసీ అధ్యక్షుడు డా. నరేష్ జాదవ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన కాంగ్రెస్ భారీ నిరసన ర్యాలీ, కలెక్టరేట్ ధర్నాలో శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. గాంధీచౌక్, అంబేద్కర్‌చౌక్‌లో మహాత్మాగాంధీ, డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించిన అనంతరం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించారు.కలెక్టరేట్ ఎదుట ధర్నా సందర్భంగా సీఈసీ దిష్టిబొమ్మ దహనానికి కార్యకర్తలు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. అనంతరం అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఓటర్ల హక్కుల పరిరక్షణ విషయంలో కాంగ్రెస్ ప్రజల గొంతుకగా నిలుస్తుందని శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో అర్హులైన ఓటర్ల హక్కులకు ఎలాంటి నష్టం జరగకుండా ఎన్నికల సంఘం స్పష్టమైన సమాధానం ఇవ్వాలని కోరారు. ఓటర్ల పేర్ల తొలగింపు, చేర్పుల విషయంలో ప్రతి దశలో ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఈసీపై ఉందన్నారు.కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు డా. నరేష్ జాదవ్, మాజీ ఎంపీ సోయం బాపూరావు, కంది శ్రీనివాసరెడ్డి, ఆడే గజేందర్, గండ్రత్ సుజాత, అల్లూరి సంజీవరెడ్డి, బండారి అనూష సతీష్, మల్లేపుల సత్యనారాయణ, అశోక్‌రెడ్డి, సంతోష్, రాజు యాదవ్, ఖిజర్ పాషా పాల్గొన్నారు.

# ఓట్ల తొలగింపు మోదీ, అమిత్‌షాల కుట్రే

**– బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆడే గజేందర్**

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 28 (వుదయం ప్రతినిధి):**



రాబోయే ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందేందుకే బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా అక్రమంగా ఓట్ల తొలగింపునకు కుట్ర చేస్తోందని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి, ఆర్‌జీపీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆడే గజేందర్ ఆరోపించారు. ఓట్ల తొలగింపునకు వ్యతిరేకంగా సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు నిర్వహించిన పాదయాత్ర, ధర్నాలో ఆయన పాల్గొన్నారు. మోదీ, అమిత్‌షాల ఆదేశాలతోనే ప్రతిపక్షాలకు పట్టున్న ప్రాంతాల్లో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిస్తున్నారని ఆరోపించారు. ఓటు హక్కు పరిరక్షణలో విఫలమైన ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బోథ్ నియోజకవర్గంలో ప్రతి ఓటరుకు కాంగ్రెస్ అండగా ఉంటుందని, ఓట్ల తొలగింపుపై న్యాయపరంగా, ప్రజా క్షేత్రంలో పోరాడుతామని స్పష్టం చేశారు.కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు డా. నరేష్ జాదవ్, కంది శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీ సోయం బాపూరావు, బోరంచు శ్రీకాంత్‌రెడ్డి, గండ్రత్ సుజాత, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# 60 మంది విద్యార్థినులకు స్కూలు బ్యాగులు అందజేత

**మంచిర్యాల /రామకృష్ణాపూర్/సెప్టెంబర్ 28(వుదయం ప్రతినిధి):**



రాష్ట్ర కార్మిక, గనుల, ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు, కాకా వెంకటస్వామి ఆశయ సాధనలో భాగంగా రామకృష్ణాపూర్ రెండో వార్డులోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించే సుమారు 60 మంది విద్యార్థినులకు స్కూల్ బ్యాగులు, వాటర్ బాటిళ్లను సోమవారం పంపిణీ చేశారు.కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి బత్తుల వేణు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథులుగా జిల్లా అధికార ప్రతినిధి అబ్దుల్ అజీజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు గత నాలుగు దశాబ్దాలుగా విశాఖ ట్రస్ట్ సేవలు అందిస్తోందని, విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ను ఆదర్శంగా తీసుకొని ఈ బ్యాగులు విద్యార్థినిలకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. విద్యాదానం ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పుల్లూరి తిరుమల , కళ్యాణ్, కూతురు ప్రభాకర్, మాజీ కౌన్సిలర్ పార్వతి విజయ, పట్టణ కార్యదర్శి భైర మల్లేష్, నర్ర శ్రీనివాస్, కుదిరే రామస్వామి, సంఘ తిరుపతి, రవీందర్, రామ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ భారీ నిరసన

**మంచిర్యాల /సెప్టెంబర్ 28 (వుదయం ప్రతినిధి):**

ఏఐసీసీ, టీపీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఏకపక్ష ధోరణిని నిరసిస్తూ, ఎస్ఐఆర్ ప్రక్రియలో అక్రమాలు, అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తూ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ లేవనెత్తుతున్న అంశాలను పారదర్శకంగా పరిశీలించాలని, ఓటర్ల హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని, దాని పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుందని తెలిపారు.మంచిర్యాల కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కార్పొరేటర్ తూముల నరేష్ అధ్యక్షతన జరిగిన ఈ నిరసనలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. తర్వాత జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్న కాంగ్రెస్ నాయకులు కలెక్టర్‌ను కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూముల నరేష్, జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, కార్పొరేటర్లు, జిల్లా కాంగ్రెస్ కమిటీ నాయకులు, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, ఎస్సీ, బీసీ, డాక్టర్, మైనారిటీ సెల్ నాయకులు, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ప్రజాస్వామ్య విలువలు, ఓటర్ల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని నాయకులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.



# నాటి హద్దురాయి నేటి సర్వేకు ప్రామాణికం

**తహసిల్దార్ ముప్ప కృష్ణ**

**నల్లబెల్లి, సెప్టెంబర్ 28 (వుదయం):**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీసర్వే కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని అర్షనపల్లి గ్రామంలో సోమవారం నాడు కీలక పరిణామం చోటుచేసుకుంది. రెవెన్యూ సిబ్బంది, సర్వేయర్లతో కలిసి నిర్వహించిన రీసర్వే ప్రక్రియలో సుమారు 70 ఏళ్ల క్రితం నాటి పాత హద్దు రాయి లభ్యమైంది. గ్రామానికి చెందిన పురాతన హద్దు రాయి ఆధారంగానే అధికారులు సోమవారం భూ రీసర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో భాగంగా ప్రాథమికంగా గ్రామా సరిహద్దులను (గ్రామ కంఠం/హద్దులు) ఖచ్చితంగా నిర్ణయించినట్లు మండల తహసీల్దార్ ముప్పు కృష్ణ తెలిపారు. గ్రామ హద్దుల నిర్ధారణ అనంతరం మిగతా సర్వే ప్రక్రియ వేగవంతంగా సాగుతుందని పేర్కొన్నారు. ఈ భూ రీసర్వే కార్యక్రమంలో మండల సర్వేయర్లు, జీపీఓలు. రెవెన్యూశాఖ సిబ్బంది ప్రత్యక్షంగా పాల్గొని సర్వే పనులను పర్యవేక్షించారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన

**ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నేతల అంబాల చంద్రమౌళి మాదిగ**

**భూపాలపల్లి సెప్టెంబర్ 28 (వుదయం ప్రతినిధి):**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల గ్రామానికి చెందిన కొలుకూరి సునీల్ అనిల్ తల్లి కొలుగోరి ఈశ్వరమ్మ ఐదవ రోజు కార్యక్రమానికి హాజరై ఆమె చిత్రపటానికి పూలు వేసి నివాళి అర్పించారు అనంతరం రాఘవపూర్ గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అక్కల రాజయ్య, అక్కల బద్రయ్య తల్లి అక్కల లింగమ్మ దశదిన కర్మ లో పాల్గొని వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి మనోధర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు దొర్నాల రాజేందర్ మాదిగ, నేరెళ్ల ఓదెలు మాదిగ , రాం రాంచందర్ మాదిగ, రేణికుంట్ల శంకర్ మాదిగ, టేకుమట్ల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ, మండల సీనియర్ నాయకులు మచ్చ సారయ్య మాదిగ, ఎం ఎస్ పి టేకుమట్ల మండల గౌరవ అధ్యక్షులు అంబాల సారయ్య మాదిగ,టేకుమట్ల మండల ఉపాధ్యక్షులు ఎలుకటి నర్సయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి ఇల్లందుల శంకర్ మాదిగ,ముదిరాజ్ మండల ఉపాధ్యక్షులు వేమ వీరయ్య, బొజ్జపెల్లి ప్రభాకర్ మాదిగ,కొల్గురి శ్రీను, లాద్దునూరి మల్లేష్, అక్కల సది పాల్గొన్నారు.

# ఘనంగా భగత్ సింగ్ 119వ జయంతి వేడుకలు

**నేటి యువత భగత్ సింగ్ ని స్ఫూర్తిగా తీసుకోవాలి. ఎస్ఎఫ్ఐ.**

**భూపాలపల్లి సెప్టెంబర్ 28 (వుదయం ప్రతినిధి) :**



భూపాలపల్లి భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 119 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ నేటి యువత భగత్ సింగ్ ని స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమం అనంతరం విద్యార్థులు అందరితో 200 మంది విద్యార్థులతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది సంఘమిత్ర డిగ్రీ కాలేజ్ నుంచి బస్టాండ్ వరకు భగత్ సింగ్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది అనంతరం భగత్ సింగ్ గారి విగ్రహానికి ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ కోకన్వీనర్ స్వాతి అనూష పూలమాల వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ కార్తిక్ అఖిల్ అజయ్ విష్ణు సంఘమిత్ర కాలేజీ కమిటీ సభ్యులు సాయి కృష్ణ కౌశిక్ తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

# రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా నూతన పాలకవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**– చైర్మన్‌గా భేతి అశోక్ బాబు, వైస్ చైర్మన్‌గా శానబోయిన రాజకుమార్**

**వరంగల్ టౌన్, సెప్టెంబర్ 28 (వుదయం ప్రతినిధి) :**



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వరంగల్ జిల్లా శాఖ నూతన పాలకవర్గ ఎన్నికలు ఈరోజు ఘనంగా నిర్వహించారు. ఈ ఎన్నికలలో చైర్మన్‌గా భేతి అశోక్ బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే వైస్ చైర్మన్‌గా శానబోయిన రాజకుమార్, ట్రెజరర్‌గా బొల్లం శివ, మరియు స్టేట్ ఎంసీ మెంబర్‌గా నాడెం శాంతి కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు మేనేజింగ్ కమిటీ సభ్యులుగా కుసుమ సత్యనారాయణ (రిటైర్డ్ తహసీల్దార్), తోట సంపత్ (రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు), మండల పరశురాములు (ఎన్జీఓ), మామిడాల రమేష్ బాబు (అడ్వకేట్), వద్దిరాజు (టీఎన్జీఓ), చొప్పరి సోమయ్య (ఎన్జీఓ), ముల్క ప్రసాద్, పుల్లూరి వేణు (అడ్వకేట్), డాక్టర్ విద్యాసాగర్ రెడ్డి, మోతె తిరుపతి రెడ్డి, మరియు డాక్టర్ గజవెల్లి రాజకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏకగ్రీవంగా ఎన్నికైన చైర్మన్, ఇతర ప్రతినిధులకు పలువురు అభినందనలు తెలియజేశారు. అనంతరం నూతన పాలకవర్గ సభ్యులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వరంగల్ జిల్లా ప్రెసిడెంట్/ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద గారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఓటు హక్కు పరిరక్షణకు కాంగ్రెస్ పోరుబాట

### సీఈసీ రాజీనామా చేయాలని సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ ధర్నా



కోహీర్, సెప్టెంబరు 28 (వుదయం ప్రతినిధి): ఓటు హక్కు పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమానికి జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహీర్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమం బయలు దేరి వెళ్లారు ఓట్ల చోరీ వ్యవహారంపై నిరసన ఓట్ల చోరీ వ్యవహారంలో పక్షపాత నిర్ణయాలు తీసుకున్నారంటూ కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సీఈసీ జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేశారు. నియోజకవర్గంలోని బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు. ఆత్మ కమిటీ, సీడీసీ ప్రతినిధులు, మునిసిపల్ చైర్మన్లు, సర్పంచులు, కౌన్సిలర్లు, మాజీ జడ్పీటీసీలు, ఎంపీటీసీలు కార్యక్రమానికి హాజరయ్యారు. యువజన కాంగ్రెస్ నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల నేతలు సైతం నిరసనలో పాల్గొని ఓటు హక్కు పరిరక్షణకు మద్దతుగా నినాదాలు చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సాగాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు. ఓటర్ల హక్కులకు ఎలాంటి భంగం కలగకుండా ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఓటు హక్కు పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం భవిష్యత్‌లోనూ మరిన్ని నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోహీర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముజాఫర్ హుస్సేన్, మాజీ వైస్ ఎంపీపీ షాకీర్ ఆలీ. కౌన్సిలర్లు, శిరీష. శ్రీకాంత్.కాంగ్రెస్ నాయకులు ఇషు పటేల్. శంకర్.మతిన్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం: ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



మిరుదొడ్డి, సెప్టెంబర్ 28, వుదయం: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తున్నామని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు.సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం చెప్యాల ఎక్స్ రోడ్డులోని గురుకుల పాఠశాల ప్రహరీ గోడ, అల్వాల గ్రామంలో సీసీ రోడ్డు పనులు, అక్బర్ పేట-భూంపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో కమ్యూనిటీ భవనాలకు భూమి పూజ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి సోమవారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రవేశపెడుతున్న పథకాలు అర్హులైన

మాజీ సర్పంచ్ ను పరామర్శించిన ఎమ్మెల్యే అల్వాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ సర్పంచ్ ఎనగంటి కిష్టయ్య అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకొని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పరామర్శించారు. అధైర్య పడవద్దని కిష్టయ్యకు సూచించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స చేసుకోవడానికి తను వంతుగా సహకారం అందిస్తానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ప్రమీల దేవి, అంకిత, బీఆర్ఎస్ నాయకులు అంజిరెడ్డి, రాజిరెడ్డి, పోలీస్ రాజు, బాల్ రాజు, సత్యనారాయణ, దిలీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనా.. పెట్టుబడికి స్తోమత లేక..!

### తొలగించిన పేర్లను పునరుద్ధరించాలని ఎమ్మెల్యేకు వినతి
### త్వరలో శంకుస్థాపన చేస్తానని ఎమ్మెల్యే హామీ



మిరుదొడ్డి, సెప్టెంబర్ 28, వుదయం : మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను కట్టుకునేందుకు ముందస్తు పెట్టుబడి పెట్టే స్తోమత లేక వద్దనుకున్నామని, ఇప్పుడు గుడిసెల్లోనే తలదాచుకుంటున్నామని సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం కాసులాబాద్ గ్రామానికి చెందిన బుడగజంగాలు ఆవేదన వ్యక్తం చేశారు. కాసులాబాద్ గ్రామానికి చెందిన తమకు 13 ఇండ్లు ఇందిరమ్మ ఇండ్ల ఎల్-1 జాబితాలో మంజూరయ్యాయని లబ్ధిదారులు తెలిపారు. ఇల్లు కట్టుకునేందుకు ముందుగా పెట్టుబడి పెట్టాల్సి ఉండటంతో, ఆర్థిక స్తోమత లేక ఇండ్లు వద్దనుకోవడం జరిగిందని వెల్లడించారు. ఆ తర్వాత అధికారులు తమ పేర్లను జాబితా నుంచి తొలగించారన్నారు. తొలగించిన పేర్లను మళ్లీ మంజూరు చేయాలని కోరుతున్నారు. 5 లక్షలతో ఇల్లు కట్టించేందుకు ఓ కాంట్రాక్టర్ ముందుకు వచ్చారని, గతంలో ముందస్తు పెట్టుబడి భారం వల్లనే వెనకడుగు వేశామని లబ్ధిదారులు పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించి తమకు తిరిగి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం మిరుదొడ్డి మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినితో కలిసి దరఖాస్తు అందించారు. లబ్ధిదారుల వినతిపై ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వెంటనే స్పందించారు. అర్హులైన లబ్ధిదారులకు వెంటనే ఇండ్లు మంజూరు చేయాలని జిల్లా హౌసింగ్ అధికారులతో ఫోన్ లో మాట్లాడి సమస్యను వివరించారు. త్వరలోనే ఇండ్లు మంజూరైన వెంటనే తానే స్వయంగా వచ్చి శంకుస్థాపన చేస్తానని లబ్ధిదారులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బాలరాజు, సత్యనారాయణ, కాసులాబాద్ ఉప సర్పంచ్ రాజు, అంజిరెడ్డి, పోలీస్ రాజులు, సత్యనారాయణ, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు పౌష్టికాహారం ఎంతో అవసరం: మున్సిపల్ కమిషనర్ మహేష్

### అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసోత్సవం
### చిన్నారులకు, గర్భిణీలకు పౌష్టికాహారం పై అవగాహన
### అంగన్వాడి టీచర్ సత్యలక్ష్మి ని సన్మానించిన కమిషనర్



దుబ్బాక ప్రతినిధి, సెప్టెంబర్ 28, అఖండదీపం: చిన్నారుల ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో అవసరమని మున్సిపల్ కమిషనర్ మహేష్ అన్నారు. చేర్వాపూర్ అంగన్ వాడీ సెంటర్ లో పోషణ మాసం వారోత్సవాలు, ఇసిసిఇ డే వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ కమిషనర్ మహేష్ మాట్లాడుతూ.. తల్లులందరూ పిల్లలకు పోషక విలువలున్న ఆహారాన్ని అందించాలన్నారు. బాలింతలు, గర్భిణీలు సమతుల్య ఆహారం తీసుకోవడం వల్ల తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. అంగన్ వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం రిలయన్స్ అండ్ క్రయి కో-ఆర్డినేటర్ భాస్కర్ మాట్లాడుతూ.. ప్రారంభ బాల్య సంరక్షణ, విద్య (ఇసిసిఇ) ప్రాముఖ్యతను వివరించారు. పిల్లల్లో చిన్న వయస్సు నుండే అభ్యసన నై ప్ ణ్యాలను పెంపొందించాలన్నారు. అనంతరం ఉత్తమ సేవలు అందిస్తున్న అంగన్ వాడీలిపిల్లలకు పౌష్టికాహారం ఎంతో అవసరం: మున్సిపల్ కమిషనర్ మహేష్లి

# విప్లవ సింహం భగత్ సింగ్ ఆశయ బాటలో నేటి యువత పయనించాలి

### భగత్ సింగ్ జయంతిలి
- వర్ధంతులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలి
- రాష్ట్రవ్యాప్తంగా భగత్ సింగ్ భవనాలను ఏర్పాటు చేయాలి బివుదయం మనూరు

సెప్టెంబర్ :28బి

అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి ఈరోజు సంగారెడ్డి జిల్లా డివిజన్లో అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికిపూలమాలలు వేసి ఘనంగ 119 వ జయంతి గణంగా నిర్వహించారు. అనంతరం ఉమ్మడి మెదక్ జిల్లా కార్యదర్శి కుమార్ మాట్లాడుతూ. భరతమాత దాస్య శృంఖలాలను బద్దలు కొట్టడానికి,బ్రిటిష్ వాళ్ళను ఈ దేశం నుండి తరిమి కొట్టడానికి,నూనూగు మీసాల చిన్న వయసులోనే రాజ్ గురు, సుఖ్ దేవ్ లతో కలిసి బ్రిటిష్ పార్లమెంటు పైన బాంబుల వర్షం కురిపించి చిరునవ్వులు చిందిస్తూ ఉరికొయ్యలను ముద్దాడుతూ ఇంక్విలాబ్ నినాదాన్ని దేశ యువతకు ప్రజలకు అందించి యువతను విప్లవ బాటలో వయనించాలని, బానిసత్వాన్ని ఎదిరించాలని,బ్రిటిష్ వాళ్ళను ఈ దేశం నుండి పారద్రోలే వరకు విశ్రమించొద్దని నినదించిన,ప్రబోధించిన వీర కిశోరం,విప్లవ సింహం,యువతరానికి స్ఫూర్తి ప్రదాత భగత్ సింగ్ అని,ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయిన ఆయన మరణం ఈ దేశంలో విప్లవానికి శంఖారావాన్ని పూరించిందని, యువతరాన్ని మేల్కొలిపిందని, చైతన్యాన్ని రగిలించిందని,అన్ని వర్గాల ప్రజలను కదిలించిందని, ఎంతోమంది వీరులను, విప్లవకారులను ఆనాటి స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వాములను చేసిందని,ఆనాటి అమరుల త్యాగ ఫలితవే ఈనాటి స్వాతంత్ర్యమని,కాని ఆ అమరుల కలలు ఈనాటి వరకు నెరవేరలేదని,అధికార మార్పు మాత్రమే జరిగిందని,తెల్లదొరలు పోయి నల్లదొరలు వచ్చారని, ప్రజల బ్రతుకుల్లో అనువంతైన మార్పు రాలేదని, పేదరికం,దోపిడి పోలేదని, విద్య,వైద్యం ఉద్యోగం,దున్నేవానికి భూమి,గిట్టుబాటు ధరలు,ఆడపిల్లల జీవితాలకు భద్రత ఇంకెన్నో మరెన్నో సమస్యలు తీరే దారి కనుచూపువేరలో కానరావడంలేదని,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవినీతి,అవకాశవాద, ప్రజావ్యతిరేక పాలన వల్ల ఈ దేశంలోని బడుగు,బలహీన వర్గాలు రెక్కాడితేనే డొక్కాడే కష్టజీవులు, రైతులు,వ్యవసాయ కూలీలు,అన్ని వర్గాల ప్రజలు ప్రతిరోజు పడరాని పాట్లు పడుతున్నారని,బ్రతుకు బండి లాగలేకపోతున్నారని, అందుకే అమరజీవి భగత్ సింగ్ అందించిన స్ఫూర్తితో యువత నడుము కట్టాలని,పిడికిలెత్తాలని, ఈ దోపిడి పాలనకు చరమగీతం పాడాలని జనతా ప్రజాస్వామిక విప్లవాన్ని సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్.ప్రవీణ్.సతీష్ సురేందర్.చందర్ నాయక్ వంశీ.తదితరులు పాల్గొన్నారు



# వీబీ-జీ రామ్ జీ తో గ్రామాల్లో ఉపాధికి భరోసా

### - సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు రమేష్ నాయక్ గారు

**ఊర్కొండన్యూస్ 28వుదయం ప్రతినిధి**



నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ - గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) - ఎదీ-+ =ూవీ + పథకం గ్రామీణ ఉపాధికి పెద్ద భరోసా అని ఊర్కొండ మండల సర్పంచుల సంఘ అధ్యక్షుడు జరపులావత్ రమేష్ నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని గుండ్లగుంట పల్లి గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఆయన ఎంపిడివో సత్యపాల్ రెడ్డి తో కలిసి మహిళా సంఘ సభ్యులకు, కూలీలకు ఈ పథకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "గతంలో ఉన్న ఉపాధి హామీ (వీ+చీ=జు+ూ) స్థానంలో జూలై 1, 2026 నుండి కేంద్రం ఈ కొత్త చట్టాన్ని తీసుకొచ్చింది. ఇందులో గతంలో 100 రోజుల పని ఉండగా, ఇప్పుడు 125 రోజుల పని హామీ కల్పించారు. వారానికోసారి, లేదా 15 రోజుల్లోపు కూలీ డబ్బులు నేరుగా ఖాతాలో జమ అవుతాయని తెలిపారు. ఈ పథకంలో 4 ప్రధాన అంశాలకు ప్రాధాన్యత ఇచ్చారు - 1. నీటి భద్రత (చెరువులు, కుంటలు, ఇంకుడు గుంతలు), 2. గ్రామీణ మౌలిక వసతులు (రోడ్లు), 3. జీవనోపాధి మౌలిక వసతులు, 4. వాతావరణ వైపరీత్యాల నివారణ పనులు. ప్రతి పని వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళిక ద్వారా,ూవీ గతి శక్తి, బయోమెట్రిక్, ఖూ ద్వారా పారదర్శకంగా జరుగుతుందని ఆయన వివరించారు. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరూ జాబ్ కార్డులు సిద్ధం చేసుకుని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఊర్కొండ పేట శ్రీశ్రీశ్రీ ఆంజనేయస్వామి దేవాలయం చైర్మన్ చింతల మనోహర్ రెడ్డి గారు పంచాయతీ కార్యదర్శి నస్రీన్ గారు టెక్నికల్ అసిస్టెంట్, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో

[redacted]



# ప్రజల భద్రతకు అధిక ప్రాధాన్యత ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



దుబ్బాక ప్రతినిధి, సెప్టెంబర్ 28, వుదయం: దుబ్బాక మండలంలోని అప్పనపల్లి, తిమ్మాపూర్, పద్మనాభునిపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల నిఘా వ్యవస్థను దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల భద్రతను మరింత పటిష్టం చేయడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. గ్రామాల్లో నిఘా వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు, అవాంఛనీయ ఘటనలను అరికట్టేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. అప్పనపల్లి, తిమ్మాపూర్, పద్మనాభునిపల్లి గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా ప్రధాన కూడళు ,, ప్రజలు రాకపోకలు సాగించే ప్రాంతాలపై నిరంతర నిఘా ఉండే అవకాశం కలుగుతుందని తెలిపారు. ఏదైనా అవాంఛనీయ ఘటన చోటుచేసుకున్నప్పుడు సంబంధిత వివరాలను గుర్తించడంలో కూడా ఈ నిఘా వ్యవస్థ ఉపయోగపడుతుందని అన్నారు. ప్రజల భద్రత, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ గ్రామాల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ప్రజల సహకారంతో గ్రామాలను మరింత సురక్షితంగా, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# లడ్డూ వేలంలో భారీ ధర పలికిన వినాయక ప్రసాదం

వుదయం, తెల్లాపూర్ ప్రతినిధి (సెప్టెంబర్ 28) తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని కేసీఆర్ నగర్ ఫేజ్--1లో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా లడ్డూ వేలం పాటను ఘనంగా నిర్వహించారు. ఈ వేలం పాటలో భక్తులు ఉత్సాహంగా పాల్గొని లడ్డూలను దక్కించుకున్నారు. వేలం పాటలో పెద్ద లడ్డూను 9ూ బ్లాక్ ప్రెసిడెంట్ మదన్ మోహన్ రూ.80,500లకు సొంతం చేసుకున్నారు. అలాగే సెకండ్ లడ్డూను 12దీ బ్లాక్‌కు చెందిన సంతోష్ రూ.42,000లకు దక్కించుకున్నారు. వేలం పాట సందర్భంగా భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు. లడ్డూ వేలం ద్వారా వచ్చిన మొత్తాన్ని ఉత్సవాల నిర్వహణకు వినియోగించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# ఎంబిబిఎస్ లో సీటు సాధించిన దువ్వాసి సన్యా కు పదివేల ఆర్థిక సాయం

### రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



వెల్దండ సెప్టెంబర్ 28 (వుదయం) మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన దువాసి అంజయ్య కుమార్తె దువాసి సన్యా ఎంబీబీఎస్ సీటు సాధించిన సందర్భంగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సన్యాను శాలువాతో సత్కరించి, అభినందించి చదువు కోసం 10,000 ఆర్థిక సహాయం అందించారు.

కార్యక్రమంలో మాజీ ఎంపీపీ,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పుట్టరామ్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్,మాజీ అధ్యక్షులు జోగాయ్య,మాజీ ఉపసర్పంచ్ నిరంజన్,మాజీ ఎంపిటిసి జ్యోతి నిరంజన్,మాజీ సర్పంచ్ బాలు లక్ష్మయ్య,మాధవరెడ్డి,మాజీ సర్పంచ్ అంజి నాయక్,వెల్దండా మండల దీజ సెల్ అధ్యక్షులు,మాజీ ఉప సర్పంచ్ నర్సింహా,ూజ సెల్ అధ్యక్షులు నాగయ్య,ఉప సర్పంచ్ రాజు,సీనియర్ నాయకులు ప్రసాద్, వెంకటయ్య,పోలె అశోక్, వార్డు సభ్యులు సునీత ఆనంద్,పాపా,వెంకటయ్య,బాలరాజ్,మట్ట శ్రీనివాస్ గౌడ్ ఉప అధ్యక్షులు,రవి కుమార్,నర్సింహా,మహేష్,బాబురావు,బర్కం గణేష్,శ్రీను తదితరులు

# అచ్చంపేటలో బంజారా భవన్ కు స్థలం కేటాయించాలి



అచ్చంపేట, సెప్టెంబరు 28 (వుదయం ప్రతినిధి): అచ్చంపేట పట్టణంలో బంజారా భవన్ నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలం కేటాయించాలని కోరుతూ అడ్వకేట్ ఎస్. చందూలాల్ చౌహాన్ సోమవారం ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. ఎంపీడీఓ అరుంధర్ రావుకు అందజేసిన వినతిపత్రంలో ఆయన పేర్కొన్న వివరాల ప్రకారం.. పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియం పక్కన, అటవీ శాఖ కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని సంత్ సేవాలాల్ భవన్ నిర్మాణానికి కేటాయించాలని బంజారా సమాజం తరపున కోరారు.

2025 ఫిబ్రవరి 23న జరిగిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమంలో ఈ భూమిని బంజారా భవన్ కోసం కేటాయించే విషయంపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. బంజారా సమాజం విద్య, వైద్యం, వ్యవసాయం, ప్రభుత్వ ఉద్యోగాలు, సామాజిక రంగాల్లో అచ్చంపేట అభివృద్ధికి విశేష సేవలు అందిస్తోందని, సామాజిక, సాంస్కృతిక, విద్యా కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు శాశ్వత భవనం అవసరమని పేర్కొన్నారు. స్థలాన్ని పరిశీలించి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఆకతాయిల ఆగడాలెప్పుడూ ఆగేనా..?

**వారికి ఎవరి భయం ఉండదా..?**
**కేసీఆర్ నగర్‌లో గంజాయి బ్యాచ్‌పై స్థానికుల ఆందోళన**



వుదయం, తెల్లాపూర్ ప్రతినిధి (సెప్టెంబర్ 28) తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని కేసీఆర్ నగర్ ఫేజ్--2లో కొందరు యువకులు గంజాయి సేవిస్తున్నారనే ఆరోపణలు స్థానికుల్లో ఆందోళనకు గురిచేస్తున్నాయి. ముఖ్యంగా కాలనీ వెనుక గేటు సమీపంలోని మైదానంలో రాత్రి వేళల్లో కొందరు యువకులు గంజాయి సేవిస్తున్నట్లు ఆధారాలు ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. ఇటీవల కాలంలో కొల్లూరు పరిసర ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలపై ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. కేసీఆర్ నగర్ ఫేజ్--2లో తరచుగా పోలీసు పెట్రోలింగ్ నిర్వహించి, అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులపై నిఘా పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తుపై ఆందోళన చదువుకునే వయస్సులో యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా తల్లిదండ్రులు, పోలీసులు, స్థానిక ప్రజాప్రతినిధులు కలిసి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. గంజాయి వంటి మాదక పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు పోలీసులు కఠిన చర్యలు తీసుకుని, కాలనీలో భద్రతా వాతావరణం కల్పించాలని వారు కోరుతున్నారు. కేసీఆర్ నగర్ ఫేజ్--2లో ప్రత్యేక పెట్రోలింగ్ చేపట్టి, మాదక పదార్థాల వినియోగం, విక్రయంపై నిఘా పెంచి, యువతను చెడు మార్గం వైపు వెళ్లకుండా కట్టడి చేయాలని స్థానికులు పోలీసు అధికారులను కోరుతున్నారు.

# భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలి

**--గ్రామీణ ఉపాధి హామీ పథకంతో గ్రామీణ ప్రజలకు ఉపాధి..**
**--రైతులకు రూ.70 వేల కోట్ల రుణమాఫీ**



యాలాల సెప్టెంబర్ 29 వుదయం ప్రతినిధి:- భారత మాజీ ప్రధానమంత్రి, ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలను గుర్తించి ఆయనకు దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న అందించాలని యాలాల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు అయ్యా గాళ్ళ భీమయ్య డిమాండ్ చేశారు. దేశఆర్థికాభివృద్ధి తోపాటు రైతుల సంక్షేమానికి, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 2006 ఫిబ్రవరి 2న గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఉపాధి కల్పించా లనే ఉద్దేశంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించిన ఘనత ఆయనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని కూలీలకు పని కల్పించడంతో పాటు వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కృషి జరిగిందని తెలిపారు. గ్రామీణ పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఈ పథకం కీలక పాత్ర పోషించిందని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా రైతులకు రూ.70 వేల కోట్ల రుణమాఫీ అమలు చేయడం ద్వారా వ్యవసాయ రంగానికి, రైతులకు పెద్దపీట వేశారని పేర్కొన్నారు. రైతులపై రుణభారాన్ని తగ్గించి వారికి ఆర్థికంగా ఊరట కల్పించేందుకు తీసుకున్న చర్యలు గుర్తుండి పోతాయని అన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ భారత ప్రధానమంత్రిగా దేశానికి అందించిన సేవలు, ఆర్థిక సంస్కరణలు, గ్రామీణ ఉపాధి కల్పన, రైతుల సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలను గుర్తుచేస్తూ ఆయనకు భారతరత్న పురస్కారం అందించాలని విజ్ఞప్తి చేశారు. దేశాభివృద్ధికి విశేషంగా కృషి చేసిన ఆయన సేవలకు తగిన గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

# గణేష్ లడ్డూను రూ.26 వేలతో

**కొనుగోలు చేసిన యెర్రా బాగీ రాజు**
**బివుదయశీ మానూరు సెప్టెంబర్:28**



భుజరాన్‌పల్లి,గ్రామంలో శ్రీ,గజేంద్ర యువసేన,అసోసియేషన్ ఆధ్వర్యంలో,నిర్వహించిన గణేష్ మండపం, వద్ద లడ్డూ వేలంపాట నిర్వహించారు. గ్రామంలోని, ఎస్సీ కాలనీలో ప్రతిష్ఠించిన,గణేష్ విగ్రహం, వద్ద గణేష్,నిమజ్జనం, సందర్భంగా గ్రామస్తుల,సమక్షంలో,నిర్వహించిన వేలంపాటలో,యెర్రా బాగీ రాజు రూ.26 వేలతో, గణేష్ లడ్డూను కొనుగోలు చేశారు. అనంతరం, రాజు గణనాథుడిని దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, శ్రీ గజేంద్ర యువసేన అసోసియేషన్, సభ్యులు పాల్గొన్నారు

# రైస్ మిల్లులో రూ.19.59 కోట్ల ధాన్యం మాయం!

**లక్ష్మీనారాయణ ఆగ్రో ఇండస్ట్రీస్ పై కేసు నమోదు**
**8,755 మెట్రిక్ టన్నుల ధాన్యం గల్లంతు**



నాగర్ కర్నూల్, సెప్టెంబరు 28 (వుదయం బ్యూరో): నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనారాయణ ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వానికి చెల్లించాల్సిన రూ.19.59 కోట్ల విలువైన ధాన్యం మాయం కావడంతో ఆ మిల్లు యజమానిపై పోలీసులు కేసు నమోదు చేశారు. జిల్లా సివిల్ సప్లై అధికారి రాజేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం రాత్రి కేసు నమోదు చేసినట్లు తాడూరు ఎస్ఐ రాములు తెలిపారు. రైతుల నుంచి ప్రభుత్వం సేకరించిన వరి ధాన్యాన్ని కస్టమ్ మిల్లింగ్ కింద బియ్యంగా మార్చి తిరిగి ప్రభుత్వానికి అప్పగించేందుకు ఈ మిల్లుకు అప్పగించారు. అయితే నిబంధనల ప్రకారం బియ్యం చెల్లించకుండా యజమాని తాత్సారం చేస్తూ వచ్చాడు. పలుమార్లు నోటీసులు జారీ చేసినా స్పందించలేదు. రికవరీ చర్యల్లో భాగంగా సివిల్ సప్లై, విజిలెన్స్ అధికారులు సంయుక్తంగా మిల్లులో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో సంచలన విషయం బయటపడింది. లెక్కల ప్రకారం 8,755 మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులో ఉండాల్సి ఉండగా, అది అందుబాటులో లేనట్లు గుర్తించారు. దాదాపు రూ.19.59 కోట్ల ధాన్యాన్ని అక్రమంగా తరలించి సొమ్ము చేసుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు.

ప్రభుత్వ ధాన్యాన్ని అక్రమంగా విక్రయించడం చట్టరీత్యా నేరమని, ఈ వ్యవహారంలో మిల్లు యజమాని పొనుగంటి సుధాకర్ రావుతో పాటు ఆయన భాగస్వాములపై చీటింగ్, క్రిమినల్ బ్రీచ్ ఆఫ్ ట్రస్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేసినట్లు పోలీసులు తెలిపారు.

# ఎండిన పంటలకు ఎకరాకు రూ.70 వేల పరిహారం ఇవ్వాలి

**సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు**



నాగర్ కర్నూల్ రూరల్, సెప్టెంబరు 28 (వుదయం ప్రతినిధి): నీటి కొరత, విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు డిమాండ్ చేశారు. సోమవారం నాగర్ కర్నూల్ మండలం మంతటి రెవెన్యూ శివారులో ఎండిపోయిన పత్తి పంటలను సీపీఎం జిల్లా బృందం పరిశీలించింది. బోర్లకు సక్రమంగా విద్యుత్ సరఫరా కాకపోవడంతో పంటలకు నీరందక ఎండిపోయాయని రైతులు బృందం దృష్టికి తీసుకువచ్చారు. పలుచోట్ల పత్తి పంట ఎర్రతెగులు బారినపడి పూర్తిగా దెబ్బతిన్నట్లు తెలిపారు. పత్తితో పాటు మొక్కజొన్న, మినుములు, ఇతర పంటలు సాగుచేసిన రైతులు కూడా నష్టపోయారని పేర్కొన్నారు. పంట నష్టంపై ప్రభుత్వం సమగ్రంగా సర్వే నిర్వహించి ఎకరాకు రూ.70 వేల పరిహారం అందించాలని, రైతులపై ఉన్న వ్యవసాయ రుణాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బోర్లకు కనీసం పది గంటలపాటు కూడా విద్యుత్ అందని పరిస్థితి నెలకొందని, దీంతో పంటలు కాపాడుకోలేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఆర్. శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు పొదిలి రామయ్య, గుంపల్లి అశోక్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగపూర్ మధు, జిల్లా నాయకులు గోవిందు రవి, రైతులు ఈశ్వరయ్య, వెంకటయ్య, మల్లయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# దళిత మహిళా సర్పంచ్ ను వేధిస్తున్న కార్యదర్శి

**అక్రమంగా నిధులు విత్‌డ్రా చేసిన కార్యదర్శి శేఖర్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలి.**
**కేవీపీస్ జిల్లా ప్రధాన లికార్యదర్శి ఉప్పలి మల్కయ్య.**



యాలాల సెప్టెంబర్ 28 వుదయం ప్రతినిధి:- యాలాల మండలం ఎనికెపల్లి గ్రామశీ దళిత సామాజిక వర్గానికి చెందిన మహిళా సర్పంచ్ స్వరూప ను వేధింపులకు గురి చేస్తున్నారని వికారాబాద్ జిల్లా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మల్కయ్య ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి చేయకుండా అగ్రకుల పెత్తందారుల యొక్క ప్రోత్బలంతో నిరంతరం వేధింపులకు వేధింపులు గురిచేస్తున్నారని తెలిపారు. సర్పంచ్ కు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, అనుమతి లేకుండా గ్రామ పంచాయతీ నిధులను డ్రా చేసిన పంచాయతీ కార్యదర్శి శేఖర్ పై తక్షణవే కఠిన చర్యలు తీసుకోవాలని,అతడిని ఉద్యోగం నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ అభివృద్ధి కోసం కేటాయించిన ప్రజల సొమ్మును సర్పంచ్ ప్రమేయం లేకుండా,ఆవె సంతకాలను దుర్వినియోగం చేస్తూ అక్రమంగా నిధులు విత్‌డ్రా చేయడం తీవ్రమైన ఆర్థిక నేరం మరియు అధికార దుర్వినియోగం చేశారని తెలిపారు. ఒక దళిత మహిళ ప్రజాప్రతినిధిగా ఎన్నికై బాధ్యతలు నిర్వర్తిస్తుంటే,దళిత మహిళ సర్పంచ్ అని చిన్న చూపు చూసి ఆమెను మానసికంగా వేధిస్తున్నారని అన్నారు. సర్పంచ్ హక్కులను భంగపరుస్తూ నిర్ణయాలు తీసుకోవడం ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని అవమానించడమే నని తెలిపారు. నిధుల దుర్వినియోగానికి పాల్పడి,దళిత మహిళా సర్పంచ్‌ను వేధిస్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శి శేఖర్‌ను తక్షణవే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎనికెపల్లి గ్రామ పంచాయతీ ఖాతాల నుంచి ఇప్పటివరకు డ్రా చేసిన నిధులపై జిల్లా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరపాలన్నారు.,బాధ్యుల నుంచి ఆ సొమ్మును రికవరీ చేయాలి. కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. దళిత మహిళా ప్రజాప్రతినిధిని వేధించినందుకు సదరు కార్యదర్శిపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళిత మహిళా సర్పంచ్ కు రక్షణ కల్పించాలి బాధితురాలైన మహిళ సర్పంచ్‌కు పూర్తిస్థాయిలో అధికారిక రక్షణ,సహకారం అందించి గ్రామాభివృద్ధి పనులు సజావుగా సాగేలా చూడాలన్నారు. విషయమై జిల్లా కలెక్టర్,జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) తక్షణవే స్పందించి విచారణ చేపట్టకపోతే,కేవీపీస్,దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# 5000 రూపాయలు ఆర్థిక సాయం. అందించిన మాజీ జెడ్పిటిసి.....



వుదయం న్యూస్ శివ్వంపేట సెప్టెంబర్ 28....

మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని చిన్నగొట్టిముక్ల గ్రామానికి చెందిన కీర్తిశేషులు ఆటో చోటు కుమార్తె వివాహానికి తన వంతు సాయంగా 5000 రూపాయలు తన కష్టార్జితంలో కొంత వెచ్చించి పేదవారికి కష్టంలో ఉన్నవారికి సేవ చేస్తూ నిత్యం ప్రజల గుండెల్లో గూడు కట్టుకునే నాయకుడు ప్రముఖ సంఘ సేవకులు మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా. నేడు గ్రామ సర్పంచ్ సింగయ్యపల్లి నారాయణరావు మాజీ సర్పంచ్ బాలమణి నరేందర్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మాలాంటి పేదవారికి అండగా నిలుస్తున్న పబ్బ మహేష్ గుప్తా ఆయురారోగ్యాలతో సిరి సంపదలతో నిండు నూరేళ్లు ఉండాలని ఆ అల్లాని కోరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లలక్ష్చల్. గౌస్. బురాన్. ఎన్ మణికుమార్ గౌడ్. ప్రవీణ్ కుమార్. పట్టం రాహుల్. హ్యాపీ మరియు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రేబీస్ టీకాపై అవగాహన సదస్సు



కల్వకుర్తి, సెప్టెంబరు 28 (వుదయం ప్రతినిధి): కల్వకుర్తి పట్టణంలోని మహాత్మా జ్యోతిబాఫూలే బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలలో నషా ముక్త్ భారత్ ప్రతిజ్ఞతో పాటు రేబీస్ టీకాపై అవగాహన సదస్సు నిర్వహించారు.

సోమవారం వికసిత్ భారత్ సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక అవగాహన సదస్సు, ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని, నషా ముక్త్ భారత్ నిర్మాణంలో భాగస్వాములవుతామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ముఖ్య అతిథిగా వచ్చిన వెటర్నరీ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ భాస్కర్ రెడ్డి రేబీస్ టీకాపై అవగాహన కల్పించారు. పిచ్చికుక్కలు, ఇతర జంతువులు కాటు వేసినప్పుడు నిర్లక్ష్యం చేయకూడదని, వెంటనే గాయాన్ని ప్రవహించే నీటితో సబ్బుతో శుభ్రంగా కడిగి, ఆలస్యం చేయకుండా యాంటీ రేబీస్ టీకా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ సీహెచ్ఓ శ్రీనివాస్, ఎంపీహెచ్ఎస్ ప్రమోద్, ఎంపీహెచ్ఎస్(ఎఫ్) సారా సిస్టర్, ఆర్ కేఎస్ కే ఆల్గారిథమ్ రమేష్, పాఠశాల ప్రిన్సిపాల్ మాధవి, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కోహీర్‌లో ప్రజావాణికి 10 అర్జీలు

**17 మంది అధికారుల హాజరు.. ప్రజా సమస్యలపై వినతుల స్వీకరణ**



కోహీర్, సెప్టెంబరు 28 (వుదయం ప్రతినిధి): కోహీర్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీఓ ఎం. ఉమాదేవి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. వివిధ శాఖలకు చెందిన 17 మంది అధికారులు హాజరయ్యారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వివిధ సమస్యలపై మొత్తం 10 అర్జీలు సమర్పించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను అధికారులు స్వీకరించారు. అర్జీల వివరాలను సంబంధిత శాఖల అధికారులు నమోదు చేసుకున్నారు. సమస్యల స్వభావాన్ని పరిశీలించి సంబంధిత శాఖలకు పంపించారు. ప్రతి అర్జీని నిబంధనల ప్రకారం పరిశీలిస్తామని తెలిపారు. అర్హత ఉన్న సమస్యలకు పరిష్కారం చూపేందుకు చర్యలు చేపడతామన్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారులకు వివరించే అవకాశం కల్పించారు. ప్రజావాణి ద్వారా ప్రజలకు అధికార యంత్రాంగం అందుబాటులో ఉంటుందని తెలిపారు. వినతుల పరిష్కారంలో సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా పరిశీలించాలని పేర్కొన్నారు. అర్జీలపై అవసరమైన చర్యలు చేపట్టి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

ప్రజావాణి కార్యక్రమానికి మండల ప్రజల నుంచి స్పందన లభించింది. వివిధ శాఖల అధికారులు కార్యక్రమంలో పాల్గొని వినతులను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం లభించాలని కోరారు. అధికారులు అందిన అర్జీలపై తదుపరి చర్యలు చేపట్టనున్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభంగా అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. మండలంలోని పలు ప్రాంతాల నుంచి ప్రజలు కార్యక్రమానికి హాజరయ్యారు. సమస్యలను నేరుగా అధికారులకు తెలియజేసే వేదికగా ప్రజావాణి నిలిచింది. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిత్యం ప్రజల కోసం ఆరాటపడే నాయకుడు మాజీ జెడ్పిటిసి....

**శివ్వంపేట మండల పరిధిలోని గ్రామాల ప్రజలు....**
**వుదయం న్యూస్ శివ్వంపేట సెప్టెంబర్ 28.....**

మెదక్ జిల్లా శివ్వంపేట మండలానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ఆయన తన సొంత నిధులతో శివ్వంపేట మండల పరిధిలోని గ్రామాలలో ఆయన సామాజిక సేవలు కార్యక్రమాలు మరెన్నో ఉన్నాయని ఆయన అందించిన ముఖ్యమైన సేవలు మరియు సేవా కార్యక్రమాలు. తాగునీటి ఇబ్బందులు ఉన్న గ్రామాలలో ప్రజలు ఆయన దృష్టికి తెచ్చిన వెంటనే మంచినీటి సమస్య క్రొత్తను తన కష్టార్జితంతో తాగునీటి ఎద్దడిని ఉన్న ప్రాంతాలను బోరు బావులు వేయించి ప్రజలకు నీటి అవసరాలను తీరుస్తారు. మండలంలో ఎవరైనా పేద ప్రజలు మరణించిన లేదా ఆపదలో ఉన్న వారి కుటుంబాలను పరామర్శించి తక్షణమే తన సొంత నిధుల నుండి పదివేల రూపాయలు ఐదువేల రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అందిస్తూ ఉంటారు. పబ్బ మహేష్ గుప్తా రక్తంలోని దానమనే పదం కష్టాన్ని పంచుకునే తత్వం ఉందని మండలంలోని వివిధ గ్రామాల ప్రజలను అడగగా వారి తాత పబ్బ అంజయ్య కరువు సమయంలో తిండి లేక అలమటిస్తున్న సమయంలో ఆయన తన సొంత ఖర్చులతో ఇంటికి వచ్చిన ప్రతి వారు తన అతిథులుగా భావించి వారిలో భగవంతుడే నా ఇంటికి వచ్చారు అని గ్రహించి లేదు అనకుండా శ్రావణమాసం మొత్తం అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించే వారిని. [redacted]

కష్టార్జితముతో ఎదగాలని చెబుతూ వారికి ఆర్థిక సాయం అందించి సొంత బిజినెస్ లు పెట్టించారని వారు తెలిపారు. అదేవిధంగా గ్రామములో కోతుల బెడద పెరిగి పంట పొలాలను కరవు చేస్తున్న కోతుల బెడదను తప్పించేందుకు తన సొంత డబ్బులు తన కష్టార్జితం ఐదు లక్షల రూపాయలు వెచ్చించి కోతులు పట్టియడం జరుగుతుంది. వృద్ధులకు పేదలకు పిఎంజి సేవాసమితి నెలకొల్పి దానిద్వారా వృద్ధులకు నిరుపేదలకు అవసరమైన నిత్యవసర సరుకులు అందజేస్తూ వారికి తోడుగా నిలుస్తున్నారు. మండల ప్రజల్లోని మనసుల్లో ఆయన ఒక కొడుకుగా తమ్ముడిలా అన్నల అప్పుడిలా నాయకుడిగా ప్రజల మనసుల్లో చెరగని ముద్ర ఉందని వారికి అండగా ఎప్పుడూ ఉంటామని ప్రజలు తెలిపారు. నాయకుడు అంటే ప్రజల కష్టాలను అర్థం చేసుకుంటూ ప్రజలతో మమేకమై ఉంటూ ప్రజల శ్రేయస్సు కోరే నాయకుడే ప్రజల నాయకుడు అవుతాడని. ఎలక్షన్ ముందు వచ్చి ఎలక్షన్ కాగానే కార్యకర్తలను మర్చిపోయిన నాయకులు ఎందరో ఉంటారు కానీ పబ్బ మహేష్ గుప్త మాత్రం కార్యకర్తల నాయకుడా అని చూడకుండా పార్టీ భేదం లేకుండా ప్రజలంతా నా వల్లే అందరితో నేను ఉ [redacted]

# కాట్రియాల్ పాఠశాలల్లో సీఎం బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం ప్రారంభం

**హరేకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అల్పాహార పంపిణీ**
**విద్యార్థులకు అల్పాహారంతో పాటు యూనిఫామ్‌ల పంపిణీ**



రామాయంపేట, సెప్టెంబర్ 28 (వుదయం ప్రతినిధి రాజాగౌడ్):

రామాయంపేట మండలంలోని కాట్రియాల్ గ్రామ జెడ్పీహెచ్ఎస్,ఎంపీపీఎస్ పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహారం అందించే సీఎం బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని సోమవారం సర్పంచ్ కొత్త స్రవంతి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని హరేకృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. పాఠశాలల్లో మొత్తం 155 మంది విద్యార్థులు ఉండగా, తొలిరోజు 130 మంది విద్యార్థులకు అల్పాహారం అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొత్త స్రవంతి మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు చదువుపై ఆసక్తి పెరుగుతుందని తెలిపారు. ( సంక్షేమం కోసం చేపడుతున్న ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం కాట్రియాల్ ప్రాథమిక పాఠశాలలో 1 నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న 61 మంది విద్యార్థులకు పాఠశాల యూనిఫామ్ దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాబు, జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం గాలయ్య, ఎంపీపీఎస్ హెచ్ఎం కవిత, ఉపాధ్యాయులు గోపాల్, గణేష్, శ్యాంసుందర్, కరుణ, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్ ప్రణతి, ఇన్‌స్ట్రక్టర్ రచన, గ్రామ వాలంటీర్ వి.మానస తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాలకు సూటి పెట్టిన దొంగలు ....

**సికింద్లాపూర్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో దొంగతనం .....**
**నాలుగున్నర కిలోల స్వామివారి వెండి సొమ్ములు అపహరణ ...**
**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు....**




వుదయం న్యూస్ శివ్వంపేట సెప్టెంబర్ 28 .....
మెదక్ జిల్లాలోని శివంపేట మండలం సికింద్రాపూర్ గ్రామంలో ఉన్న ప్రసిద్ధ శ్రీ లక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడటం కలకలం రేపింది. ఆలయంలోకి ప్రవేశించిన దుండగులు స్వామివారికి సంబంధించిన విలువైన వెండి ఆభరణాలను అపహరించినట్లు సమాచారం. ఆలయంలోని మకర తోరణం, కిరీటం, పాదాలు తదితర వెండి ఆభరణాలను గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు ఆలయ నిర్వాహకులు గుర్తించారు. మొత్తం సుమారు 4.5 కిలోల మేర వెండి ఆభరణాలు చోరీకి గురైనట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. ఆలయంలో చోరీ జరిగిన విషయం వెలుగులోకి రావడంతో స్థానికులు, భక్తులు ఆందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ఆలయ పరిసరాలను పరిశీలించారు. చోరీ జరిగిన తీరును, దుండగులు ఆలయంలోకి ఏ మార్గంలో ప్రవేశించారు, ఎలా బయటకు వెళ్లారు అనే అంశాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. అలాగే ఆలయం పరిసరాల్లో ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తూ, చోరీకి పాల్పడిన వ్యక్తులను గుర్తించే దిశగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. దుండగులు ముందస్తు ప్రణాళికతోనే చోరీకి పాల్పడ్డారా? ఆలయం గురించి పూర్తి అవగాహన ఉన్న వ్యక్తుల ప్రమేయం ఉందా? అనే కోణాల్లోనూ పోలీసులు విచారణ చేపడుతున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. చోరీకి గురైన వెండి ఆభరణాల పూర్తి వివరాలు, వాటి విలువ తదితర అంశాలపై అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. ప్రముఖ ఆలయంలో స్వామివారి ఆభరణాలు చోరీకి గురికావడంతో సికింద్రాపూర్ గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. చోరీకి పాల్పడిన నిందితులను త్వరగా గుర్తించి, అపహరించిన ఆభరణాలను తిరిగి స్వాధీనం చేసుకోవాలని స్థానికులు, భక్తులు కోరుతున్నారు. ప్రస్తుతం ఘటనపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. నిందితులను గుర్తించేందుకు అందుబాటులో ఉన్న ఆధారాలను పోలీసులు అన్ని కోణాల లో పరిశీలిస్తున్నారు.

# మండల స్థాయిలో ఘనంగా పోషణ్ మాసం కార్యక్రమం



**అంగన్‌వాడీ, ఆశా, ఏఎన్ఎం సిబ్బందికి పోషకాహారంపై శిక్షణ**

జహీరాబాద్ సెప్టెంబర్ 28:(వుదయం) ఝరాసంగం మండల కేంద్రంలో పోషణ్ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలకు శిశు, చిన్నపిల్లల ఆహార విధానాలు, ప్రత్యేక పోషకాహార కార్యక్రమాలపై శిక్షణ నిర్వహించారు. డీటీపీ రాము ఆధ్వర్యంలో, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు అనిత కుమారి, రాధమ్మల సమన్వయంతో కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు, ఆరు సంవత్సరాలలోపు చిన్నారులకు పోషకాహారం ప్రాధాన్యత, శిశువు జీవితంలోని తొలి వెయ్యి రోజుల ఆరోగ్యం, తల్లిపాల ఆవశ్యకత, సమతుల్య ఆహారం, త్రివర్ణ ప్లేట్ విధానం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. శిశువు జన్మించిన గంటలోపు తల్లిపాలు పట్టించడం, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలనే అందించడం, ఆరు నెలల అనంతరం అనుబంధ ఆహారం ప్రారంభించడం వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. అలాగే పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలను గుర్తించడం, మధ్యస్థ మరియు తీవ్రమైన పోషకాహార లోపాలను గుర్తించే విధానం, పైచేయి చుట్టుకొలత కొలిచే పట్టీ వినియోగం, పోషకాహార ఆహార తయారీ, ఆహార ప్రదర్శన తదితర అంశాలను వివరించారు. క్షేత్రస్థాయిలో కేవీకె సంస్థ ప్రతినిధి హేమలత మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు సమన్వయంతో ఇంటింటికీ వెళ్లి పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం, ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని సూచించారు. పోషణ్ మాసం కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు శ్రీమంతం, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో తల్లులు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో మండలంలోని అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, గర్భిణీలు, బాలింతలు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.ష

# సింగారం గ్రామంలో వాటర్ ఫిల్టర్ ప్లాంట్ ఏర్పాటు

అచ్చంపేట, సెప్టెంబరు 28 (వుదయం ప్రతినిధి): అచ్చంపేట మండలం సింగారం గ్రామంలో ఎస్బీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ ఫిల్టర్ ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ నీలం శేఖర్ యాదవ్ తెలిపారు. సోమవారం నూతన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. గ్రామ ప్రజలకు శుద్ధమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో ఎస్బీఐ ఫౌండేషన్ – ౽ావతీజఆవివ దీవఎశీఅఎ ధ్రుఅఎఆఅఅస్త్ర కార్యక్రమం కింద ఈ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు. ఈ ఫిల్టర్ ప్లాంట్ ద్వారా గ్రామంలో ప్రతి ఒక్కరికి సురక్షితమైన, ఆరోగ్యవంతమైన తాగునీరు అందుబాటులోకి రానుంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీలం శేఖర్ యాదవ్, ఉప సర్పంచ్ శివ నాయక్, ఎస్బీఐ ఫౌండేషన్ అధికారులు పాల్గొని ప్లాంట్ ను పరిశీలించారు.
ఈ వాటర్ ప్లాంట్ ఏర్పాటుతో సింగారం గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఎస్బీఐ ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# పంచాయతీ నిధుల దుర్వినియోగం

**కార్యదర్శి పై ఎంపీడీఓ కు ఫిర్యాదు**



యాలాలసెప్టెంబర్28 వుదయం ప్రతినిధి :– గ్రామ సర్పంచ్ కు ఎలాంటి సమాచారం లేకుండా నిధులు డ్రా చేశారని సోమవారం ఎంపీడీవో శ్రీనిజకు సర్పంచ్ ఫిర్యాదు చేశారు. యాలాల మండలం ఎంకేపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ స్వరూప తనకు ఎలాంటి సమాచారం లేకుండా గ్రామ కార్యదర్శి శేఖర్ నిధులు డ్రా చేశారని ఆరోపణ చేశారు. యాలాల మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు శివయ్య, గ్రామస్తులతో కలిసి ఫిర్యాదు చేశారు.

# తుమ్మపల్లి వీర్ సంగప్ప గారి సంస్మరణ సభ ఘనంగా నిర్వహణ

**సేవామూర్తి జ్ఞాపకాలను స్మరించుకున్న కుటుంబ సభ్యులు, ఆత్మీయులు**



మునిపల్లి (వుదయం): మునిపల్లి మండలానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు, అందరితో ఆప్యాయతతో మెలిగిన తుమ్మపల్లి వీర్ సంగప్ప గారి సంస్మరణ సభ సోమవారం మల్లారెడ్డిపేటలోని ఉద్యాన వనము ఫామ్ హౌస్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు మరియు ఆత్మీయులు పెద్ద సంఖ్యలో హాజరై వీర్ సంగప్ప గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సభకు అధ్యక్షత వహించిన శ్రీ లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ, వీర్ సంగప్ప గారు జీవితాంతం మానవతా విలువలకు కట్టుబడి సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు. ఆయన సేవాభావం, స్నేహశీలత, ప్రజలతో కలిసిమెలిసి ఉండే స్వభావం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు వీర్ సంగప్ప గారితో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, వారి సేవలను స్మరించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. చేకూరాలని ప్రార్థిస్తూ మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సంగమేశ్వర్ గారు (ఆత్మకూర్), పరిడొద్దీన్ గారు, సుభాష్ రెడ్డి గారు, అనిల్ గౌడ్ గారు, నర్సింహారెడ్డి గారు, సుధాకర్ రెడ్డి గారు, విష్ణువర్ధన్ రెడ్డి గారు, భగవాన్ దాస్ గారు, సంగ్రాము గారు, రవీందర్ గారు, వెంకట్ రావు గారు, సుభాష్ గారు తదితరులు పాల్గొని వీర్ సంగప్ప గారి సేవలను కొనియాడారు. అలాగే మాలప్ప గారు, సంగమేశ్వర్ గారు, పృథ్వీరాజ్ గారు, శివకుమార్ గారు, శివశరణ్ గారు, వాక్యత మనయ్య సార్ తదితరులు సభ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. సభ ముగింపులో వీర్ సంగప్ప గారి జ్ఞాపకాలు ఎల్లప్పుడూ అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటాయని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ ఘనంగా నివాళులర్పించారు.

# సిఈసి జ్ఞానేశ్వర్ రాజీనామా చేయాలి

**కలెక్టరేట్ ఎ. ఓ కు కాంగ్రెస్ వినతి పత్రం అందజేత**



నారాయణపేట టౌన్ సెప్టెంబర్ 28(వుదయం ప్రతినిధి) ఎన్నికల సంఘం పనితీరు,ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమ వుతున్న నేపథ్యంలో భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నారాయణపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కె. ప్రశాంత్ కుమార్ రెడ్డి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఇటీవల కొన్ని జాతీయ పత్రికలలో పరిశోధనాత్మక కథనం ప్రకారం,ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు,వివేక్ జోషిలు గత పది నెలల్లో కనీసం 14 సందర్భాల్లో ఓటర్ల జాబితా,కొత్త ఓటర్ల నమోదు,ఓటర్ల పేర్ల తొలగింపు పునరుద్ధరణ,ఎన్నికల డేటా నిర్వహణ తదితర అంశాలపై అభ్యంతరాలను రికార్డులో నమోదు చేసినట్లు వెల్లడైందన్నారు. అదేవిధంగా, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా 30 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాల నుంచి 13 కోట్లకు పైగా పేర్లు తొలగించబడినట్లు నివేదికలు పేర్కొంటున్నా యని ప్రశాంత్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇంత భారీ స్థాయిలో జరిగే ఓటర్ల జాబితా సవరణలో ప్రతి అర్హుడైన ఓటరుకు తగిన నోటీసు, తన వాదనను వినిపించే అవకాశం, పేరును సరిచేసుకునే సమర్థవంతమైన ప్రక్రియ ఉండాలని ఆయన కోరారు.ఎన్నికల సంఘం లోని ఇద్దరు కమిషనర్లు పలు అంశాలపై లిఖితపూర్వకంగా అభ్యంతరాలు వ్యక్తం చేశారనే నివేదికలు వెలువడిన నేపథ్యంలో, ఈ వ్యవహారంపై పూర్తి పారదర్శకంగా విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.వినతిపత్రం అందచేసిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్.నలీం, అధికార ప్రతినిధి వి. సంతోష్ కుమార్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎండి.గౌస్,శ్రీనివాస్ రెడ్డి, విజయ్ గౌడ్,కృపా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యువ సేన యూత్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



నంగునూరు, సెప్టెంబర్ 28 వుదయం
నంగునూరు మండలం గట్లమల్యాల యువ సేన యూత్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నికల్లో యువసేన యూత్ అధ్యక్షుడిగా కర్రే సంపత్, ఉపాధ్యక్షుడిగా రంగు ప్రమోద్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా గజ్వేల్లి రాజ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.వీరితో పాటు కార్యవర్గ సభ్యులుగా రంగు ప్రవీణ్, పి. శేఖర్,ముడికే అజయ్, కె. హరీష్, బసాని యాదగిరిలను నియమించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు సంపత్ మాట్లాడుతూ..తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామంలో యువతను ఐక్యంగా ఉంచుతూ, సామాజిక,సేవా కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకువెళ్తామని ఆయన పేర్కొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ప్రతినిధులందరినీ ఘనంగా సత్కరించి, సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని బస్సు నడపాలి

**రుద్రారం గ్రామస్తులు, విద్యార్థుల వినతి**
**సిద్దిపేట డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేత**



అక్బర్ పేట–భూంపల్లి , సెప్టెంబర్ 28, వుదయం: విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గతంలో మాదిరిగా ఆర్టీసీ బస్సు నడపాలని రుద్రారం గ్రామస్తులు, విద్యార్థులు కోరారు.సిద్దిపేట జిల్లా అక్బర్ పేట–భూంపల్లి మండలం రుద్రారం గ్రామం నుండి గతంలో ధర్మారం మీదుగా సిద్దిపేటకు ఆర్టీసీ బస్సు నడిచేదని తెలిపారు. ప్రస్తుతం నడుస్తున్న బస్సు మల్లుపల్లి, మిరుదొడ్డి మీదుగా కొండాపూర్, వెంకటాపూర్, ఇర్కోడ్ నుండి సిద్దిపేటకు వెళు తుండటంతో కళాశాల సమయం వృథా అవుతుందని విద్యార్థులు వాపోయారు. ప్రయాణ సమయం అధికంగా ఉండటం వల్ల అనారోగ్యానికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయాన్ని సోమవారం సిద్దిపేట డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లి, విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని గతంలో మాదిరిగా ధర్మారం మీదుగా రుద్రారం వైపు బస్సు నడిచేలా చూడాలని గ్రామస్తులు, విద్యార్థులు విన్నవించారు.

# తాండూరు ప్రజల మధ్యే ఉంటా.,సేవే నా తొలి ప్రాధాన్యత

**రాజకీయాల్లోకి రావడంపై సమయం వచ్చినప్పుడు నిర్ణయం: కంజర్ల విజయలక్ష్మి**



(సెప్టెంబర్ 28,బషీరాబాద్ వుదయం): తాండూరు ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని సాధ్యమైన మేరకు అండగా నిలవడమే తన లక్ష్యమని కంజర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ అధినేత్రి, కాంగ్రెస్ నాయకురాలు కంజర్ల విజయలక్ష్మి తెలిపారు. ఫౌండేషన్ ద్వారా చేపడుతున్న సేవా కార్యక్రమాలపై ఆమె వివరించారు. ఇప్పటివరకు 70––80 గ్రామాల్లో నిరుపేద గర్భిణులకు శ్రీమంతం కార్యక్రమాలు నిర్వహించి చీరసారెలు అందించామని, 200––300 మంది బాలింతలకు జనని కిట్లు అందించినట్లు తెలిపారు. సీపీఆర్ అవగాహన కార్యక్రమాలతో పాటు మహిళల కోసం పలు సంప్రదాయ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, నిరుపేద విద్యార్థులకు విద్యా సహాయం అందిస్తున్నామని చెప్పారు. తాండూరులో నీటి సమస్య, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్ల వంటి సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడంపై ఎన్నికలకు ఇంకా సమయం ఉందని, ప్రస్తుతం తన దృష్టి ప్రజా సేవపైనే ఉందన్నారు. ప్రజలు అవకాశం ఇచ్చే పరిస్థితి వచ్చినప్పుడు సమయానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. సేవా కార్యక్రమాలు కేవలం సోషల్ మీడియా ప్రచారం కోసమే చేస్తున్నామనే విమర్శల్లో వాస్తవం లేదని విజయలక్ష్మి అన్నారు. క్షేత్రస్థాయిలో విస్తృతంగా సేవలు చేస్తున్నామని, తాండూరు ప్రజల ప్రేమ, ఆదరణ తనకు మరింత ఉత్సాహాన్ని ఇస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు జగదీష్. అనిల్ కుమార్ గౌడ్. షేబాస్. నందు గౌడ్. సల్మాన్. నవీన్ కుమార్. రాము నాయక్. ప్రవీణ్. నవీన్. అశోక్. శ్రీనివాస్. రవి. యువకులతో కలిసి సమావేశం నిర్వహించారు.

# రూ. 1.21 లక్షలకు 'నవ సమాజ్' గణేశుని లడ్డూ!

**పోటాపోటీ వేలం.. కైవసం చేసుకున్న సిహెచ్. ఈశ్వర్ గౌడ్**
**లడ్డూ దక్కడం మా పూర్వజన్మ సుకృతం: మాజీ వైస్ చైర్మన్ సిహెచ్. శ్రీనివాస్ గౌడ్**
**భగవంతుని కృపతోనే ఇది సాధ్యమైంది. వినాయకుని పవిత్ర లడ్డూ ప్రసాదం మాకు దక్కడం మహద్భాగ్యంగా భావిస్తున్నాం. ఆ గణనాథుని ఆశీస్సులతో సర్వ విఘ్నాలు తొలగిపోయి, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలి. ఈ మహా ప్రసాదాన్ని భక్తులందరికీ అందజేస్తాం. ?**
**––– సిహెచ్. శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, సదాశివపేట**



సదాశివపేట సెప్టెంబర్ 28 (వుదయం): పట్టణంలోని పాత కేరిలో వెలసిన 'నవ సమాజ్ యూత్ అసోసియేషన్' గణనాథుని లడ్డూ వేలంపాట ఆదివారం అత్యంత కోలాహలంగా, ఉత్కంఠభరితంగా సాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పోటీపడగా, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సిహెచ్. శ్రీనివాస్ గౌడ్ కుమారుడు సిహెచ్. ఈశ్వర్ గౌడ్ అత్యధికంగా ?1,21,000/– (లక్షా ఇరవై ఒక్క వేయి రూపాయలు) వెచ్చించి లడ్డూను దక్కించుకున్నారు. ?లడ్డూ వేలం సందర్భంగా జై బోలో గణేష్ మహారాజ్ కి జై అంటూ భక్తుల నినాదాలతో పరిసరాలు మార్మోగాయి. ఈ పవిత్ర ప్రసాదాన్ని కాలనీవాసులకు, భక్తులకు పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ?హాజరైన ప్రముఖులు:
ఈ కార్యక్రమంలో కో–ఆప్షన్ సభ్యులు మునిపల్లి సత్యనారాయణ, కౌన్సిలర్ ఫణి కృష్ణ, కంది కృష్ణ, ప్రముఖులు నాగరాజు గౌడ్, నరసింహ గౌడ్, వీరేందర్ గౌడ్, గణేష్ గౌడ్, రమేష్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, సన్నె గౌడ్, పాలనేత్ర గౌడ్ మరియు యూత్ సభ్యులు, భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

# ఘనంగా బలరాం జయంతి వేడుకలు



నారాయణపేట సెప్టెంబర్ 28(వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం లింగారెడ్డి పల్లి లో బలరామ జయంతి కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా సహకార్యదర్శి మల్లికార్జున్, విద్యుత్ ప్రముఖ మహిపాల్, జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు లింగారెడ్డిపల్లి సర్పంచ్ ముగులప్ప మహిళలు గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ [redacted]

# బొమ్మారెడ్డిగూడెం చెరువు కుంటలకు నీరు మళ్లించాలి



చౌటకూర్ వుదయం : మండలంలోని బొమ్మారెడ్డిగూడెం గ్రామంలోని చెరువు కుంటలకు నీరు మళ్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు హరిసింగ్ నాయక్, సీనియర్ నాయకుడు కుమ్మరి సాయిలు ఆధ్వర్యంలో ఇరిగేషన్ ఈఈ భీమ్‌ను కలిసి వినతి చేశారు. గ్రామంలోని చెరువు కుంటలకు నీరు అందేలా సర్వే నిర్వహించాలని కోరారు. దీనిపై ఈఈ భీమ్ సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే సర్వే నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మేఘరాజ్ నాయక్, గణేష్ నాయక్, మహేష్ రాథోడ్, డీలర్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# చదువుల తల్లి ఝాన్సీకి అండగా సాదే రాజు

### నాడు కూలీ.. మేకల కాపరి.. నేడు వైద్య విద్యార్థిని



అచ్చంపేట, సెప్టెంబరు 28 (వుదయం ప్రతినిధి): "కూడు కోసం కూలి.. కల కోసం చదువు" అంటూ పేదరికాన్ని జయించి మెడిసిన్‌లో సీటు సాధించిన అచ్చంపేటకు చెందిన చదువుల తల్లి ఝాన్సీకి మానవతా హస్తం అందింది. వైద్య విద్యార్థిని ఝాన్సీ విజయగాథకు స్పందించిన అచ్చంపేటకు చెందిన విద్యావంతుడు, సమాజహితం కోరే సాదే రాజు ఆమె వైద్య విద్యకు అండగా నిలిచేందుకు ముందుకు వచ్చారు. సోమవారం పట్టణంలోని సాయినగర్ కాలనీలో ఉన్న ఝాన్సీ ఇంటికి స్వయంగా వెళ్లిన సాదే రాజు, అక్కడి పరిస్థితులను చూసి చలించిపోయారు. చిన్న రేకుల షెడ్డులో కుటుంబం జీవించడం, సొంత ఇల్లు, భూమి లేకపోవడం, తల్లిదండ్రులు కూలి, మేకల కాపరి పనులపై ఆధారపడటం వంటి పరిస్థితులను స్వయంగా తెలుసుకున్నారు. మొదటి ఏడాది చదువుకు రూ.లక్ష అందజేత నిర్మల్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఝాన్సీకి సీటు వచ్చిన విషయం తెలుసుకున్న సాదే రాజు, మొదటి సంవత్సరం వైద్య విద్యకు అవసరమైన ఖర్చుల కోసం రూ.లక్ష నగదును అందజేశారు. లక్ష రూపాయలను అందుకున్న ఝాన్సీ తండ్రి మల్లయ్య కన్నీళ్లతో కృతజ్ఞతలు తెలిపారు. కేవలం మొదటి ఏడాదితో తన సహాయం ముగియదని, ఝాన్సీ ఐదేళ్ల వైద్య విద్య పూర్తయ్యే వరకు అవసరమైన ఖర్చులకు తనవంతు సహకారం అందిస్తానని సాదే రాజు హామీ ఇచ్చారు. విద్యాపరంగా దత్తత పేదరికం కారణంగా ప్రతిభావంతురాలైన విద్యార్థిని చదువు మధ్యలో ఆగిపోకూడదనే ఉద్దేశంతో ఝాన్సీని విద్యాపరంగా దత్తత తీసుకుంటున్నట్లు సాదే రాజు ప్రకటించారు. "ఝాన్సీకి మెడిసిన్‌లో సీటు రావడం గొప్ప విషయం. అయితే ఆ సీటును నిలబెట్టుకుని ఐదేళ్ల వైద్య విద్యను పూర్తిచేయడం ఆమె కుటుంబానికి ఆర్థికంగా చాలా కష్టం. ఆమె కుటుంబ పరిస్థితులను స్వయంగా చూసిన తర్వాత నా వంతుగా ఆమె చదువు పూర్తయ్యే వరకు అండగా నిలవాలని నిర్ణయించుకున్నాను" అని తెలిపారు. 'నేను పడిన కష్టాలు ఇతరులకు రావొద్దు' "నేను చదువుకునే రోజుల్లో కూడా ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నాను. ఆ కష్టాలు ఎంత బాధాకరంగా ఉంటాయో నాకు తెలుసు. అలాంటి పరిస్థితులు మరొకరి జీవితంలో రాకూడదనే ఉద్దేశంతోనే ఝాన్సీ చదువుకు అండగా నిలవాలని నిర్ణయించుకున్నాను" అని ఆయన పేర్కొన్నారు. పేదరికం ప్రతిభకు అడ్డంకి కాకూడదని, ప్రతిభ ఉన్న విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకునే వరకు సమాజం చేయూతనివ్వాలని అన్నారు. కూలి నుంచి మెడికల్ కాలేజీ వరకు.. ఝాన్సీ విజయం సాధారణమైనది కాదు. కుటుంబ పరిస్థితుల దృష్ట్యా అవసరమైనప్పుడు వ్యవసాయ కూలీగా పనిచేసింది. తండ్రి అనారోగ్యంతో మేకలు కాయలేని సమయంలో మేకల వెంట వెళ్లింది. పగలంతా పనుల్లో నిమగ్నమై, రాత్రి వేళ పుస్తకాలతో కుస్తీ పట్టింది. సెల్‌ఫోన్, ఆడంబరాలకు దూరంగా ఉంటూ, అచ్చంపేట ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో ఇంటర్మీడియట్ చదివి 1000 మార్కులకు 975 మార్కులు సాధించి టౌన్ టాపర్‌గా నిలిచింది. అనంతరం నీట్‌లో ఉత్తీర్ణత సాధించి నిర్మల్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించింది. ఒక పేద విద్యార్థి ప్రతిభను గుర్తించి ఆమె చదువుకు అండగా నిలిస్తే, అది ఒక్క కుటుంబానికే కాదు, భవిష్యత్తులో సమాజానికీ ఉపయోగపడుతుందని రాజు అన్నారు. మేకల వెంట నడిచిన ఝాన్సీ అడుగులు ఇక మెడికల్ కాలేజీ వైపు సాగనున్నాయి. కూలి పనులు చేసిన చేతులు రేపు తెల్లకోటు ధరించబోతున్నాయి.

# మెడిసిన్ చదువుకు సాదే రాజు ఆర్థిక సాయం



అచ్చంపేట, సెప్టెంబరు 28 (వుదయం ప్రతినిధి): నిన్నటి వరకు మేకల వెంట నడిచిన అడుగులు నేడు మెడికల్ కాలేజీ వైపు సాగుతున్నాయి. ఈ చదువుల తల్లికి సమాజం అండగా నిలవాల్సిన అవసరం ఉంది. ఇందుకు స్పందించిన సాదే రాజు, ఝాన్సీకి మొదటి ఏడాదికి లక్ష రూపాయల సాయం చేసి, 5 ఏళ్ల చదువు పూర్తయ్యే వరకు అండగా ఉంటానని ప్రకటించారు. ౧ అచ్చంపేట చదువుల తల్లి ఝాన్సీకి అండ కావాలి ౧ పగలు మేకల కాపరి, రాత్రి పుస్తకాలతో కుస్తీ పట్టి ఇంటర్‌లో 975 మార్కులతో టాపర్‌గా నిలిచి, నీట్‌లో మెడిసిన్ సీటు సాధించింది సాయినగర్‌కు చెందిన గూడేటి ఝాన్సీ. రేకుల షెడ్డులో ఉంటూ డాక్టర్ కలను నెరవేర్చుకున్న ఈ పేద విద్యార్థినికి ఫీజు కట్టే స్తోమత లేదు. దాతలు ఆదుకోవాలి.

# అక్కన్నపేట లో రైల్వే బ్రిడ్జిల మధ్య అండర్‌పాస్ కోసం కలెక్టర్‌కు వినతి పత్రం

### 601,602 బ్రిడ్జిల మధ్య అండర్‌పాస్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలి : సర్పంచ్



రామాయంపేట,సెప్టెంబర్ 28(వుదయం ప్రతినిధి రాజాగౌడ్) మెదక్ జిల్లా రామాయంపేట మండలం లోని అక్కన్నపేట గ్రామంలో నూతనంగా అండర్‌పాస్ రైల్వే బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ బక్కయ్యగారి యాదగిరి ఉ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కు మెమోరాండం అందజేశారు. అక్కన్నపేట నుంచి మెదక్ వైపు నూతన రైల్వే లైన్ నిర్మాణంతో వ్యవసాయ భూములకు వెళ్లే దారి లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.గ్రామానికి చెందిన సుమారు 200 మంది రైతులు తమ వ్యవసాయ భూములకు వెళ్లేందుకు ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, ఇతర వ్యవసాయ వాహనాలను వినియోగించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం సరైన రాకపోకల మార్గం లేకపోవడంతో వ్యవసాయ పనులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని కలెక్టర్ ప్రతిమా సింగ్ దృష్టికి తీసుకెళ్లారు.రైల్వే బ్రిడ్జి నంబర్లు 601, 602 మధ్య అండర్‌పాస్ నిర్మిస్తే రైతులకు రాకపోకలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని వివరించారు. గతంలో రైల్వే అధికారులు ఈ ప్రాంతాన్ని పరిశీలించి అండర్‌పాస్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపినా ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని రైతులు తెలిపారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని 601, 602 బ్రిడ్జిల మధ్య అండర్‌పాస్ మంజూరు చేసి నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బక్కయ్యగారి యాదగిరి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఎన్ఎన్‌జీ బ్రదర్స్ గణేష్ లడ్డూ వేలంలో చరిత్ర సృష్టించిన నేరేడుగుంట సర్పంచ్

### -- రూ.26 లక్షలకు మహా లడ్డూ కైవసం



అమీన్‌పూర్ (వుదయం): బీరంగూడ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమీన్‌పూర్ ప్రాంతంలో ఎన్ఎన్‌జీ బ్రదర్స్ మరియు అమీన్‌పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ నందారం నర్సింహ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ మహా లడ్డూ వేలం పాట అత్యంత వైభవంగా, ఉత్కంఠభరితంగా సాగింది. ప్రతి సంవత్సరం భక్తుల విశేష ఆదరణ పొందే ఈ లడ్డూ వేలం ఈసారి మరింత ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, వేలాది మంది భక్తులు, స్థానిక ప్రజలు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గణేష్ భక్తుల సమక్షంలో ఘనంగా జరిగింది. గణపతి స్వామివారి మహా లడ్డూను దక్కించుకునేందుకు పలువురు భక్తులు పోటీపడగా, చివరి వరకు ఉత్కంఠభరితంగా సాగిన వేలంలో నేరేడుగుంట గ్రామ సర్పంచ్ వొగ్గు సాయికిరణ్ యాదవ్ అత్యధికంగా రూ.26 లక్షలు బిడ్ చేసి లడ్డూను కైవసం చేసుకున్నారు. ఈ ప్రకటన వెలువడగానే భక్తులు హర్షధ్వానాలు చేస్తూ చప్పట్లతో అభినందనలు తెలిపారు. భారీ మొత్తంతో లడ్డూను దక్కించుకోవడం కార్యక్రమానికి మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది. ఈ సందర్భంగా సాయికిరణ్ యాదవ్ మాట్లాడుతూ, గణపతి స్వామివారి లడ్డూ వేలంలో పాల్గొనడం తనకు ఎన్నో సంవత్సరాలుగా ఉన్న ఆధ్యాత్మిక అనుబంధమని తెలిపారు. గత ఏడాది కూడా ఇదే లడ్డూను రూ.25 లక్షలకు దక్కించుకున్నానని, అనంతరం ప్రజల విశ్వాసం, గణపతి బప్పా ఆశీస్సులు, పెద్దల దీవెనలతో గ్రామమైన నేరేడుగుంటకు సర్పంచ్‌గా ఎన్నికయ్యానని పేర్కొన్నారు. గణపతి స్వామిపై ఉన్న భక్తి, ప్రజల ప్రేమ, ఆశీర్వాదాలే తన విజయాలకు కారణమని చెప్పారు. అలాగే గ్రామాభివృద్ధి, ప్రజాసేవ, సామాజిక సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగించేందుకు గణపతి స్వామివారి ఆశీస్సులు కోరుకున్నట్లు తెలిపారు. ఈ లడ్డూ వేలం ద్వారా సమాజంలో ఐక్యత, సేవాభావం, ధార్మిక చైతన్యం పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. వేలం అనంతరం గణపతి స్వామివారికి ప్రత్యేక పూజలు, సహస్రనామార్చనలు, వేద మంత్రోచ్చారణల మధ్య మహా హారతి నిర్వహించారు. మహిళలు, యువత, చిన్నారులు భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామివారికి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. మండపం ప్రాంగణం విద్యుత్ దీపాలతో అలంకరించబడగా, భజనలు, ఆధ్యాత్మిక గీతాలు, గణపతి నామస్మరణతో ఆ ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ నందారం నర్సింహ గౌడ్ మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలు కేవలం పండుగలుగా కాకుండా సమాజాన్ని ఏకం చేసే మహోత్సవాలుగా నిలుస్తున్నాయని అన్నారు. యువత సేవా కార్యక్రమాల్లో ముందుండి పాల్గొనడం అభినందనీయమని, ధార్మిక కార్యక్రమాల ద్వారా సామాజిక చైతన్యం పెంపొందుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, యువజన సంఘాల ప్రతినిధులు, మహిళలు, భక్తులు మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. లడ్డూ వేలం ముగిసిన అనంతరం సాయికిరణ్ యాదవ్‌ను నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం భక్తులకు మహాప్రసాద వితరణ నిర్వహించారు. "గణపతి బప్పా మోరియా... మంగళమూర్తి మోరియా..." నినాదాలతో మారుమోగిన ఈ మహా లడ్డూ వేలం పాట అమీన్‌పూర్ ప్రాంత గణేష్ ఉత్సవాల్లో ప్రత్యేక ఘట్టంగా నిలిచి, భక్తుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది.

# మునగాల కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్లు నిర్మించాలి

### ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు చేపట్టాలి



మునగాల సెప్టెంబర్ 28 (వుదయం):- మునగాల మండల కేంద్రానికి ప్రతిరోజూ వివిధ గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, ఆసుపత్రులు, మార్కెట్, వ్యాపార సంస్థలకు వివిధ అవసరాల నిమిత్తం వస్తుంటారని తెలిపారు. అయితే ప్రజలకు అందుబాటులో ఉండే పబ్లిక్ టాయిలెట్ల సౌకర్యం తగినంతగా లేకపోవడంతో మహిళలు, వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

ముఖ్యంగా మార్కెట్ ప్రాంతం, ప్రధాన రహదారి, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాల్లో పబ్లిక్ టాయిలెట్ల అవసరం ఎక్కువగా ఉందన్నారు. ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత, సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని అనువైన ప్రదేశాలను గుర్తించి మహిళలు, పురుషులకు వేర్వేరుగా పబ్లిక్ టాయిలెట్లను నిర్మించాలని కోరారు. అలాగే టాయిలెట్ల వద్ద తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్య నిర్వహణ వంటి ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. నిర్మించిన టాయిలెట్లు నిరంతరం పరిశుభ్రంగా ఉండేలా సంబంధిత శాఖ అధికారులు పర్యవేక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మండల కేంద్రానికి నిత్యం వచ్చే ప్రజల దీర్ఘకాలిక అవసరాన్ని పరిగణనలోకి తీసుకుని పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణానికి అవసరమైన చర్యలను వీలైనంత త్వరగా చేపట్టాలని మరువాడ ఆంజనేయ శర్మ అధికారులను కోరారు.

# కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీనామా చేయాలి

### కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్, ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో మహా ధర్నా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 28 (వుదయం ప్రతినిధి) ఓటు హక్కు పరిరక్షణకు కట్టుబడి, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్, ఐఎన్టీయూసీ నాయకులు, కార్యకర్తలు మహా ధర్నా నిర్వహించారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు దేవి ప్రసన్న నేతృత్వంలో ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు. కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు ఎం.డి. రజాక్ ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ నాయకులు, కార్యకర్తలు, సూపర్‌వైజర్లు, డీఎల్ఆర్ కార్మికులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని అన్నారు. ఓటర్ల జాబితా నుంచి అర్హులైన ఓట్లను తొలగించడం ద్వారా ప్రజల [redacted] దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం కొనసాగిస్తామని నాయకులు పేర్కొన్నారు. అనంతరం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ ఎ రాజేశ్వరరావు, నకినాల నమ్మయ్య, మల్లారం కొమురయ్య, పోషం శ్రీనివాస్, భీముడు, చిలక రాజయ్య, గోపు కుమార్ స్వామి, ఎం.డి. సత్తార్ పాషా, జల్లి కిరణ్, కలవల శ్రీనివాస్, కే. నాగేశ్వరరావు, భాను కమల్, కొప్పుల కుమార్, ఖాజా పాషా, రంగినేని వెంకటేశ్వర్లు, విజయ్ కుమార్, వల్లాల సాంబశివరావు, రాజశేఖర్, మంతెన నరసింహారావు, సిల్వరు రామస్వామి, సంజయ్, వినోద్ బూన్, రవికుమార్, కనకరాజు, [redacted]హకూబ్ పాషా తదితర [redacted]ాయకులు, కార్యకర్తలు, [redacted]ఎల్ఆర్ కార్మికులు [redacted]ాల్గొన్నారు.

# పాఠశాల, ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### విద్యార్థులకు నాణ్యమైన విద్య.. ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి: కలెక్టర్ అంకిత్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 28 (వుదయం ప్రతినిధి) చుంచుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పాత కొత్తగూడెం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న బోధన, ఉపాధ్యాయుల హాజరు, విద్యా ప్రమాణాలు, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించిన కలెక్టర్.. ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, మందుల నిల్వలు, సిబ్బంది హాజరు, ప్రయోగశాల సేవలను పరిశీలించారు. ముందుగా చుంచుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్ పాఠశాల ఆవరణను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయుల హాజరు పట్టికను తనిఖీ చేసి విధులకు హాజరైన, సెలవులో ఉన్న ఉపాధ్యాయుల వివరాలను తెలుసుకున్నారు. హాజరు పట్టికలో నమోదైన వివరాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు తరగతి గదుల్లో అందుబాటులో ఉన్నారా లేదా అనే విషయాన్ని స్వయంగా పరిశీలించారు. వివిధ తరగతి గదులను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో నేరుగా మాట్లాడి పాఠ్యాంశాలపై వారి అవగాహనను తెలుసుకున్నారు. వారి అభ్యసన స్థాయిని పరిశీలించారు. పదో తరగతి గదిలో ఉపాధ్యాయుడు అందుబాటులో లేకపోవడంపై ఆరా తీశారు. దీనిపై సరైన సమాధానం లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్.. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవికి షోకాజ్ నోటీసు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి ఎలాంటి ఆటంకం కలగకుండా ఉపాధ్యాయులు నిరంతరం పాఠ్యాంశాలను బోధించాలని, విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. పదో తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం, గత విద్యా ఫలితాలు, ప్రస్తుత విద్యా ప్రగతిపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యా ప్రమాణాల మెరుగుదలకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వెనుకబడిన విద్యార్థులపై అదనపు దృష్టి సారించాలని సూచించారు. పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రంలో సేవల పరిశీలన అనంతరం పాత కొత్తగూడెం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశీలించిన ఆయన.. వైద్యాధికారితో మాట్లాడి కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలు, రోజువారీగా వస్తున్న రోగుల వివరాలను తెలుసుకున్నారు. ప్రతిరోజూ సుమారు 50 నుంచి 60 మంది వరకు బయటి రోగులు వస్తున్నట్లు అధికారులు తెలిపారు. రోగుల సంఖ్యకు అనుగుణంగా అవసరమైన వైద్య సేవలు, మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆరోగ్య కేంద్రంలోని అంతర్గత రోగుల విభాగాన్ని పరిశీలించిన కలెక్టర్ చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్య సేవలు, మందుల పంపిణీపై వివరాలు తెలుసుకున్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన వైద్య సేవలను అందించాలని సిబ్బందిని ఆదేశించారు. స్టోర్ గదిని పరిశీలించి మందుల నిల్వలను తనిఖీ చేశారు. అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయా లేదా అనే వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మందులను నిబంధనల ప్రకారం సక్రమంగా నిల్వ చేయాలని, వాటి గడువు తేదీలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. గడువు ముగిసిన మందులను గుర్తించి నిబంధనల ప్రకారం తొలగించాలని ఆదేశించారు. అవసరమైన మందులు, వైద్య పరికరాల కోసం ముందుగానే ఇండెంట్ పెట్టి సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించిన కలెక్టర్.. ప్రతి ఒక్కరూ విధులకు సక్రమంగా హాజరై ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఆరోగ్య కేంద్రంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రయోగశాల సేవలపై ఆరా ఆరోగ్య కేంద్రంలోని ప్రయోగశాలను పరిశీలించిన కలెక్టర్.. ప్రయోగశాల సాంకేతిక నిపుణుడితో మాట్లాడి రోగులకు నిర్వహిస్తున్న రక్త పరీక్షలు, డెంగ్యూ, మలేరియా నిర్ధారణ పరీక్షల వివరాలను తెలుసుకున్నారు. మలేరియా నిర్ధారణ పరీక్షా కిట్లు అందుబాటులో ఉన్నాయని, డెంగ్యూ పరీక్షా కిట్ల కోసం ఇప్పటికే ఇండెంట్ పెట్టినట్లు సిబ్బంది తెలిపారు. సీజనల్ వ్యాధుల నేపథ్యంలో అవసరమైన పరీక్షా కిట్లు, మందులను ముందుగానే అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు అందుతున్న సేవల నాణ్యతపై సంబంధిత అధికారులు, సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, ప్రజలకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.

ఈ తనిఖీల్లో తహసీల్దార్ నాగరాజు, ఎంఈఓ నీరజ, పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, నర్సులు, సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మద్య [redacted] లారీ నడిపి [redacted]

మునగాల సెప్టెంబర్ 28 (వుదయం):- మద్యం సేవించి లారీ నడుపు[redacted]
మునగాల ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 25, 2026న ము[redacted]ంలో
ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటకు చెందిన పెద్దపోగు అవినాష్, తండ్రి పాపారా[redacted]ంచి ఉ
న్నట్లు అనుమానం రావడంతో మద్యం మత్తు నిర్ధారణ పరికరంతో పరీక్షి[redacted]ప్రత్యేక
న్యాయస్థానంలోని న్యాయమూర్తి ఎం.డి. ఉమర్ ఎదుట హాజరుపరిచారు. [redacted]ధిస్తూ
తీర్పు ఇచ్చారు.

# ప్రజావాణి వినతులకు సత్వర పరిష్కారం చూపాలి

## నిర్ణీత గడువులోగా ప్రతి దరఖాస్తును పరిష్కరించాలి: కలెక్టర్ అంకిత్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 28 (వుదయం ప్రతినిధి)ప్రజల నుంచి స్వీకరించే ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్‌తో కలిసి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు. భూ సంబంధిత సమస్యలు, రెవెన్యూ అంశాలు, సంక్షేమ పథకాలు, ఉపాధి, పింఛన్లు, గృహాలు, మౌలిక వసతులు, సామాజిక భద్రత తదితర అంశాలపై ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి పరిష్కారం చూపేందుకు ప్రజావాణి కీలక వేదికగా పనిచేస్తోందన్నారు. ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం, జాప్యానికి తావివ్వరాదని స్పష్టం చేశారు. తక్షణమే పరిష్కరించగల సమస్యలను ఎలాంటి జాప్యం లేకుండా పరిష్కరించాలని, క్లిష్టమైన సమస్యలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తూ బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తూ ప్రజావాణి దరఖాస్తుల పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు. జిల్లా కేంద్రంతో పాటు మండల స్థాయిలోని ఎంపీడీఓ కార్యాలయాల్లోనూ ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు తమకు సమీపంలోని ఎంపీడీఓ కార్యాలయాల్లో వినతులు సమర్పించి స్థానిక స్థాయిలోనే సమస్యల పరిష్కారం పొందవచ్చన్నారు. వినతులతో పాటు సంబంధిత ఆధార పత్రాలను సమర్పిస్తే సమస్యల పరిష్కార ప్రక్రియ మరింత వేగవంతమవుతుందని తెలిపారు. ప్రజావాణిలో స్వీకరించిన ముఖ్య వినతులు విద్యుత్ సదుపాయానికి ఎన్‌ఓసీ కోరుతూ వినతి: పాల్వంచ మండలం బసవతారక కాలనీకి చెందిన బానోతు వీరు నాయక్, సోములగూడెం రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబర్ 62/85లోని 5.31 కుంటల వ్యవసాయ భూమికి విద్యుత్ సదుపాయం కల్పించేందుకు ఎన్‌ఓసీ మంజూరు చేయాలని కోరారు. పట్టా లేని కారణంగా ఎన్‌ఓసీ జారీ చేయడం లేదని, తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసినప్పటికీ జాప్యం జరుగుతోందని తెలిపారు. దీనిపై తగు చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ పీవో, విద్యుత్ శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి: అశ్వారావుపేట మండలం గుర్రాలచెరువు గ్రామానికి చెందిన బొక్క అనసూర్య, తన కుమార్తె మొదటి కాన్పు ఆర్థిక సహాయం కోసం జిల్లా కార్మిక శాఖలో దరఖాస్తు చేసి రెండేళ్లు గడిచినా ఇప్పటివరకు నగదు తన ఖాతాలో జమ కాలేదని తెలిపారు. తనకు రావాల్సిన ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కార్మిక శాఖ అధికారికి కలెక్టర్ సూచించారు. అంగన్వాడీ దరఖాస్తును పరిశీలించాలని కోరుతూ: అన్నపురెడ్డిపల్లి మండలానికి చెందిన వడ్లనపు లత, డిగ్రీ వరకు చదివిన తాను అంగన్వాడీ హెల్పర్ పోస్టుకు దరఖాస్తు చేసుకున్నప్పటికీ వయస్సు కొన్ని నెలలు అధికంగా ఉందనే కారణంతో దరఖాస్తును తిరస్కరిస్తున్నారని తెలిపారు. తన దరఖాస్తును మరోసారి పరిశీలించి న్యాయం చేయాలని కోరారు. దీనిపై తగు చర్యలు తీసుకోవాలని జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారికి కలెక్టర్ సూచించారు. భూ రికార్డులు సరిచేయాలని వినతి: మణుగూరు మండలం ఆర్లపురం గ్రామానికి చెందిన తాటి వెంకటమ్మ, సర్వే నంబర్ 17లోని 1.20 కుంటల భూమి సింగరేణి ఓపెన్‌కాస్ట్ పరిధిలో కోల్పోతున్నానని తెలిపారు. అయితే రికార్డుల్లో 0.24 కుంటల భూమి మాత్రమే నమోదై ఉండగా, మిగిలిన భూమి రికార్డుల్లో నమోదు కాలేదని వివరించారు. తన భూమిని పునఃసర్వే చేసి రికార్డులను సరిచేయాలని కోరారు. దీనిపై తగు చర్యలు తీసుకోవాలని మణుగూరు తహసీల్దార్‌ను కలెక్టర్ ఆదేశించారు. ఉపాధి కల్పించాలని కోరుతూ వినతి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన కవిత, పదో తరగతి వరకు _ గుండెపోటుతో మరణించడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని తెలిపారు. కుటుంబ పోషణకు ఉపాధి కల్పించాలని కోరారు. దీనిపై తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారికి కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# మునగాల తహశీల్దార్ నిర్లక్ష్యంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు



మునగాల, సెప్టెంబర్ 28 (వుదయం): మునగాల మండలం కలకోవ గ్రామ పరిధిలోని ముస్లిం మైనార్టీ సామాజిక వర్గానికి చెందిన ఖబరస్తాన్ స్థలం ఆక్రమణకు గురవుతున్న నేపథ్యంలో, స్థలాన్ని సర్వే చేసి హద్దురాళ్లు ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రజావాణిలో చేసిన ఫిర్యాదుపై ఐదు నెలలు గడిచినా ఎలాంటి పరిష్కారం చూపలేదని ఆరోపిస్తూ సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలకోవ గ్రామ అభివృద్ధి కమిటీ మాజీ సభ్యుడు మండవ చంద్రయ్య జిల్లా కలెక్టర్‌కు సమర్పించిన ఫిర్యాదులో, మే 25, 2026న ప్రజావాణి ఫిర్యాదు సంఖ్య డీఎస్ఆర్‌పీటీ 25052600003 ద్వారా అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఖబరస్తాన్ స్థలాన్ని సమగ్రంగా సర్వే చేసి, హద్దులను నిర్ధారించి, ఆక్రమణలకు అడ్డుకట్ట వేసేలా హద్దురాళ్లు ఏర్పాటు చేయాలని కోరినప్పటికీ ఇప్పటివరకు మునగాల తహశీల్దార్ కార్యాలయం నుంచి ఎలాంటి పరిష్కారం లభించలేదని పేర్కొన్నారు. అంతేకాకుండా, ఫిర్యాదుపై తీసుకున్న చర్యలు, పురోగతికి సంబంధించిన సమాచారాన్ని కూడా తనకు అందించలేదని చంద్రయ్య తెలిపారు. ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నప్పటికీ, ఈ విషయంలో నిర్లక్ష్యం వహించారని ఆరోపించారు. ప్రజావాణి ఫిర్యాదుపై స్పందించని సంబంధిత రెవెన్యూ అధికారుల తీరుపై విచారణ తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. అలాగే కలకోవ గ్రామంలోని ఖబరస్తాన్ స్థలంపై తక్షణమే సమగ్ర సర్వే నిర్వహించి, హద్దులను నిర్ధారించి, హద్దురాళ్లు ఏర్పాటు చేయడంతో పాటు భవిష్యత్తులో ఆక్రమణలకు అవకాశం లేకుండా తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

# సీతానగరంలో డ్రైనేజీ పనులకు శ్రీకారం

ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత: సర్పంచ్ బాదావత్ వీరయ్య



మునగాల సెప్టెంబర్ 28( వుదయం ):- మునగాల మండలం, సీతానగరం: సీతానగరం గ్రామంలో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపే దిశగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో డ్రైనేజీ పనులను ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ బాదావత్ వీరయ్య డ్రైనేజీ పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలోని పలు ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో మురుగునీరు నిల్వ ఉండి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ పనులను చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం ద్వారా మురుగునీరు రోడ్లపైకి రాకుండా, ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా సర్పంచ్ బాదావత్ వీరయ్య మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. వర్షాకాలంలో మురుగునీరు రోడ్లపైకి రాకుండా, లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ పనులను నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.

గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని సర్పంచ్ తెలిపారు. డ్రైనేజీ పనులు పూర్తయితే గ్రామంలోని పలు ప్రాంతాల్లో మురుగునీటి సమస్యకు పరిష్కారం లభించడంతో పాటు పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగుపడతాయని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవిత, సూర్యాపేట జిల్లా డీసీసీ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పల్లపు సతీష్, సీనియర్ జర్నలిస్ట్ పడిశాల నాగరాజు, పుల్లూరి మైసయ్య, పుల్లూరు వెంకటేశ్వర్లు, పల్లపు సత్యం, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేణుమాధవ్.. నవ్వుల రారాజు

## ఘనంగా హాస్య నటుడి జయంతి వేడుకలు



కోదాడ సెప్టెంబర్ 28(వుదయం) తన హావభావాలు, అద్భుతమైన నటనతో తెలుగు ప్రేక్షకులను నవ్వించిన హాస్య నటుడు వేణుమాధవ్ నవ్వుల రారాజు అని తెర సాంస్కృతిక కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు వేముల వెంకటేశ్వర్లు అన్నారు. కోదాడలో వేణుమాధవ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి వేముల వెంకటేశ్వర్లు, పార సీతయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేణుమాధవ్ 400కు పైగా చిత్రాల్లో నటించి తనదైన ముద్ర వేశారని, నటుడిగా, మిమిక్రీ కళాకారుడిగా, హీరోగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా రాణించారని వారు గుర్తుచేశారు. కోదాడలో విద్యాభ్యాసం సమయంలోనూ సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. కార్యక్రమంలో తెర సాంస్కృతిక కళామండలి సభ్యులు పాల్గొన్నారు.

# ఆపన్నులకు అండగా.. రూ.21.64 కోట్ల ఆర్థిక చేయూత

## 5,123 కుటుంబాలకు భరోసా -- ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



కోదాడ: సెప్టెంబర్ 28(వుదయం) వైద్య చికిత్స కోసం ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు కోదాడ నియోజకవర్గంలో జవీ=ఖీ, ూాజ ద్వారా రూ.21.64 కోట్లకు పైగా ఆర్థిక సహాయం అందించినట్లు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తెలిపారు. సోమవారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 25వ విడత జవీ=ఖీ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఇప్పటి వరకు 4,895 జవీ=ఖీ చెక్కుల ద్వారా రూ.16.92 కోట్లు, 228 ూాజ చెక్కుల ద్వారా రూ.4.72 కోట్లు కలిపి మొత్తం 5,123 మంది లబ్ధిదారులకు రూ.21,64,96,850 ఆర్థిక సహాయం అందించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. 25వ విడతలో 295 మందికి రూ.1.22 కోట్ల సాయం 25వ విడతలో భాగంగా 295 మంది లబ్ధిదారులకు రూ.1,22,42,850 విలువైన జవీ=ఖీ చెక్కులు మంజూరయ్యాయి. సోమవారం కోదాడ రూరల్, కోదాడ టౌన్, అనంతగిరి, చిలుకూరు మండలాల లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. మంగళవారం మోతె, మునగాల, నడిగూడెం మండలాల లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.వైద్య చికిత్స సమయంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే అర్హులైన పేద, మధ్యతరగతి కుటుంబాలు జవీ=ఖీ, ూాజ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పద్మావతి రెడ్డి సూచించారు

# ఎన్నికల ప్రక్రియలో అక్రమాలను నిరసిస్తూ కాంగ్రెస్ నాయకుల ఆందోళన



మునగాల, సెప్టెంబర్ 28 (వుదయం): అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు, రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య సూచనలతో సోమవారం సూర్యాపేట నూతన బస్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఏకపక్ష ధోరణిని అవలంబిస్తున్నారని, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో అక్రమాలు, అవకతవకలు చోటుచేసుకున్నాయని ఆరోపిస్తూ కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల కమిషనర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునగాల మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసర్ల కోటేశ్వరరావు, కిసాన్ సెల్ అధ్యక్షుడు బచ్చు అశోక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, ఉప్పుల జానకిరెడ్డి, కొలిశెట్టి బుచ్చిపాపయ్య, బసవయ్య, ఎలక నరేందర్ రెడ్డి, సారిక రామయ్యతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేండ్లగూడ అల్లంవారి కుంట భూమి కబ్జాపై కలెక్టర్ కు వినతి



జన్నారం,సెప్టెంబర్ 28 (వుదయం విలేఖరి) జన్నారం మండలంలోని రేండ్లగూడలోని అల్లంవారి కుంట సర్వే నంబర్ 160, 161 లోని 24 ఎకరాల కుంట భూమిని కొంతమంది కబ్జాదారులు కబ్జా చేశారని గ్రామస్తులు ఆరోపించారు. దీనికి నిరసనగా గ్రామస్తులు ఆరు రోజుల పాటు రిలే నిరాహార దీక్ష కూడా చేశారు. సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ కుమార్ దీపక్ ను కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాయింట్ కలెక్టర్ ను అక్కడికి పంపి సర్వే చేయించి నివేదిక ఇవ్వమని జాయింట్ కలెక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దాసరి తిరుపతి, సముద్రాల శంకర్, ఆకుల మధు, బాల్త సుధాకర్, అల్లం సురేష్ తదితరులు పాల్గొన్నారు

# మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి



మునగాల సెప్టెంబర్ 28 (వుదయం):- పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన మొత్తం ఆరు దరఖాస్తులు స్వీకరించారు.

ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులు సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రజావాణి నోడల్ అధికారి కే. రమేష్, మండల పంచాయతీ అధికారి డి. నరేష్‌తో పాటు వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# బస్టాండ్ లో మర్చిపోయిన బ్యాగ్ అందజేసిన బ్లూకోల్ట్ కానిస్టేబుల్ చంద్రమౌళి



జన్నారం,సెప్టెంబర్ 28 (వుదయం విలేఖరి) మందమర్రి పట్టణానికి చెందిన స్పోర్ట్స్ మాస్టర్ అభిషేక్ నిర్మల్ లో జరిగిన స్పోర్ట్స్ కు హాజరై తిరిగి వస్తున్న క్రమంలో సోమవారం జన్నారం బస్టాండ్ లో అతని బ్యాగును మర్చిపోయారు. అందులో విలువైన విద్యార్థులకు సంబంధించిన స్పోర్ట్స్ సర్టిఫికెట్లతో పాటు అభిషేక్ కు సంబంధించిన విలువైన సర్టిఫికెట్లు ఉన్నాయి. బస్సు ఎక్కి దండేపల్లి [redacted] దిగి జన్నారం బ్లూ కోల్ట్ కానిస్టేబుల్ చంద్రమౌళికి సమాచారం ఇవ్వడంతో స్పందించిన బ్లూ కోల్ట్ కానిస్టేబుల్ వెంటనే బస్టాండ్ లోకి వెళ్లి బ్యాగును స్వాధీనం చేసుకొని బాధితునికి అందజేశారు. ఈ [redacted]

# పొనకల్ లో ఉచిత కంటి వైద్య శిబిరం



జన్నారం,సెప్టెంబర్ 28 (వుదయం విలేఖరి) లయన్స్ క్లబ్ ఆఫ్ జన్నారం ఆధ్వర్యంలో సోమవారం శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు శిబిరానికి హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు. లయన్స్ క్లబ్ రీజియన్ చైర్ పర్సన్ లయన్ జక్కు భూమేష్ ఆధ్వర్యంలో, పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ సహకారంతో, శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ డా. కస్తూరి సతీష్ కుమార్ మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ జన్నారం సభ్యుల సమన్వయంతో ఈ శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో వైద్య బృందం ప్రజలకు కంటి [redacted] పైగా అవసరమైన రోగులను ఉచిత కంటి శస్త్రచికిత్సల కోసం కరీంనగర్ లోని రేకుర్తి ఐ హాస్పిటల్ కు పంపించే ఏర్పాట్లు చేశారు. శస్త్రచికిత్సకు వెళ్లే రోగులకు అవసరమైన ఉచిత భోజనం, వసతి సౌకర్యాలను కూడా కల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా రీజియన్ చైర్ పర్సన్ జక్కు భూమేష్ మాట్లాడుతూ,కంటి సమస్యలతో బాధపడుతున్న పేదలు, అవసరమైన ప్రజలకు ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్ పర్సన్ జక్కు భూమేష్, రీజియన్ సెక్రెటరీ కస్తూరి సతీష్ కుమార్, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బండారి మారుతి రాజు,సెక్రెటరీ గోలి రాము, డీసీ సభ్యులు అంజుతరావు, మల్యాల బాబు, నరేంద్రుల గోపి, పొనకల్ ఉప సర్పంచ్ అప్పాల జలపతి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# జన్నారం అటవీ డివిజన్ లో నీటితో కళకళలాడుతున్న కుంటలు



జన్నారం,సెప్టెంబర్ 28 (వుదయం విలేఖరి) జన్నారం డివిజన్ పరిధిలో అటవీ ప్రాంతాల్లో వన్యప్రాణులకు తాగునీటి లభ్యతను పెంచడం, వేసవికాలంలో నీటి కొరతను నివారించడం మరియు అటవీ పర్యావరణ వ్యవస్థను పరిరక్షించడం కోసం వివిధ ప్రాంతాల్లో నీటి కుంటలు (పెర్కొలేషన్ ట్యాంకులు) ఏర్పాటు చేశామని ఎఫ్డిఓ రామ్మోహన్ తెలిపారు. సోమవారం సాయంత్రం ఎఫ్డిఓ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ప్రస్తుత వర్షాలతో అటవీ కుంటలు నీటితో కళకళలాడుతున్నాయని,ఈ కుంటలను ప్రధానంగా మట్టికట్ట, తేమ సంరక్షణ పనులలో భాగంగా చేపట్టడంతో పాటు, అటవీ ప్రాంతాల్లోని వన్యప్రాణులు, పక్షులకు అవసరమైన నీటి వనరుగా కూడా ఉపయోగపడే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.కాలక్రమేణా వివిధ సంవత్సరాల్లో చేపట్టిన ఎస్ ఎం సి పనుల ద్వారా అనేక పీటీలు ఏర్పడి, ప్రస్తుతం అటవీ ప్రాంతాల్లో ముఖ్యమైన నీటి వనరులుగా కొనసాగుతున్నాయన్నారు. డివిజన్ పరిధిలో ఇప్పటి వరకు 187 కుంటలు ఏర్పాటు చేశామని,వర్షాకాలంలో నీరు నిల్వ ఉండటం ద్వారా భూగర్భ జలాల రీచార్జ్ కు దోహదపడటమే కాకుండా, సమీప అటవీ ప్రాంతాల్లో తేమను నిలుపుకోవడంలో సహాయపడుతున్నాయన్నారు.ముఖ్యంగా వేసవికాలంలో సహజ నీటి వనరులు ఎండిపోయే సమయంలో ఈ పీటీలు వన్యప్రాణులకు ప్రాణాధారమైన నీటి వనరులుగా ఉపయోగపడుతున్నాయని చెప్పారు.వేసవిలో నీరు అడుగంటిన కుంటలలో సోలార్ బోర్ ల ద్వారా ముంపు కుంటలలో నీటిని అందించడం జరుగుతున్నదని,పీటీల వద్ద నీటి లభ్యత కారణంగా చిరుతపులి, అడవి పంది, చీతల్, సాంబర్, నీలగాయి, అడవి దున్న, ఎలుగుబంటి తదితర వన్యప్రాణులతో పాటు వివిధ రకాల పక్షులు పీటీల పరిసర ప్రాంతాలను వినియోగిస్తున్నాయన్నారు. జన్నారం డివిజన్ లో వన్యప్రాణుల వినియోగం మరియు నీటి నిల్వ పరంగా బైసన్ కుంట, మైసమ్మ కుంట, గనిశెట్టి కుంట, వాచ్ టవర్ కుంట, వేపల బయలు కుంటలు ముఖ్యమైనవి అని అన్నారు.గత సంవత్సరంలో కూడా డివిజన్ లో వన్యప్రాణుల నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని, నీటి కొరత ఉన్న ప్రాంతాలను గుర్తించి ఏడు కొత్త కుంటలను నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు.

# దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, వుదయం బ్యూరో సెప్టెంబర్- 28:**

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. సింగరేణి మండలం పేరుపల్లి గ్రామానికి చెందిన 8వ వార్డు సభ్యులు బి. రమేష్ గ్రామంలో 6 లక్షల అక్రమ బిల్లుల చెల్లింపులు జరుగుతున్నాయని దీనికి సంబంధించి విచారణ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం లచ్చగూడెం గ్రామానికి చెందిన రైతులు తమ గ్రామంలో అధికంగా పెసర పంట సాగు చేశామని మార్క్ ఫెడ్ సంస్థ ద్వారా పెసలు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరగా, డిఎం మార్క్ ఫెడ్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కల్లూరు మండలం పేరువంచ గ్రామానికి చెందిన సత్యం సర్వే నెంబర్ 92/1/2 లోని ఎకరం పట్టా భూమి ఆక్రమణకు గురైందని దీనిపై విచారణ చేసి తన భూమి తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కూసుమంచి మండలం తురకగూడెం గ్రామానికి చెందిన కొమ్ము భాగ్యలక్ష్మి తనకు ఫైలేరియా పెన్షన్ 2022 లో మంజూరు అయిందని, తనకు ఈమధ్య పెన్షన్ నిలిపివేయడం జరిగిందని ఈ పెన్షన్ పునరుద్ధరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలి

- ఎంపీడీవో సుష్మ
- ప్రజావాణికి నాలుగు ఫిర్యాదులు

**అనంతగిరి, సెప్టెంబర్ 28 వుదయం**



ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా, సత్వరమే పరిష్కరించాలని అనంతగిరి ఎంపీడీవో సుష్మ ఆదేశించారు. సోమవారం అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కార్యాలయంలో ఎంపీడీవో సుష్మ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన 15 మంది అధికారులు హాజరయ్యారు. ప్రజల నుంచి మొత్తం నాలుగు ఫిర్యాదులు అందినట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుష్మ మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు ఎంతో నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వస్తారని, వారి ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణిలో అందిన నాలుగు ఫిర్యాదులను సంబంధిత శాఖల వారీగా పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ప్రజావాణికి వచ్చిన ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, బాధితులకు సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వాణిజ్య భవన్ లో గ్రాడ్యుయేట్ ఓటర్ హెల్ప్ డెస్క్ ప్రారంభించిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

- పాత లిస్టు రద్దు - పట్టభద్రులంతా మళ్ళీ ఓటు నమోదు చేసుకోవాలి
- జగదీష్ రెడ్డి

**సూర్యాపేట సెప్టెంబర్ 28 వుదయం ప్రతినిధి**



పట్టభద్రుల (ఎమ్మెల్సీ) ఎన్నికలను పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్లో ఏర్పాటు చేసిన ఓటర్ నమోదు కేంద్రాన్ని (హెల్ప్ డెస్క్) మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రారంభించారు. తొలిరోజే సతీ సమేతంగా తన ఓటు హక్కును నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ.. పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, ఓటు నమోదుకు ఎన్నికల కమిషన్ ఈరోజే నోటిఫికేషన్ జారీ చేసిందని తెలిపారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు ఎలా ఉంది, ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ పోరాట పటిమ ఎలా కొనసాగుతుందో ప్రతి పట్టభద్రుడు గమనించి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. గతంలో ఉన్న గ్రాడ్యుయేట్ ఓటర్ లిస్టు పూర్తిగా రద్దయిందని, పాత, కొత్త ప్రతి ఓటరు తప్పనిసరిగా తమ ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో జరుగుతున్న రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో ప్రతి ఓటరు తమ హక్కును సద్వినియోగం చేసుకోవాలని, ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల ఎమ్మెల్సీ ఓటు హక్కు కోసం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ప్రారంభించామని తెలిపారు.

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్లో ప్రతి పట్టభద్రుడు తమ ఓటు హక్కు నమోదు చేసుకోవచ్చని, అందుకోసం అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. విశ్రాంత ఉద్యోగులు, ప్రస్తుత ఉద్యోగులు, నిరుద్యోగ యువత, వ్యాపారులు ఇలా పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## హైదరాబాద్ ఫోటో ట్రేడ్ షో పోస్టర్‌ను ఆవిష్కరించిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి



**సూర్యాపేట, సెప్టెంబర్ 28: వుదయం ప్రతినిధి**

హైదరాబాద్ శంషాబాద్ లోని ఎస్ఎస్ కన్వెన్షన్ లో పీఏఐఎన్ & ఫోటోటెక్ ఆధ్వర్యంలో అక్టోబర్ 2, 3 & 4 తేదీలలో నిర్వహించనున్న "హైదరాబాద్ ఫోటో ట్రేడ్ షో" పోస్టర్‌ను సూర్యాపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ.. ఫోటో, వీడియో రంగం రోజు రోజుకూ అత్యాధునిక సాంకేతికతతో ముందుకు దూసుకుపోతుందని, అలాంటి నూతన టెక్నాలజీ, ఆధునిక కెమెరాలు, లెన్స్‌లు, లైటింగ్ పరికరాలు, ఎడిటింగ్ సాఫ్ట్‌వేర్లు, ప్రింటింగ్ సేవలను ఒకే వేదికపై పరిచయం చేసేందుకు ఈ ట్రేడ్ షో ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ వృత్తిలో మరింత రాణించాలని ఆకాంక్షించారు. ఈ ట్రేడ్ షో విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఫోటో రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వేలాది కుటుంబాలకు అండగా తమ ప్రభుత్వం హయాంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని, భవిష్యత్తులోనూ ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఫోటో & వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం మాజీ కార్యదర్శి గుణగంటి సురేష్ గౌడ్ మాట్లాడుతూ.. దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద ఫోటో ట్రేడ్ షో ఇదేనని, దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ కెమెరా కంపెనీలు, ల్యాబ్ పరికరాల సంస్థలు తమ స్టాల్స్ ను ఏర్పాటు చేస్తున్నాయని తెలిపారు. సూర్యాపేట జిల్లా నుంచి ఫోటోగ్రాఫర్లు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఈ షోను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుడి శ్రీనివాస్, హరినాథ్, ఐటిపాముల మల్లికార్జున్, శ్రీకాంత్, శేఖర్, శంకర్, నగేష్ మహేష్, కొచ్చర్ల రవి, నజీర్ బాయ్, రాము, నందిపాటి సైదులు, శశిరెడ్డి, శ్రీనివాస్, చంద్రశేఖర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆంగోతు జ్ఞాన శ్రీ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

**దమ్మపేట సెప్టెంబర్ 28 (వుదయం ప్రతినిధి):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో మాజీ సర్పంచ్ ఆంబోతు బాలాజీ సోదరుడు దమ్మపేట ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు&అనిత దంపతుల కుమార్తె జ్ఞాన శ్రీ పుట్టినరోజు సందర్భంగా సోమవారం రోజు దమ్మపేటలో యాచకులకు,పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమంలో మేము సైతం ఫౌండేషన్, తంబిళ్ళ రవి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన- ప్రోటోకాల్ ఉల్లంఘన!

**ప్రజాప్రతినిధులకు కనీస సమాచారం ఇవ్వకపోవడంపై వార్డు సభ్యుడు హరీష్ ఆగ్రహం**

**అనంతగిరి, సెప్టెంబర్ 28 వుదయం**



అధికారిక కార్యక్రమాల్లో ప్రోటోకాల్ నిబంధనలను పాటించకుండా, ఎన్నికైన ప్రజాప్రతినిధులకు కనీస సమాచారం ఇవ్వకపోవడం ఏమిటని అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామానికి చెందిన 7వ వార్డు సభ్యుడు నల్లమాద హరీష్ అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో నిర్వహించిన బీసీ కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన కార్యక్రమంలో ప్రోటోకాల్ ఉల్లంఘన జరిగిందని ఆరోపిస్తూ, ఇందుకు బాధ్యులైన అధికారులపై ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సీఈసీ జ్ఞానేష్ కుమార్ అరెస్ట్ చేయాలని సూర్యాపేటలో కాంగ్రెస్ మహా ధర్నా



**సూర్యాపేట, సెప్టెంబర్ 28: వుదయం ప్రతినిధి**

ఓటర్ల జాబితా సవరణలో అక్రమాలకు పాల్పడ్డారంటూ కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను తక్షణమే తొలగించి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ మహా ధర్నా నిర్వహించింది. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య ఆధ్వర్యంలో సోమవారం కొత్త బస్ స్టాండ్ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం కలెక్టరేట్ ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథులుగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎమ్మెల్యే మందుల సామేల్, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, సీనియర్ నేతలు పోతు భాస్కర్, చెవిటి వెంకన్న యాదవ్, చకిలం రాజేశ్వరరావు, మొరిశెట్టి లక్షాది, చింతకుంట్ల లక్ష్మీ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పారదర్శకత పాటించాలని, తమ ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కు వినతిపత్రం అందజేశారు.

## పంటలకు మద్దతు ధరల చట్టం తెచ్చేదాకా పోరాటం: బండ శ్రీశైలం

**గట్టుప్పల్ , సెప్టెంబర్ 28(వుదయం):**



రైతులు పండించిన అన్ని రకాల పంటలకూ మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని పార్లమెంటులో వెంటనే ఆమోదించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు. ఈ ప్రధాన డిమాండ్‌తోనే రాబోయే నవంబర్ 15 నుంచి 18 వరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో అఖిల భారత రైతు మహాసభలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సోమవారం నల్గొండ జిల్లా గట్టుప్పల్ మండల కేంద్రంలో రైతు సంఘం ఆధ్వర్యంలో మహాసభల నిర్వహణ కోసం విరాళాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా బండ శ్రీశైలం మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలపై మండిపడ్డారు. కేంద్రం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక చట్టాల వల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని, సరైన మద్దతు ధరలు లేక అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు తీవ్ర నష్టం చేకూర్చే నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేసి, పాత కార్మిక చట్టాలనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఇటీవల భారత్–అమెరికా మధ్య జరిగిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం దేశ సార్వభౌమత్వానికే ప్రమాదకరంగా మారిందని, వ్యవసాయ రంగాన్ని కాపాడుకునేందుకు రైతులంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని శ్రీశైలం విమర్శించారు. రూ.2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా సాయం అందక రైతులు అల్లాడుతున్నారన్నారు. ధరణి స్థానంలో తీసుకొచ్చిన 'భూభారతి' వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని ఎద్దేవా చేశారు. యూరియా పంపిణీ, పత్తి కొనుగోళ్లలో ఆన్‌లైన్ యాప్‌ల పేరుతో రైతులను తీవ్రంగా గోస పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సరైన సమయానికి వర్షాలు పడక ఇప్పటికే పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతన్నను ప్రభుత్వాలు ఆదుకోవాలన్నారు. నవంబరులో జరిగే అఖిల భారత మహాసభలను జయప్రదం చేయడానికి ప్రతి ఒక్కరూ ఆర్థికంగా, నైతికంగా తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి మల్లేశం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కర్నాటి సుధాకర్, రైతు సంఘం మండల అధ్యక్షుడు ముసుకు బుచ్చిరెడ్డి, నాయకులు పెద్దగాని నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కమ్యూనిటీ హాల్ కి శంకుస్థాపన

**అనంతగిరి సెప్టెంబర్ 28 వుదయం**



పార్టీలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ముందుకు సాగుతున్నారని కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధితో పాటు అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మంజూరు చేసిన బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సోమవారం గ్రామ సర్పంచ్ గోపతి లలితమ్మ ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం గ్రామంలోని అర్హులైన పేదలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచి తో ప్రారంభించారు.ఈ సందర్భంగా ముస్కు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా గ్రామాల అవసరాలను గుర్తించి, పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రాధాన్యతనిస్తున్నారని పేర్కొన్నారు. అమీనాబాద్ గ్రామంలో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తయితే బీసీ వర్గాల ప్రజలకు సామాజిక, శుభకార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.అదేవిధంగా అర్హులైన పేదలకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించడం సంతోషకరమని, వీటి ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు మరింత సులభంగా అందనున్నాయని తెలిపారు. పేదలకు ఉచిత సన్నబియ్యం పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాలతో అర్హులైన కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని అన్నారు.గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.



## నాబార్డ్ సహకారంతో డైరీ అభివృద్ధి చేసుకోవాలి

**డి జి ఎం శ్రీకాంత్ బాంబర్**

**చిలుకూరు సెప్టెంబర్ 28 :(వుదయం)**

నాబార్డ్ సహకారంతో భానుపురి డైరీ ని అభివృద్ధి చేసుకోవాలని సంఘం డైరెక్టర్ల సమావేశంలో బాబా డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీకాంత్ బాంబర్ అన్నారు. భానుపురి రైతు ఉత్పత్తిదారుల మ్యాక్స్ లిమిటెడ్ కార్యాలయాన్ని సోమవారం సందర్శించిన ఆయన బోర్డు ఆఫ్ డైరెక్టర్లతో మాట్లాడుతూ, డైరీ వ్యాపారంతో పాటు వివిధ వ్యాపార అభివృద్ధి కార్యక్రమాలు జరగాలని నాబార్డ్ ఐదు సంవత్సరాల వరకు సపోర్ట్ ఇవ్వడం జరుగుతుందని అనంతరం స్వయం సమృద్ధి సాధించి డైరీ వివిధ కార్యక్రమాలు నిర్వహించుకోవాలని కోరారు భానుపురి ఎఫ్పిఓ వ్యాపారము సేవా దృక్పథం కలిగి ఉండాలని ఆయన డైరెక్టర్ లకు సూచించారు.సూర్యాపేట నాబార్డ్ డిస్టిక్ డెవలప్మెంట్ మేనేజర్ రవీంద్ర నాయక్ మాట్లాడుతూ నాబార్డ్ సూచించిన వివిధ అంశాలను దృష్టిలో పెట్టుకొని కార్యక్రమాలు నిర్వహించాలని అవసరమైన మేరకు తమ సహకారం అందిస్తామని తెలియజేశారు. మండల పశు వైద్యాధికారివీర రెడ్డి పాల్గొని పాము పూరి డైరీ అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో, ఎఫ్ పి ఓ నిర్వహన సంస్థ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు వాడపల్లి రమేష్,చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నంద్యాల అఖిల్, చైర్మన్ కే రాము నాగేశ్వరరావు, రమణ, సతీష్,శిరీష, ప్రభాకర్,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ ఆశయాలను కొనసాగించాలి

**డీవైఎఫ్ఐ**

**గట్టుప్పల్, సెప్టెంబర్ 28(వుదయం):**



షహీద్ భగత్‌సింగ్ జయంతి సందర్భంగా గట్టుప్పల్ మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యువ విప్లవకారుడు భగత్‌సింగ్ అని పేర్కొన్నారు. దేశం కోసం ఆయన చేసిన త్యాగాలు, పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమని అన్నారు. భగత్‌సింగ్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండ శ్రీశైలం, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి మల్లేశం, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి మూడు దరఖాస్తులు

**చండూరు, సెప్టెంబర్ 28(వుదయం):**



మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి మూడు ఫిర్యాదులు వచ్చినట్లు ఎంపీడీవో యాదగిరి తెలిపారు. భూ సమస్యలు, నూతన పింఛన్ మంజూరు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ మంజూరుకు సంబంధించిన అంశాలపై బాధితులు దరఖాస్తులు సమర్పించారు. బాధితులు ఇచ్చిన సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో ఎమ్మార్వో రమాకాంత్ శర్మ, ఇతర శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రుణాలు సకాలంలో చెల్లించి రాయితీలు పొందాలి

**సహకార సంఘం చైర్మన్ బజ్జూరి రవీందర్ రెడ్డి**

**చిలుకూరు సెప్టెంబర్28:( వుదయం )**



రుణాలను సకాలంలో చెల్లించి రాయితీలు పొందాలని మండలంలోని బేతవోలు సహకార సంఘం చైర్మన్ బజ్జూరి రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం బేతవోలు ప్రాథమిక సహకార సంఘంలో జరిగిన సంఘం సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు సంఘం అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. అలాగే రైతులకు ఎరువులపై ఏలాంటి ఇబ్బందులు చూస్తామని అన్నారు. అనంతరం సంఘం సీఈవో సయ్యద్ బాషా సంఘం లావాదేవీల నివేదిక చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో,మాధవ గూడెం సర్పంచ్ దాసరాజు వీరబాబు సంఘం డైరెక్టర్లు, రైతులు, గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్య హుండీకి భక్తుల కానుకల వెల్లువ



**98 రోజుల హుండీ లెక్కింపులో రూ.2.12 కోట్లకు పైగా ఆదాయం**

**భద్రాచలం 28/9/26 వుదయం ప్రతినిధి:**

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవస్థానంలో 98 రోజుల పాటు భక్తులు సమర్పించిన హుండీ కానుకల లెక్కింపు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవస్థానానికి వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే భక్తులు స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించడంతో పాటు హుండీలో కానుకలు సమర్పించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ క్రమంలో 98 రోజుల వ్యవధిలో భక్తులు హుండీలలో సమర్పించిన కానుకలను దేవస్థానం అధికారులు, సిబ్బంది, లెక్కింపు సిబ్బంది సమక్షంలో లెక్కించారు. ఈ హుండీ లెక్కింపులో మొత్తం రూ.2,12,40,214 నగదు ఆదాయం సమకూరినట్లు దేవస్థాన వర్గాలు వెల్లడించాయి. భక్తులు సమర్పించిన నగదు కానుకలతో పాటు మిశ్రమ బంగారం, మిశ్రమ వెండి కూడా లభించింది. హుండీ లెక్కింపులో మిశ్రమ బంగారం 0.170 గ్రాములు, మిశ్రమ వెండి 1 కిలో 400 గ్రాములు లభించినట్లు అధికారులు తెలిపారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి క్షేత్రానికి తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్ణాటక తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తుంటారు. ప్రత్యేక పర్వదినాలు, పండుగలు, సెలవు రోజుల్లో భక్తుల రద్దీ మరింత పెరుగుతూ ఉంటుంది. భక్తులు స్వామివారి దర్శనం అనంతరం తమ మొక్కులు, కోరికలు నెరవేరిన సందర్భంగా హుండీలో నగదు, బంగారం, వెండి తదితర కానుకలను సమర్పిస్తుంటారు.

ఈ నేపథ్యంలో 98 రోజుల హుండీ లెక్కింపులో రూ.2.12 కోట్లకు పైగా నగదు ఆదాయం రావడం గమనార్హంగా నిలిచింది. అంతేకాకుండా ఈసారి హుండీ లెక్కింపులో వివిధ దేశాలకు చెందిన విదేశీ కరెన్సీ కూడా లభించింది. 98 రోజుల హుండీ లెక్కింపులో లభించిన మొత్తం ఆదాయం, బంగారం, వెండి, విదేశీ కరెన్సీ వివరాలను దేవస్థాన వర్గాలు వెల్లడించాయి. భక్తులు సమర్పించిన ప్రతి కానుక స్వామివారి సేవా కార్యక్రమాలు, దేవస్థాన నిర్వహణకు సంబంధించిన నిబంధనల ప్రకారం వినియోగించబడుతుందని ఆలయ వర్గాలు పేర్కొంటున్నాయి. భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామివారి పట్ల భక్తులకు ఉన్న విశ్వాసానికి హుండీ కానుకలు ప్రతీకగా నిలుస్తున్నాయని భక్తులు అంటున్నారు.

98 రోజుల పాటు భక్తులు సమర్పించిన కానుకల లెక్కింపు పూర్తవడంతో దేవస్థానానికి వచ్చిన ఆదాయానికి సంబంధించిన వివరాలు వెల్లడయ్యాయి. రూ.2,12,40,214 నగదు, 0.170 గ్రాముల మిశ్రమ బంగారం, 1 కిలో 400 గ్రాముల మిశ్రమ వెండి, అలాగే పలు దేశాలకు చెందిన విదేశీ కరెన్సీ హుండీ లెక్కింపులో లభించడం విశేషంగా నిలిచింది. భక్తుల విశ్వాసంతో భద్రాద్రి రామయ్య హుండీకి నిరంతరం కానుకల వెల్లువ కొనసాగుతోందని దేవస్థాన వర్గాలు పేర్కొన్నాయి



## దశదినకర్మ లో పాల్గొన్న భారస జిల్లా నాయకులు సోయం వీరభద్రం

**దమ్మపేట సెప్టెంబర్ 28 (వుదయం ప్రతినిధి ):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గుత్తవారిగూడెం గ్రామం లో మల్లాధి దుర్గయ్య దశదినకర్మలకు హాజరు అయి చిత్రపటానికీ పుష్పాంజలి ఘటించి నివాలులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సోయం వీరభద్రం .వారి వెంటా దమ్మపేట మండల బి.ఆర్.ఎస్ నాయకులు పాకనాటి శ్రీను,దమ్మపేట మండల ప్రముఖ ఆదివాసి నాయకులు పర్షిక.మారేష్ తధితరులు పాల్గొన్నారు.

## ఎఫ్‌సీఐలో ఆరోగ్యకర వంటకాల పోటీ

**ఎఫ్‌సీఐ నల్లగొండ డీఎం సువీన్‌కుమార్**

**నల్గొండ జిల్లా వుదయం ప్రతినిధి సెప్టెంబర్ 28**



నల్లగొండ పట్టణ కేంద్రంలో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రతి ఒక్కరూ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని ఎఫ్‌సీఐ నల్లగొండ డీఎం సువీన్‌కుమార్ సూచించారు. 9వ రాష్ట్రీయ పోషణ్ మాహ్–2026లో భాగంగా నల్లగొండలోని భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) డివిజనల్ కార్యాలయంలో సోమవారం ఆరోగ్యకర వంటకాల పోటీ నిర్వహించారు. కార్యక్రమంలో డీఎం పాల్గొని మాట్లాడారు. మిల్లెట్స్, పప్పుధాన్యాలు, కూరగాయలు తదితర పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలని సూచించారు. స్థానికంగా లభించే పోషక పదార్థాలతో రుచికరమైన, ఆరోగ్యకరమైన వంటకాలు తయారు చేయడం ద్వారా పోషకాహారంపై అవగాహన పెంపొందించవచ్చన్నారు. ఎఫ్‌సీఐ ఏజీఎం (క్యూసీ) డా. రాఘవేంద్రసింగ్ మాట్లాడుతూ ఆహార వైవిధ్యం, సమతుల్య పోషకాహారం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించడమే కార్యక్రమం ఉద్దేశమన్నారు. కుటుంబ స్థాయి నుంచే పోషకాహారానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పోటీలో ఉద్యోగులు దివ్య, గిరీష్మ, షాహిద్‌ఖాన్, రూప, నరేష్, అనుష, వినిత, సుప్రియ పాల్గొని వివిధ రకాల ఆరోగ్యకరమైన వంటకాలను తయారు చేసి ప్రదర్శించారు. అధికారులు విద్యాసాగర్, సాజిత్, కలైసెల్వి, సతీష్‌రెడ్డి, రంజిత్, శ్రీకాంత్, అజయ్ తదితరులు పాల్గొని పోటీదారులను అభినందించారు.

## ఘనంగా బీసీ ఉద్యమ నాయకుడు వట్టె జానయ్య యాదవ్ జన్మదిన వేడుకలు



**సూర్యాపేట సెప్టెంబర్ 28, వుదయం ప్రతినిధి**

బీసీ ఉద్యమ నాయకుడు వట్టె జానయ్య యాదవ్ జన్మదిన వేడుకలను సోమవారం నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. జన్మదినాన్ని పురస్కరించుకుని ఉదయం వివిధ దేవాలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వాణిజ్య భవన్ సెంటర్‌లో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా ఏరియా ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. అలాగే గాంధీనగర్‌లోని స్నేహ నిలయంలో వృద్ధులకు పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీల హక్కులు, సామాజిక న్యాయం కోసం వట్టె జానయ్య యాదవ్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. బీసీల సమస్యల పరిష్కారం కోసం ఆయన చేస్తున్న ఉద్యమాలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వల్లాల సైదులు యాదవ్, బోలె సైదులు యాదవ్, కుంభం నాగరాజు, ఆవుల అంజయ్య, బొల్లం వీరస్వామి యాదవ్, చింత జానయ్య యాదవ్, బూడిగ మల్లేష్ యాదవ్, లింగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేయాలి

**మధిర, సెప్టెంబర్,28, వుదయం, ప్రతినిధి:**



మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేయాలని కోరుతూ మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎండీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ మధిర పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిపై ఆధారపడే పేద, మధ్యతరగతి ప్రజలకు స్థానికంగానే మెరుగైన వైద్య సేవలు అందేలా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలోపల్ల పోతు ప్రసాదరావు, లింగంపల్లి అప్పారావు, ఆదూరి అబ్రహం, గందూరి రాంబాబు, శీలం శ్రీనివాస్ రెడ్డి, కస్తాల సతీష్, కొత్తూరు నరసింహారావు, వట్టె సైదులు స్విమ్మర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి నిబద్ధతతో పని చేయాలి

- ఎస్సీ డిపార్ట్‌మెంట్ కమిటీలకు నియామక పత్రాల అందజేత
- టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ కవంపల్లి సత్యనారాయణ



**నల్లగొండ, జిల్లా వుదయం ప్రతినిధిసెప్టెంబరు 28**

నల్గొండ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు నూతనంగా నియమితులైన ఎస్సీ డిపార్ట్‌మెంట్ కమిటీ సభ్యులు నిబద్ధతతో పనిచేయాలని టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కార్యదర్శి ఏకుల రాజారావు కోరారు. రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఆదేశాలు, టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ కవంపల్లి సత్యనారాయణ సూచనల మేరకు జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ బోడ స్వామి ఆధ్వర్యంలో సోమవారం నూతన జిల్లా, మండల, నియోజకవర్గ కమిటీల నియామక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు నియామక పత్రాలను ఏకుల రాజారావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధిష్ఠానం, రాష్ట్ర కమిటీ సూచించే కార్యక్రమాలను క్రమశిక్షణతో అమలు చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అర్హులైన ప్రజలకు చేరేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేయాలన్నారు. జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ బోడ స్వామి మాట్లాడుతూ ఎస్సీ డిపార్ట్‌మెంట్‌ను గ్రామస్థాయి వరకు బలోపేతం చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. నూతన కమిటీ సభ్యులు తమకు అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఎస్సీ డిపార్ట్‌మెంట్ నాయకులు కీలకపాత్ర పోషించాలన్నారు. పార్టీ అధికార ప్రతినిధి పెరిక అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బోగారి రామకృష్ణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాధాన్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఓటరు జాబితాలో పేర్ల నమోదు, ఓటు హక్కు వినియోగం తదితర అంశాలపై ప్రజలను చైతన్యపరచాలన్నారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రజలకు అవసరమైన సమాచారాన్ని చేరవేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సీ డిపార్ట్‌మెంట్ నాయకులు పెరిక అంజనేయులు, కొండపల్లి నగేష్, పెరిక హరి ప్రసాద్, చంద్రయ్య, రవి, ఏకుల సురేష్, పెరమళ్ల అనిల్‌కుమార్, సుధాకర్, కురుపాటి గణేష్, పందుల రాజశేఖర్, ఎర్రోళ్ల శ్రీను, కృష్ణ, సైదులు, వెంకటేశ్వర్లు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# 8వ డివిజన్‌లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి

- పదవి ఉన్నా.. లేకున్నా ప్రజలతో మమేకం
- మాజీ కౌన్సిలర్ పిల్లి రామరాజుకు కార్పొరేటర్ సంతోషిణి సవాల్

**నల్గొండ జిల్లా వుదయం ప్రతినిధి, సెప్టెంబర్ 28**



నల్లగొండ పట్టణ కేంద్రంలో మున్సిపల్ కార్పొరేషన్ 8వ డివిజన్‌లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని కార్పొరేటర్ వజ్జ సంతోషిణి రమేష్‌యాదవ్ తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ గుమ్మల మోహన్‌రెడ్డి సహకారంతో డివిజన్‌లో రహదారులు, వీధిదీపాలు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణం తదితర పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. డివిజన్‌లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను సోమవారం మాజీ కౌన్సిలర్లు, స్థానిక నాయకులతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ కౌన్సిలర్ పిల్లి రామరాజు చేపట్టిన పాదయాత్రపై విమర్శలు చేశారు. ఆయనతో పాటు ఆయన కుటుంబ సభ్యులు సుమారు 20 ఏళ్లపాటు ఎంపీటీసీ, కౌన్సిలర్ పదవుల్లో కొనసాగినా డివిజన్‌కు చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. పదవి కోల్పోయిన తర్వాతే ప్రజా సమస్యలు గుర్తుకు వస్తున్నాయని అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం తరచూ పార్టీలు మారుతూ పోటీ చేస్తున్నారని పిల్లి రామరాజుపై విమర్శలు చేశారు. పాదయాత్రల పేరుతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలను మానుకోవాలని సూచించారు. తాను కౌన్సిలర్‌గా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి పనులపై చర్చకు రావాలని, దమ్ముంటే బహిరంగంగా చర్చిద్దామని సవాల్ చేశారు. గంధంవారిగూడెం రోడ్డులో వినాయక చవితి సందర్భంగా తాత్కాలికంగా నిలిపివేసిన రోడ్డు పనులను తిరిగి ప్రారంభించినట్లు తెలిపారు. ప్రజలను ఆకట్టుకునేందుకు రాజకీయ ప్రచారాలు చేయడం కంటే పదవీకాలంలో చేపట్టిన అభివృద్ధి పనులే నాయకుల పనితీరుకు నిదర్శనమన్నారు.

**రూ.500 కోట్లతో అభివృద్ధి పనులు**

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ గుమ్మల మోహన్‌రెడ్డి సహకారంతో 8, 9, 10వ డివిజన్లలో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని సంతోషిణి తెలిపారు. సుమారు రూ.500 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు ప్రణాళికలు రూపొందించి పనులు చేపట్టినట్లు చెప్పారు. ఇందులో భాగంగా దాదాపు 60 కిలోమీటర్ల మేర సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతోందని, 8వ డివిజన్‌లో సుమారు 10 కిలోమీటర్ల మేర సీసీ రోడ్ల పనులు పూర్తయ్యాయని వివరించారు. పేద కుటుంబాలకు సొంతింటి కల సాకారం చేయడంలో భాగంగా ప్రత్యేక కోటాలో మంజూరైన 9 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పూర్తి చేసి అర్హులకు అందజేశామని తెలిపారు. మంత్రి ప్రత్యేక చొరవతో మంజూరైన 30 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు కూడా పూర్తయ్యాయని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు సంక్షేమ కార్యక్రమాలు, గృహ నిర్మాణం, రహదారుల అభివృద్ధి పనులను మరింత వేగంగా కొనసాగిస్తామని తెలిపారు. పదవి ఉన్నా లేకున్నా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఆంగోతు ప్రదీప్‌నాయక్, చిన్నాల అలివేలు జానయ్య, డాక్టర్ అంజిబాబు, గుంజ కిషోర్, శ్రీహరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్సి, సిపిఎస్ రద్దు, పెండింగ్ బిల్లుల విడుదలయ్యే వరకు పోరాటం కొనసాగుతుంది



**ఖమ్మం జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు**

**మధిర, సెప్టెంబర్,28, వుదయం, ప్రతినిధి:**

పి ఆర్ సి, సిపిఎస్ రద్దు, పెండింగ్ బిల్లుల విడుదలతో పాటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పిఆర్టియు ఆధ్వర్యంలో పోరాటాన్ని కొనసాగిస్తామని ఖమ్మం జిల్లా పిఆర్టియు అధ్యక్షులు కట్టా శేఖర్ రావు తెలిపారు. మధిర మండల పి ఆర్ టి యు శాఖ సర్వసభ్య సమావేశం మండల శాఖ అధ్యక్షులు చిలుకూరి సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన స్థానిక రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు.ముందుగా మండల ప్రధాన కార్యదర్శి పోలే సుధాకర్ సంఘ కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టగా, సభ్యులు చర్చించిన అనంతరం ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు, ఆర్. రంగారావు మాట్లాడుతూ పిఆర్సి , పెండింగ్ డీఏలు, సిపిఎస్ రద్దు తదితర సమస్యలపై ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించామని, హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద వేలాది మంది ఉపాధ్యాయులతో మహాధర్నా నిర్వహించామని తెలిపారు. జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి పోరాటాల్లోనూ పిఆర్టియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు రెండు డీఏలకు సంబంధించి స్పష్టత వచ్చినప్పటికీ పిఆర్సి, సిపిఎస్ రద్దు, పెండింగ్ బిల్లులు తదితర అంశాలపై ప్రభుత్వ పెద్దలు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే భవిష్యత్తులో పిఆర్టియు ఆధ్వర్యంలో మరింత ఉధృతంగా పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర, జిల్లా శాఖలు ఇచ్చే ప్రతి పిలుపునకు మధిర మండలం నుంచి అత్యధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరవుతున్నారని, సభ్యత్వంలోనూ జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచిన మధిర మండల శాఖను జిల్లా శాఖ పక్షాన అభినందిస్తున్నామని తెలిపారు.ఈ సమావేశంలో మాజీ జిల్లా అధ్యక్షులు మోత్కూరి మధు, యలమద్ది వెంకటేశ్వర్లు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్. బ్రహ్మారెడ్డి, జి. విజయ్, అమృత్ కుమార్, టి. రత్నకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు సీహెచ్‌వీ రవికుమార్, కొమ్ము శ్రీనివాసరావు, రాష్ట్ర బాధ్యులు డి. వెంకటేశ్వర రావు, తూమాటి కృష్ణారెడ్డి, రాష్ట్ర, జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఓటు హక్కుపై వేటా, సీఈసీ తీరుపై కాంగ్రెస్ సమరభేరి

**మధిర, సెప్టెంబర్,28, వుదయం, ప్రతినిధి:**

మధిర కాంగ్రెస్ శ్రేణులు ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ధర్నా చౌక్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై ఆందోళన చేపట్టారు.అర్హులైన ప్రతి ఓటరుకు ఓటు హక్కు కల్పించేలా,ఓటర్ల జాబితా సవరణను పారదర్శకంగా నిర్వహించాలని నాయకులు డిమాండ్ చేశారు.అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా ప్రతి దరఖాస్తు,అభ్యంతరాన్ని సమగ్రంగా పరిశీలించాలని కోరారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఆయన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మధిర పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,సూరంశెట్టి కిషోర్, మిర్యాల వెంకటరమణ గుప్తా, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోనదని కుమార్,కర్నాటి రామారావు,పులిబండ్ల చిట్టిబాబు,మువ్వా వెంకయ్య బాబు,తూమాటి నవీన్‌రెడ్డి,సువర్ణకంటి రామకృష్ణ,రసీదుద్దీన్,నకరికంటి రాజేశ్వరి,బొల్లెద్దు విజయకుమారి, పత్తేపరపు సంగయ్య, ఈది అనిల్, కరివే సుధాకర్, టీవీ రెడ్డి, మైలవరపు చక్రి, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

# జాషువా సాహిత్యం కుల వివక్షకు వ్యతిరేకంగా చైతన్యం

**కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున**

**నల్లగొండ జిల్లా, వుదయం ప్రతినిధి సెప్టెంబర్ 28**



నల్గొండ పట్టణ కేంద్రంలో గుర్రం జాషువా సాహిత్యం కుల వివక్ష, అంటరానితనం, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యాన్ని నింపిందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున అన్నారు. జాషువా 131వ జయంతిని పురస్కరించుకుని నల్లగొండ పట్టణంలోని సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జాషువా రచించిన 'గబ్బిలం' కావ్యం సమాజంలో నెలకొన్న కుల వివక్ష, సామాజిక అంతరాలను ప్రతిబింబించిందన్నారు. దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను తన రచనల ద్వారా సమాజం దృష్టికి తీసుకువచ్చిన గొప్ప కవి జాషువా అని పేర్కొన్నారు. కుల, మత వివక్షలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని సూచించారు.

సమాజంలోని అసమానతలను అధిగమించేందుకు విద్యే ప్రధాన మార్గమని నాగార్జున అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చూపిన మార్గంలో నడవాలని, చదువుతో విజ్ఞానం, గౌరవం, ఆత్మగౌరవం పెరుగుతాయని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ లింగమూర్తి మాట్లాడుతూ జాషువా జీవితం, సాహిత్యం, సామాజిక చైతన్యానికి ఆయన చేసిన కృషిని వివరించారు. ఆయన రచనలు నేటికీ సమాజానికి స్ఫూర్తినిస్తున్నాయని అన్నారు. కార్యక్రమానికి ఏ. సత్యనారాయణ అధ్యక్షత వహించగా హాస్టల్ విద్యార్థులు, సిబ్బంది, ఇతరులు పాల్గొన్నారు.

# డిండి నీళ్లతో మునుగోడు రైతుల కాళ్లు కడుగుతా..

- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి
- తుదిశ్వాస వరకు మునుగోడు రైతుల కోసం పోరాటం
- నెర్మటలో చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ

**చండూర్, సెప్టెంబర్ 28 (వుదయం):**



తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని, మునుగోడు నియోజకవర్గ రైతుల కోసం తుదిశ్వాస వరకు పోరాడుతానని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. మండల పరిధిలోని నెర్మట గ్రామంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం ఐలమ్మ చేసిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఐలమ్మ గొప్పతనాన్ని గుర్తించి తగిన గౌరవం కల్పించిందని తెలిపారు. డిండి జలాలను మునుగోడు నియోజకవర్గానికి తీసుకొచ్చి, రైతుల కాళ్లు కడిగి తన రుణం తీర్చుకునే వరకు విశ్రమించేది లేదని ఆయన పేర్కొన్నారు.రైతులు, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నియోజకవర్గ సాగునీటి సమస్యలపై గళమెత్తకుండా, కేవలం మంత్రి పదవి కోసమే రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో నాయకులు తోకల వెంకన్న, యత్తపు మధుసూదన్ రావు, తేలుకుంట్ల చంద్రశేఖర్, నెర్మట సర్పంచ్ నారపాక వసంత ధనయ్య, గుండ్రపల్లి సర్పంచ్ అనిల్ రావు, కస్తాల సర్పంచ్ గాలెంక రాంబాబు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొత్తపాటి సతీష్, బుర్కల శ్రీనివాస్, స్థానిక మాజీ సర్పంచ్‌లు, నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.





# పోషక మాసం సందర్భంగా సామూహిక శ్రీమంతాలు, అన్నప్రసన్న కార్యక్రమాలు

**మధిర, సెప్టెంబర్,28, వుదయం, ప్రతినిధి:**

మధిర సెక్టార్ 3, పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో జిలుగుమాడు గ్రామంలో సామూహిక శ్రీమంతాలు,అన్నప్రసన్న కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ముఖ్య అతిథులుగా ఎనిమిదో వార్డు కౌన్సిలర్ యన్నం కోటేశ్వరరావు, మొదటి వార్డు కౌన్సిలర్ దోర్నాల శిరీష,వెంకట రవి పాల్గొన్నారు. శ్రీమంతాలు చేసిన మహిళలకు యన్నం కోటేశ్వరరావు చీరలు బహూకరించారు. గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, చిన్నారులకు సమతుల్య ఆహారం అందించాలని కౌన్సిలర్లు సూచించారు. సీడీపీఓ కృష్ణశ్రీ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారం, ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు అన్నపూర్ణ, సత్యవతి, పోషక అభియాన్ సితార, ఏఎన్ఎం లక్ష్మి తిరుపతమ్మ, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గర్భిణులు,బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

- అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు
- ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన అదనపు కలెక్టర్

**పెద్దపల్లి, సెప్టెంబర్ 28 (వుదయం ప్రతినిధి)**



అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ బి.శ్రీరాములు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. రామగుండం నగరం కేసిఆర్ కాలనీ కు చెందిన యం.డి.అహ్మోదొద్దిన్ తాను వికలాంగుడినని, బి.కాం పూర్తి చేశానని, తనకు ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి సోసైటీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన అజిమా బేగం తమకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. సుల్తానాబాద్ మండలం ఐతరాజు పల్లె గ్రామానికి చెందిన దాసరి రాజారెడ్డి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 290 , 291 లోని 8 గుంటల భూమి సాదా బైనామ ద్వారా కొనుగోలు చేశామని తమకు పట్టా చేయాలను కోరుతూ దరఖాస్తు చేసుకోగా రెవెన్యూ అధికారి పెద్దపల్లికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పాలకుర్తి మండలానికి చెందిన మాదాసు అమృత తమకు సంబంధించిన షెడ్డును ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయానికి ఉపయోగించుకుని సెప్టెంబర్ నెలలో కొత్త కార్యాలయం ఓపెన్ చేసుకోవడం జరిగిందని అన్నారు. పాలకుర్తి తహసిల్దార్ కార్యాలయం వినియోగించుకోవడం కోసం తమకు ఎటువంటి కిరాయి 72590/- , కరెంట్ బిల్లు 2,69,547/- చెల్లించలేదని వీటిని ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ పాలకుర్తి కి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు . ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను అరెస్టు చేయాలి



**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత**

**నల్గొండ జిల్లా వుదయం ప్రతినిధి , సెప్టెంబర్ 28**

నల్లగొండ పట్టణ కేంద్రంలో ఎన్నికల ప్రధాన కమిషనర్ (CEC) జ్ఞానేష్ కుమార్‌ను పదవి నుంచి తొలగించి, అరెస్టు చేయాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ డిమాండ్ చేశారు. ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. నల్ల రిబ్బన్లు ధరించి నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బాలు నాయక్ మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, ప్రధాని మోదీ, అమిత్‌షాలు ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. సామాన్య ఓటర్లను తొలగించి బీజేపీకి రాజకీయ ప్రయోజనం కలిగేలా ఎన్నికల సంఘాన్ని ఉపయోగించుకుంటున్నారని విమర్శించారు. ఐదేళ్లుగా రాహుల్‌గాంధీ 'ఓటు చోరీ' అంశాన్ని లేవనెత్తుతున్నారని, పేదలు, సామాన్యుల ఓట్లను పెద్ద సంఖ్యలో తొలగించి రాజకీయ లబ్ధి పొందుతున్నారని ఆరోపించారు. దేశవ్యాప్తంగా సుమారు 13 కోట్ల ఓట్లను తొలగించారన్న ఆరోపణలపై సమాధానం చెప్పాలని, ప్రధాని మోదీ పార్లమెంట్‌లో దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం జ్ఞానేష్ కుమార్‌ను పదవి నుంచి తొలగించి అరెస్టు చేయాలని కోరుతూ జిల్లా రెవెన్యూ అధికారికి కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. అనంతరం జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ నాయకులు చామల శ్రీనివాస్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు జిల్లపల్లి పరమేష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బోడ స్వామి, ఎండీ ముంతాజ్ అలీ, లింగాల వెంకన్న, దొండ రమేష్, గుడిపాటి లక్ష్మీనారాయణ, వేమన్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, వెంకటయ్య యాదవ్, గాథగొని కొండయ్య, ఎడ్ల ప్రవీణ్, చింత ధనుంజయ్, అన్నబోయిన సుధాకర్, మేకల రాజేందర్ రెడ్డి, ఏళ్ల రవీందర్ రెడ్డి, రాఘవరెడ్డి, శామ్ సుందర్ రెడ్డి, ఈద శేఖర్, చింత యాదగిరి, హరికృష్ణ, పగడాల లింగయ్య, చర్లపెల్లి గౌతమ్, పగిల్ల రాజు, వేముల గోపీనాథ్, నరేందర్, ఉగ్గిడి శ్రీను, అశోక్, మిట్టపల్లి నాగరాజ్, ఆకటి సైదులు, బాలకృష్ణ, రాంబాబు నాయుడు, మధు ప్రసాద్, పన్నాల రాఘవరెడ్డి, గాయం శామ్ సుందర్ రెడ్డి, వావిల్ల దేవదాస్, మానుపటి రమేష్, ఎండీ అజీజ్ , గణేష్, అరుణ, సుజాత తదితరులు, పాల్గొన్నారు.



# చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత**


**మధిర, సెప్టెంబర్,28, వుదయం, ప్రతినిధి:**

విద్యార్థులు చిన్ననాటి నుంచే చదువుతో పాటు ఏదో ఒక క్రీడను ఎంచుకొని సాధన చేస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం పేర్కొన్నారు.మధిర టీవీఎం పాఠశాలలో సోమవారం గర్ల్స్ క్రీడా పోటీల ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ,నేటి పోటీ ప్రపంచంలో చదువుతో పాటు శారీరక,మానసిక ఉల్లాసానికి,కెరీర్ ఎదుగుదలకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.విద్యార్థుల్లోని ప్రత్యేక ప్రతిభను సకాలంలో గుర్తించి ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులు మరియు శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని కొనియాడారు. ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు ఉదాహరణను ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. పీవీ సింధు క్రీడల్లో రాణించి దేశంలోని మహిళలందరికీ గర్వకారణంగా నిలిచారని,అదే స్ఫూర్తితో ఇక్కడ ఉన్న విద్యార్థినిలు కూడా భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె ఆకాంక్షించారు.అనంతరం వివిధ విభాగాలలో క్రీడల్లో గెలుపొందిన విద్యార్థినిలకు ఆమె బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నగరికంటి రాజేశ్వరి పాఠశాలఉపాధ్యాయులు,కాంగ్రెస్ నాయకులు పాటిబండ్ల సత్యంబాబు,అంజన బాబు,ప్రవీణ్ రెడ్డి,పీఈటి చిన్ని, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మైనార్టీ విభాగంలో వేములవాడ నేతలకు కీలక పదవులు

- అబ్దుల్ రజాక్‌కు వేములవాడ పట్టణ అధ్యక్ష పదవి
- షాహీద్ పాషాకు జిల్లా ఉపాధ్యక్ష బాధ్యతలు

**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబరు 28 (వుదయం ప్రతినిధి) :**



కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగంలో వేములవాడకు చెందిన ఇద్దరు నాయకులకు కీలక బాధ్యతలు అప్పగించారు. వేములవాడ పట్టణ కాంగ్రెస్ మైనార్టీ విభాగం అధ్యక్షుడిగా సీనియర్ నాయకుడు మహమ్మద్ అబ్దుల్ రజాక్, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ మైనార్టీ విభాగం ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ షాహీద్ పాషా నియమితులయ్యారు. సోమవారం సిరిసిల్లలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర బీసీ సలహాదారు, మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు, జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షుడు షేక్ రియాజ్ చేతుల మీదుగా ఇద్దరూ నియామక పత్రాలు అందుకున్నారు. వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఈ నియామకాలు చేపట్టినట్లు పార్టీ నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు,పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ వేములవాడలో మైనార్టీ విభాగాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం షాహీద్ పాషా మాట్లాడుతూ జిల్లా మైనార్టీ విభాగాన్ని బలోపేతం చేయడంతో పాటు మైనార్టీ వర్గాల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు షేక్ రియాజ్ , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మధు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# గ్రీవెన్స్ డే సందర్భంగా ప్రజా ఫిర్యాదులను పరిశీలన..

- జిల్లా సుపరేండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్
- బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం

**జగిత్యాల సెప్టెంబర్ 28 (వుదయం ప్రతినిధి)**



ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా తేది 28 9 2026 సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 14 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం

- అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు
- మాదకద్రవ్యాల నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- చెక్‌పోస్టుల వద్ద వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలి
- జిల్లా స్థాయి నార్కొటిక్ కోఆర్డినేషన్ సెంటర్ (ఎన్‌సీఓర్డీ) సమావేశం



పెద్దపల్లి, సెప్టెంబర్ 28 (వుదయం ప్రతినిధి)

మాదకద్రవ్యాల మహమ్మారి బారిన పడకుండా యువతను కాపాడుకోవాలని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు పేర్కొన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన జిల్లా స్థాయి నార్కొటిక్ కోఆర్డినేషన్ సెంటర్ (ఎన్‌సీఓర్డీ) సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మాట్లాడుతూ.. సరదాగా మొదలయ్యే చెడు అలవాట్లు చివరికి వ్యక్తిగత జీవితాన్ని, కుటుంబాన్ని, సమాజాన్ని పూర్తిగా నాశనం చేస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగంపై నిరంతరం నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా గంజాయి సాగు గుర్తిస్తే సంబంధిత వ్యక్తులపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందకుండా చర్యలు తీసుకోవాలని ,డ్రగ్స్ నియంత్రణ కోసం పోలీసు, ఎక్సైజ్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాలని. అన్ని చెక్‌పోస్టుల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండి వాహనాల తనిఖీలను ముమ్మరం చేయాలని అన్నారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన ప్రతి సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లు, రవాణా కేంద్రాల వద్ద తరచూ తనిఖీలు నిర్వహించడంతో పాటు, విద్యార్థులకు డ్రగ్స్ దుష్పరిణామాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలి. పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. డ్రగ్స్‌కు బానిసైన వారు రామగుండం ప్రభుత్వ ఆసుపత్రిలోని డీ–అడిక్షన్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని,ఇక్కడ చికిత్స పొందే రోగుల వివరాలు పూర్తి గోప్యంగా ఉంచబడతాయని , మాదకద్రవ్యాల విక్రయం, అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు లేదా అధికారులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, డ్రగ్స్ నిర్మూలనలో ప్రజల సహకారం ఎంతో కీలకమని ఆయన స్పష్టం చేశారు. అనంతరం నషా ముక్త భారత్ అభియాన్ పోస్టర్ జిల్లా అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు కలిసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, సెక్షన్ పర్యవేక్షకులు ధీరజ్ ,జిల్లా వైద్య అధికారి వై. పవిత్ర, పోలీస్, ఎక్సైజ్, రెవెన్యూ శాఖల అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## జడ్పీ ఉన్నత పాఠశాలలో తెలంగాణ అల్పాహార పథకాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయ రమణ రావు

**విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసిన ఎమ్మెల్యే**

పెద్దపల్లి, సెప్టెంబర్ 28 (వుదయం ప్రతినిధి)



పెద్దపల్లి పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన తెలంగాణ అల్పాహార పథకం ప్రారంభమైంది. తెలంగాణ ప్రభుత్వం, హరే రామ హరే కృష్ణ (అక్షయ పాత్ర) ట్రస్ట్ వారి సంయుక్త సౌజన్యంతో ఈ పథకాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణ రావు విద్యార్థులకు అల్పాహారాన్ని స్వయంగా వడ్డించి పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనతో పేద విద్యార్థులకు చదువుతో పాటు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని తీసుకువచ్చామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఆకలితో అలమటించకుండా, ఆరోగ్యంగా ఉండి విద్యపై దృష్టి పెట్టేందుకే ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. రుచికరమైన, నాణ్యమైన, వేడి వేడి అల్పాహారాన్ని ప్రతిరోజూ అందించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే అల్పాహారం చేశారు. విద్యార్థులు ఎంతో సంతోషంగా ఈ పథకానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, MEO, అక్షయపాత్ర ట్రస్ట్ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు చెట్లను కాపాడండి

**ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన చిన్నారి**

కోరుట్ల సెప్టెంబర్ 28 (వుదయం ప్రతినిధి)



తుమ్మనపెల్లి శ్రీనిక శ్రీ సరస్వతి విద్యాలయంలో రెండో తరగతి చదువుతోంది రోజు పాఠశాలకు తన తండ్రితో ద్విచక్ర వాహనంపై వెళుతూ చుట్టూ ఉన్న వాతావరణం పరిశీలిస్తూ ఉండేది ఒకరోజు టీవీలో నిజామాబాద్ నుండి మంచిర్యాల వరకు రోడ్డు విస్తరణ లో భాగంగా చెట్లు నరికి వేస్తారని తెలిసి చెట్ల వల్ల ఉపయోగం తన పాఠ్య పుస్తకాలలో చదువుకున్నందున వాటిని రక్షించడానికి తన వంతు బాధ్యతగా తన తండ్రి తుమ్మన పెల్లి వెంకటేశ్వర్లు తో తేదీ 28 9 2026 సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఆ చెట్లను పునస్థాపించడానికి దరఖాస్తు ఇవ్వబడింది రోడ్డు కిరువైపులా దశాబ్దాల వయస్సు గల చెట్లు ఉన్నాయి వాటిని నరికి వేయడం వల్ల వాటి విలువైన ప్రకృతి సంపద కోల్పోవలసి వస్తుంది మళ్లీ కొత్త మొక్కలను నాటిన ఆ వయసు రావడానికి దశాబ్దాల సంవత్సరాలు ఎదురు చూడవలసి వస్తుంది అలా కాకుండా వాటిని రక్షించినట్లయితే ఆ వయసు గల చెట్లను వాటి ద్వారా లభించే ఆరోగ్యకరమైన ప్రాణ వాయువు ఎరువులను కాపాడినట్లు అవుతుంది అని ఒక మనిషి ప్రతి రోజు తీసుకునేటువంటి ఆక్సిజన్ 800 గ్రాములు కాగా ఒక చెట్టు నుండి లభించే ఆక్సిజన్ 100 గ్రాముల వరకు ఉంటుంది అలా ప్రతి మనిషికి ప్రతి రోజు 8 –10 చెట్ల ద్వారా లభించే ఆక్సిజన్ అవసరం ఉంటుంది వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంటుందని శ్రీనిక విద్యార్థి తెలిపారు చిరంజీవి శ్రీనిక చేసిన పనికి పాఠశాల అధ్యాపక ప్రబంధకారిని బృందం పలువురు పెద్దలు అభినందనలు తెలియజేశారు.

## జర్నలిస్టుల ఇళ్ల కలకు మరింత ఊతం!

- వర్కింగ్ జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ ఛైర్మన్‌గా లాయక్ పాషా ఏకగ్రీవం
- విప్ ఆది శీనన్న సహకారంతో మరింత ముందుకు

వేములవాడ, సెప్టెంబర్ 28 (వుదయం ప్రతినిధి):



వేములవాడ ప్రాంతంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు నివేశన స్థలాలు అందించడంతోపాటు ఇప్పటికే మంజూరైన స్థలాలతో ఏర్పడుతున్న జర్నలిస్టు కాలనీ అభివృద్ధికి సమన్వయంతో ముందుకు సాగేందుకు వేములవాడ వర్కింగ్ జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీకి లాయక్ పాషాను ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా నియమిస్తూ ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది.

**మంజూరైన స్థలాల అభివృద్ధిపై దృష్టి..**

వేములవాడ మున్సిపల్ పరిధిలోని ఆరో వార్డులో సర్వే నంబర్ 391లో జర్నలిస్టుల కోసం మంజూరైన నివేశన స్థలాలతో కాలనీ రూపుదిద్దుకుంటోంది,అయితే స్థలాలు మంజూరు కావడం ఒక దశ మాత్రమేనని వాటిని నివాసయోగ్యంగా మార్చేందుకు రహదారులు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని జర్నలిస్టులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో కాలనీ అభివృద్ధి, సంక్షేమం, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఛైర్మన్ లాయక్ పాషా తెలిపారు.

**60 మంది జర్నలిస్టుల స్థలాల కోసం గతంలో ప్రయత్నం..**

వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సాధన ప్రక్రియలో గతంలోనూ లాయక్ పాషా కీలకంగా పనిచేశారు,సుమారు 60 మంది జర్నలిస్టులకు నివేశన స్థలాలు కల్పించేందుకు జరిగిన ప్రయత్నాల్లో ముఖ్య భాగస్వామ్యం కావడంతో పాటు, ప్రస్తుతం ఏర్పడుతున్న కాలనీకి సంబంధించిన పలు అంశాలపై అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లినట్లు తెలిపారు. కాలనీలో తొలి అడుగులు జర్నలిస్టు కాలనీలో మొట్టమొదటిసారిగా బొర్రాయి ఏర్పాటు చేసి నిర్మాణ ప్రక్రియకు శ్రీకారం చుట్టడం, ఇంటి నంబర్ తీసుకోవడం వంటి కార్యక్రమాలు లాయక్ పాషా ఆధ్వర్యంలోనే జరిగాయి. కాలనీకి విద్యుత్ సౌకర్యం కూడా అందుబాటులోకి వచ్చింది. ఇవి కాలనీ నిర్మాణానికి ప్రాథమిక వసతులు ఏర్పడుతున్నాయనడానికి సంకేతాలుగా నిలుస్తున్నాయి.

**నీటి సమస్యకు రెండు బోర్లు..**

కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనపై ఇటీవల ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం సమర్పించినట్లు లాయక్ పాషా తెలిపారు. జర్నలిస్టు కాలనీ అవసరాలను వివరించడంతో రెండు బోరుబావులు మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు, నీటి వసతి ఏర్పాటైతే కాలనీలో నిర్మాణ పనులు, భవిష్యత్తులో నివాసం ఏర్పరుచుకునే కుటుంబాలకు కొంతమేర ఇబ్బందులు తగ్గే అవకాశం ఉంది.

**మిగిలిన అర్హులకూ స్థలాలే లక్ష్యం..**

ప్రస్తుతం మంజూరైన స్థలాలతో పాటు ఇంకా కొంతమంది అర్హులైన జర్నలిస్టులకు నివేశన స్థలాలు అందాల్సి ఉందని లాయక్ పాషా తెలిపారు. అర్హత ఉన్న ప్రతి జర్నలిస్టుకు న్యాయం జరిగేలా సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి స్థలాల సాధనకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. హౌసింగ్ సొసైటీకి ఛైర్మన్ నియామకంతో బాధ్యత పూర్తికాదని,ఇప్పటికే మంజూరైన స్థలాలను పూర్తి స్థాయి జర్నలిస్టు కాలనీగా తీర్చిదిద్దడమే అసలు సవాలన్నారు, వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో జర్నలిస్టుల హక్కులు, సంక్షేమంపై మరింత ముందుకు సాగుతామన్నారు.భూమి, రహదారులు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలతో పాటు అర్హులైన మిగిలిన జర్నలిస్టులకు స్థలాల సాధన, ప్రభుత్వ శాఖలతో నిరంతర సమన్వయం వంటి అంశాలు సొసైటీ ముందున్న ప్రధాన బాధ్యతలుగా మారనున్నాయి. ఈ నేపథ్యంలో హౌసింగ్ సొసైటీని సమర్థవంతంగా నిర్వహిస్తూ జర్నలిస్టులందరి భాగస్వామ్యంతో కాలనీ అభివృద్ధికి కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఉందని పలువురు జర్నలిస్టులు అభిప్రాయపడ్డారు. ఏకగ్రీవ నియామకంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని, జర్నలిస్టుల ప్రయోజనాల కోసం అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని లాయక్ పాషా తెలిపారు.హౌసింగ్ సొసైటీ ఛైర్మన్ గా నియమితులైన లాయక్ పాషకు పుర ప్రముఖులు, న్యాయవాదులు, జర్నలిస్టు సంఘం నాయకులు, సహచర జర్నలిస్టులు, శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు.

## కళాశాలను డీఐఈఓ కల్పన తనిఖీ



**అధ్యాపకులకు పలు సూచనలు**

ముత్తారం సెప్టెంబర్ 28(వుదయం ప్రతినిధి):

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను పెద్దపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి (డీఐఈఓ) డి. కల్పన సోమవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కళాశాలలో బోధన,విద్యార్థుల హాజరు,సిలబస్ పురోగతి,నిర్వహిస్తున్న పరీక్షల వివరాలను ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు.తరగతి గదులను సందర్శించి విద్యార్థుల విద్యా ప్రగతిని పరిశీలించారు.అనంతరం అధ్యాపకులతో సమావేశమై విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల హాజరు శాతం మెరుగుదల,సిలబస్‌ను నిర్దేశిత గడువులో పూర్తి చేయడం,పరీక్షల నిర్వహణలో నాణ్యత పాటించడం వంటి అంశాలపై పలు సూచనలు చేశారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రతి అధ్యాపకుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. కళాశాలకు విచ్చేసిన డీఐఈఓ డి. కల్పనను అధ్యాపకులు శాలువాతో ఘనంగా సత్కరించారు.





## ఎలెటి భూమారెడ్డి మృతి

**నివాళులర్పించి అంతిమయాత్రలో జువ్వాడి కృష్ణారావు**

మల్లాపూర్ సెప్టెంబర్ 28 (వుదయం విలేకరి)

మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యురాలు ఏలేటి నర్సు భర్త భూమారెడ్డి సోమవారం మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ముత్యంపేట గ్రామంలో గల వారి స్వగృహానికి వెళ్లి మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన అనంతరం జరిగిన అంతిమ యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈపరామర్శలో స్థానిక సర్పంచ్ తేలు నరేష్ నియోజకవర్గ ఆత్మ కమిటీ కన్వీనర్ వాకిటి భూమారెడ్డి విజయేందర్ రెడ్డి అల్లూరి మహేష్ రెడ్డి రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి

పెద్దపల్లి, సెప్టెంబర్ 28 (వుదయం ప్రతినిధి)



ఈరోజు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ గారిని హైదరాబాద్‌లోని వారి నివాసంలో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి గారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి నియోజకవర్గానికి సంబంధించిన పలు ముఖ్య అంశాలతో పాటు, నియోజకవర్గంలోని ప్రజా సమస్యలు, ప్రస్తుత రాజకీయ పరిణామాలు మరియు పార్టీ కార్యకలాపాలపై కేటీఆర్ గారితో చర్చించారు. అలాగే పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం తదితర అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం సమన్వయంతో ముందుకు సాగుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని దాసరి మనోహర్ రెడ్డి గారు తెలిపారు.

## డబ్బులు అడిగిన వ్యక్తిపై దాడి చేసి బెదిరింపు

కోరుట్ల సెప్టెంబర్ 28 (వుదయం ప్రతినిధి)

కోరుట్ల మండలం సర్పరాజుపల్లి గ్రామానికి చెందిన కొక్కు రాజు (40) ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కోరుట్ల పోలీసులు తెలిపారు వివరాల్లోకి వెళితే సౌదీలో పని చేసిన సమయంలో జరిగిన ఆర్థిక లావాదేవీలకు సంబంధించి సింహాల మధు తనకు 12 లక్షల రూపాయలు ఇవ్వాల్సి ఉందని పలుమార్లు డబ్బులు అడిగినప్పటికీ వాయిదా వేస్తూ వచ్చాడని తెలిపారు తేదీ 27 9 2026 రాత్రి సుమారు 10 గంటల సమయంలో సర్పరాజుపూర్ బస్టాండ్ వద్ద నుండి బైక్‌పై వెళ్తుండగా గణేష్ (మధు కొడుకు) దిలీప్ రఘురాం హరీష్ తదితరులు తనను అడ్డగించి దూషిస్తూ ముఖం దవడపై కొట్టి ఇకపై డబ్బులు అడిగితే చంపుతామని బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు ఇట్టి ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## ప్రజావాణికి 140 అర్జీలు

**సత్వర పరిష్కారానికి అధికారులకు డీఆర్వో జయశ్రీ ఆదేశం**

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబరు 28 (వుదయం ప్రతినిధి) :

ప్రజా సమస్యల పరిష్కారం కోసం సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన ప్రజావాణికి 140 దరఖాస్తులు వచ్చాయి. జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, వాటిని పరిశీలించారు. సంబంధిత శాఖల అధికారులకు పంపించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణికి వచ్చే ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అర్జీదారులకు సకాలంలో పరిష్కారం అందేలా చూడాలన్నారు.

**ఆర్డీఓ కార్యాలయాల్లోనూ..**

సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి నాలుగు దరఖాస్తులు వచ్చాయి. వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో రెండు అర్జీలు అందాయి. సంబంధిత శాఖల అధికారులకు వాటిని పంపించి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో వెంకట మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాల పనులను వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- పుష్కర ఘాట్ల అభివృద్ధి, గౌతమేశ్వర ఆలయ పునర్నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలి
- పుష్కరాల కోసం అవసరమైన భూసేకరణను వేగవంతంగా పూర్తి చేయాలి
- మంథనిలో పుష్కరాల పనులు, భూసేకరణ అంశాలపై క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్

మంథని, సెప్టెంబర్-28 (వుదయం ప్రతినిధి)



మంథని పట్టణంలో గోదావరి పుష్కరాల సందర్భంగా చేపట్టనున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్ణీత సమయంలోగా పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. సోమవారం మంథనిలో జిల్లా కలెక్టర్ పర్యటించి గోదావరి పుష్కర ఘాట్ల నిర్మాణ పనులు, గౌతమేశ్వర ఆలయ పునర్నిర్మాణ పనులు, పుష్కరాల కోసం చేపట్టాల్సిన భూసేకరణ తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో సంబంధిత అధికారులు, రైతులతో పుష్కరాల అవసరాలకు సంబంధించిన ఎండోమెంట్, ఇరిగేషన్ భూసేకరణ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని మంథనిలో అవసరమైన అభివృద్ధి పనులను ముందస్తుగా పూర్తి చేయాలని సూచించారు. పుష్కరాల కోసం అవసరమైన భూమిని త్వరితగతిన సేకరించి, పెండింగ్‌లో ఉన్న భూసేకరణ అంశాలను నిబంధనల ప్రకారం పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. భూసేకరణకు సంబంధించి రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు.

రైతులకు నిబంధనల ప్రకారం పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామనే, పుష్కరాల పనులకు అవసరమైన భూమిని సకాలంలో అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఎండోమెంట్, ఇరిగేషన్ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. గోదావరి పుష్కర ఘాట్ల అభివృద్ధికి సంబంధించిన పనులను త్వరగా ప్రారంభించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఘాట్ల వద్ద భక్తులకు అవసరమైన మౌలిక వసతులు, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, రహదారులు, పార్కింగ్ తదితర సౌకర్యాలను ముందుగానే ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. పుష్కరాల సమయంలో పెద్ద సంఖ్యలో భక్తులు గోదావరి తీరానికి వచ్చే అవకాశం ఉన్నందున భక్తుల రాకపోకలకు అనుగుణంగా ఘాట్ల అభివృద్ధి, రహదారుల అనుసంధానం, వాహనాల పార్కింగ్, భద్రత తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. మంథనిలోని గౌతమేశ్వర ఆలయ పునర్నిర్మాణ పనులను కూడా త్వరగా ప్రారంభించి, అవసరమైన ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎండోమెంట్ శాఖ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులు, భూసేకరణకు సంబంధించిన అంశాలను వెంటనే పరిష్కరించి పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. మల్లెపల్లి బాలుర డిగ్రీ కళాశాలను స్థానిక బాలుర పాఠశాల ఆవరణలోకి మార్చిన నేపథ్యంలో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తరగతి గదులు, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, ఫర్నిచర్ తదితర అవసరాలను పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ పర్యటనలో ఆర్డీవో, సురేష్ మున్సిపల్ కమిషనర్ మనోహర్, తాసిల్దార్ ఆరిఫోద్దిన్, సంబంధిత శాఖల అధికారులు, ఆర్డీఓ కార్యాలయ అధికారులు, ఎండోమెంట్, ఇరిగేషన్ శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్
- ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య : 62

జగిత్యాల సెప్టెంబర్ 28 (వుదయం ప్రతినిధి)



ప్రజావాణి ద్వారా ప్రజల నుండి అందుతున్న ఫిర్యాదులు వినతులపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు వినతులను స్వీకరించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల నుండి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నారని తెలిపారు ప్రజల నుండి అందుతున్న ప్రతి ఫిర్యాదును అధికారులు బాధ్యతాయుతంగా తీసుకొని సంబంధిత సమస్యపై సమగ్ర విచారణ జరిపి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు ప్రజావాణి ద్వారా అందిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు తేది 28 9 2026 సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 62 ఫిర్యాదులు వినతులు అందాయని వాటిని సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకొని పరిష్కరించాలని సూచించారు ప్రజావాణి ద్వారా అందిన ప్రతి దరఖాస్తును అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడంతో పాటు దరఖాస్తుదారులకు తగిన సమాచారం అందించాలని పేర్కొన్నారు ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కెవై ప్రసాద్ జిల్లా అధికారులు వివిధ శాఖల అధికారులు మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానేష్ కుమార్ మిశ్రా వెంటనే రాజీనామా చేయాలి

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు డిమాండ్**

కోరుట్ల సెప్టెంబర్ 28 (వుదయం ప్రతినిధి)



కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ మిశ్రా తక్షణమే తన పదవి నుంచి వైదొలగాలని తను చేసిన తప్పులకు దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేశారు ఏఐసీసీ పీసీసీ పిలుపు మేరకు సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య అధ్యక్షత వహించగా జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మాకునూరి సంజయ్ కుమార్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంఘనపట్ల దినేష్ తదితరులు పాల్గొన్న ఈ ధర్నాకు జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో కోరుట్ల నియోజకవర్గం నుండి తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు అన్ని మండలాలు మున్సిపాలిటీల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు ఈ ధర్నా కార్యక్రమానికి తరలి వెళ్లారు ధర్నా కార్యక్రమంలో కృష్ణారావు తో పాటు మెట్పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారం లింబాద్రి వైస్ చైర్మన్ నవీన్ పలువురు కౌన్సిలర్లు కోరుట్ల పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్ కౌన్సిలర్లు పట్టణాల కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి రైసోయోద్దీన్ మల్లాపూర్ కోరుట్ల ఇబ్రహీంపట్నం మెట్టుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొంతం రాజం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి ఆర్ సదానంద చారి కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శిలు ఉపాధ్యక్షులు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురిలో అభివృద్ధి పనులపై మున్సిపల్ కౌన్సిల్ కసరత్తు

- పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనే ధ్యేయం
- చైర్మన్ వేముల నాగలక్ష్మి అధ్యక్షతన సాధారణ సమావేశం
- పలు అభివృద్ధి ప్రతిపాదనలకు కౌన్సిల్ ఆమోదం



ధర్మపురి సెప్టెంబర్ 28(వు దయం ప్రతినిధి):

ధర్మపురి పట్టణ అభివృద్ధికి సంబం ధించిన పలు కీలక అంశాలపై మున్సి పల్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో విస్తృతంగా చర్చించారు.పట్టణ ప్రజల అవసరాలకు అనుగుణంగా చేపట్టా ల్సిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతుల కల్పనపై సభ్యులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. సోమవారం ధర్మపురి పురపాలక సంఘ కార్యాలయంలో చైర్మన్ వేముల.నాగలక్ష్మి ,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.పట్టణ అభివృద్ధికి సంబం ధించిన పలు ప్రతిపాదనలను అధికారులు కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు. పురపాలక సంఘ పరిధిలో అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టడం,ప్రజలకు అవసరమైన సౌకర్యాలను మరింత మెరుగు పరచడం,వివిధ శాఖల సమన్వ యంతో పనులను వేగవం తంగా ముందుకు తీసుకెళ్లడం వంటి అంశాలపై ప్రధానంగా చర్చిం చారు. సభ్యులు లేవనెత్తిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని,సంబంధిత ప్రతిపాద నలకు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.పట్టణంలో ప్రజలకు మెరుగైన పురపాలక సేవలు అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని నిర్ణయిం చారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఇందారపు రామన్న,కౌన్సిల్ సభ్యులు,కో–ఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సీఎం రాక.. పకడ్బందీ ఏర్పాట్లు

**హెలిప్యాడ్ నుంచి సభాస్థలి వరకు భద్రత కట్టుదిట్టం**

**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 28 (వుదయం ప్రతినిధి) :**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నెల 30న రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. సోమవారం రగుడు ప్రైవేట్ రోడ్డులోని బహిరంగ సభాస్థలిని ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్, కలెక్టర్ గరిమ అగర్వాల్, ఎస్పీ మహేష్ బి.గితే, కామారెడ్డి ఎస్పీ రాజేష్‌చంద్ర, ఐజీపీ ఎస్పీ మాధవరావుతో కలిసి పరిశీలించారు.అంతకుముందు సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానంలో కొనసాగుతున్న హెలిప్యాడ్ నిర్మాణ పనులను కలెక్టర్, ఎస్పీలు పరిశీలించారు. హెలిప్యాడ్ నుంచి సభాస్థలి సీఎం చేరుకునే మార్గంలో భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు పకడ్బందీగా చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

**అభివృద్ధి పనులకు శంకుస్థాపన..**

సీఎం రేవంత్‌రెడ్డి జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారని ఆది శ్రీనివాస్ తెలిపారు. అనంతరం రగుడు బైపాస్ రోడ్డులోని మైదానంలో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సీఎం పర్యటన నేపథ్యంలో కలెక్టరేట్‌లో కలెక్టర్ గరిమ అగర్వాల్, ఎస్పీ మహేష్ బి.గితే తదితర అధికారులు వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. హెలిప్యాడ్, సభా వేదిక, పార్కింగ్ ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్‌అండ్‌బీ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారులు పారిశుధ్యం, తాగునీటి వసతి కల్పించాలని సూచించారు. విద్యుత్ సరఫరాకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఎన్‌పీడీసీఎల్ అధికారులకు సూచించారు. ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు శ్రీధర్‌బాబు, కేవీఎస్ కుమారి, ఆర్‌అండ్‌బీ ఈఈ భీమ్లానాయక్, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్, ఎక్సైజ్ అధికారి హిమశ్రీ, డీఎస్పీలు నాగేంద్రాచారి, నర్సిరెడ్డి, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



# వస్త్ర పరిశ్రమకు ఊతం.. కార్మికులకు భరోసా



- రూ.300 కోట్లకు పైగా బకాయిల చెల్లింపు
- రూ.50 కోట్లతో యార్న్ బ్యాంకు ఏర్పాటు
- సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ప్రతినిధులతో ఉన్నతస్థాయి సమావేశం

**సిరిసిల్ల, సెప్టెంబర్ 28 (వుదయం ప్రతినిధి):**

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధి, కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. సిరిసిల్లలోని చేనేత, జౌళి, పవర్‌లూమ్ రంగానికి సంబంధించిన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఐడీఓసీలో సోమవారం ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, విజయరమణారావు, వేముల వీరేశం, పరిశ్రమలు, వాణిజ్యం, టెక్స్‌టైల్స్ శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, కలెక్టర్ గరిమ అగర్వాల్, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు తదితరులు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ప్రతినిధులతో సమావేశమయ్యారు. పరిశ్రమ ప్రస్తుత పరిస్థితి, పవర్‌లూమ్ రంగం అభివృద్ధి, ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలు, కార్మికుల ఉపాధి తదితర అంశాలపై చర్చించారు.సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు రూ.300 కోట్లకు పైగా బకాయిలను చెల్లించామని ఆది శ్రీనివాస్ తెలిపారు. జిల్లాలోని 132 మ్యాక్స్ సంఘాలకు గతేడాది 6.86 కోట్ల మీటర్ల ఇందిరా మహిళాశక్తి చీరల ఆర్డర్లు ఇచ్చామని, ఈ ఏడాది 6.33 కోట్ల మీటర్ల ఆర్డర్లు ఇచ్చినట్లు చెప్పారు. పాఠశాల యూనిఫాం కోసం గతేడాది 1.03 కోట్ల మీటర్ల ఆర్డర్లు ఇవ్వగా.. ఈ ఏడాది సుమారు 37 లక్షల మీటర్ల ఆర్డర్లు ఇచ్చినట్లు వివరించారు.వస్త్ర పరిశ్రమ కార్మికులు ఉపాధి, భవిష్యత్తుపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆది శ్రీనివాస్ అన్నారు. పరిశ్రమకు అవసరమైన ముడిసరుకు అందుబాటులో ఉండేలా రూ.50 కోట్లతో యార్న్ బ్యాంకును ఏర్పాటు చేసి క్రెడిట్‌పై నూలు అందిస్తున్నట్లు తెలిపారు. కామన్ ఫెసిలిటీ సెంటర్‌తో పాటు ఇతర మౌలిక వసతుల అంశాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.

**అన్ని అంశాలపై నివేదిక..**

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సిరిసిల్లలో ఇందిరా మహిళాశక్తి చీరల ఉత్పత్తి ద్వారా వస్త్ర పరిశ్రమ కార్మికులకు ఉపాధి కల్పిస్తున్నామని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ తెలిపారు. పరిశ్రమ ప్రతినిధులు సమావేశంలో ప్రస్తావించిన అన్ని అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఇప్పటికే పలు సమస్యలను పరిష్కరించామని, సమావేశంలో వచ్చిన సూచనలపై సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో హ్యాండ్‌లూమ్స్, టెక్స్‌టైల్స్ శాఖ అదనపు డైరెక్టర్ ఎన్.వెంకటేశ్వర్‌రావు, జాయింట్ డైరెక్టర్ ఇందుమతి, ఏడీ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల సీఎం పర్యటనను విజయవంతం చేయాలి

- జగిత్యాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివెళ్లాలి
- నాయకులతో సమావేశమైన ఎమ్మెల్యే సంజయ్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నందయ్య

**జగిత్యాల సెప్టెంబర్ 28 (వుదయం ప్రతినిధి)**



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఈ నెల 30వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి నిర్వహించనున్న పర్యటన అభివృద్ధి కార్యక్రమాలు బహిరంగ సభను విజయవంతం చేసేందుకు జగిత్యాల నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లాలని జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ ఎం సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా జగిత్యాల పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించి ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు నాయకులు కార్యకర్తల తరలింపు తదితర అంశాలపై చర్చించారు నియోజకవర్గంలోని ప్రతి మండలం పట్టణం గ్రామం నుంచి పార్టీ శ్రేణులు సమన్వయంతో పెద్ద సంఖ్యలో సిరిసిల్లకు తరలివెళ్లేలా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు ప్రజాప్రతినిధులు మండలాల ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ,ఆరోగ్య శాఖలో పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

- జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ అధికారి వై. పవిత్ర
- జాతీయ ఆరోగ్య మిషన్ కింద వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**పెద్దపల్లి, సెప్టెంబర్-28 (వుదయం ప్రతినిధి)**

పెద్దపల్లి జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమం కింద వైద్య ఆరోగ్య శాఖలో వివిధ ఖాళీల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమైనదని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి వై. పవిత్ర సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలను లాబ్ టెక్నీషియన్ (Lab Technician) – 08, స్టాఫ్ నర్స్ (Staff Nurse) – 15, ఎంఎల్‌హెచ్‌పి (MLHP) – 08, ఎస్టీఎల్ఎస్ (STLS) – 02, ఏఎన్ఎం (ANM) – 03, ఫార్మసిస్ట్ (Pharmacologist/Pharmacist) – 01, పాథాలజిస్ట్ (Pathologist) – 01, ఓబిజి స్పెషలిస్ట్ (OBG Specialist) – 02 చొప్పున మొత్తం పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, ఆసక్తి గల అభ్యర్థులు పూర్తి వివరాలు, అప్లికేషన్ కొరకు జిల్లా అధికారిక వెబ్‌సైట్ www.peddapalli.telangana.gov.in లో చూడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు
- కలెక్టర్లు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి క్షేత్ర స్థాయి పరిస్థితులను పరిశీలించాలి
- ఆహారం పారిశుధ్యం ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి
- ఫుడ్ పాయిజనింగ్ ఎలుకలు పాముకాటు ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు
- రెసిడెన్షియల్ విద్యాసంస్థల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

**జగిత్యాల సెప్టెంబర్ 28 (వుదయం ప్రతినిధి)**



రాష్ట్రంలోని పాఠశాల విద్య ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ శాఖల పరిధిలోని అన్ని రెసిడెన్షియల్ విద్యాసంస్థలను పటిష్టంగా పర్యవేక్షిస్తూ విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు సోమవారం రెసిడెన్షియల్ విద్యాసంస్థల నిర్వహణ విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు జగిత్యాల సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రత ఆరోగ్యం విద్యతో పాటు మౌలిక వసతులపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు రెసిడెన్షియల్ విద్యా సంస్థలను క్రమం తప్పకుండా ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను ప్రత్యక్షంగా పరిశీలించాలని సూచించారు ముఖ్యమంత్రి ఇటీవల నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు చేపడుతున్నప్పటికీ కొన్ని చోట్ల ఫుడ్ పాయిజనింగ్ ఎలుకలు పాముకాటు వంటి ఘటనలు చోటు చేసుకోవడం పై ఆవేదన వ్యక్తం చేసిన విషయాన్ని సీఎస్ ప్రస్తావించారు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో ఆహారం తయారీ ఆహార పదార్థాల నిల్వ వినియోగంలో నిర్దేశిత ప్రామాణిక నిర్వహణ విధానాలను తప్పనిసరిగా పాటించాలని సీఎస్ తెలిపారు విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత పారిశుధ్య నిర్వహణ ఉపాధ్యాయుల హాజరు విద్యార్థుల హాజరు మౌలిక వసతుల లోపాలు తదితర అంశాలను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు సాధ్యమైన చోట్ల వంటశాలల ఆధునీకరణ పనులను వీలైనంత త్వరగా చేపట్టాలని సూచించారు.

జిల్లాలో రెసిడెన్షియల్ విద్యాసంస్థలకు సంబంధించి ఏదైనా ప్రతికూల నివేదిక వచ్చినప్పుడు సంబంధిత అధికారులు వెంటనే క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని సీఎస్ సూచించారు తప్పుడు సమాచారం ప్రచారంలో ఉన్నట్లు తేలితే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని వాస్తవంగా ఏదైనా సమస్య ఉన్నట్లు నిర్ధారణ అయితే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు ప్రభుత్వం డైట్ ఛార్జీలు కాస్మెటిక్ ఛార్జీలను పెంచి అమలు చేస్తోందని కాస్మెటిక్ ఛార్జీలను ప్రస్తుతం డీబీటీ ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు.రానున్న శీతాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు స్నానానికి వెచ్చని నీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన దుప్పట్లను ముందుగానే సమకూర్చాలని సీఎస్ ఆదేశించారు అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న రెసిడెన్షియల్ విద్యాసంస్థల భవన యజమానులతో కలెక్టర్లు సమావేశమై అవసరమైన మార్పులు మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు . యూనిఫాం క్లాత్ ఇప్పటికే జిల్లాలకు చేరినందున కుట్టు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు రెసిడెన్షియల్ విద్యాసంస్థల నిర్వహణకు సంబంధించిన అన్ని అంశాలను సమగ్రంగా పర్యవేక్షిస్తూ క్షేత్ర స్థాయిలో చేపట్టిన చర్యలు సమస్యల పరిష్కార వివరాలను ఇంటిగ్రేటెడ్ పోర్టల్‌లో క్రమం తప్పకుండా నవీకరించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు కలెక్టర్లను ఆదేశించారు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సంబంధిత సంక్షేమ శాఖల అధికారులు విద్యాశాఖ అధికారులు రెసిడెన్షియల్ విద్యాసంస్థల పర్యవేక్షణ అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనోత్సవాల్లో విశేష సేవలందించిన ట్రాన్స్‌జెండర్లు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వాల్మీకి ఆవాస్ విద్యార్థులకు ప్రశంస పత్రాలు

**సేవా స్ఫూర్తితో ముందుకు వచ్చిన 107 మందిని అభినందించిన జిల్లా సుపరిండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్**

**జగిత్యాల సెప్టెంబర్ 28 (వుదయం ప్రతినిధి)**



జగిత్యాల జిల్లాలో మూడు రోజుల పాటు నిర్వహించిన గణేష్ నిమజ్జనోత్సవాలను ప్రశాంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించడంలో పోలీస్ శాఖకు సహకరిస్తూ విశేష సేవలు అందించిన ట్రాన్స్‌జెండర్లు ఎన్‌సీసీ ఎన్ఎస్ఎస్ వాల్మీకి ఆవాస్ విద్యార్థులను జిల్లా సుపరిండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్ అభినందించారు ఈ సందర్భంగా సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నిమజ్జన బందో బస్తులో పాల్గొన్న 107 మందికి ప్రశంస పత్రాలను అందజేసి వారి సేవలను అభినందించారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజా భద్రత శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులతో పాటు సమాజంలోని ప్రతి వర్గం భాగస్వామ్యం కావడం అభినందనీయమన్నారు గణేష్ నిమజ్జనోత్సవాల సందర్భంగా నిమజ్జన ప్రాంతాలు ప్రధాన కూడళ్లు శోభాయాత్ర మార్గాల్లో ట్రాఫిక్ నియంత్రణకు పోలీస్ సిబ్బందితో సమన్వయంతో ట్రాన్స్‌జెండర్లు ఎన్‌సీసీ ఎన్ఎస్ఎస్ వాల్మీకి ఆవాస్ విద్యార్థులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించారని తెలిపారు వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించడం ట్రాఫిక్‌ను నియంత్రించడం శోభాయాత్ర మార్గాల్లో ప్రజలు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటంతో పాటు పోలీసులకు అవసరమైన సహకారం అందించారని ఎస్పీ పేర్కొన్నారు ఎన్‌సీసీ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు భవిష్యత్తులో పోలీస్ శాఖలో ఉద్యోగాలు సాధించేందుకు ఆసక్తి చూపితే పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విషయంలో పోలీస్ శాఖ తరపున అవసరమైన సహకారం మార్గదర్శకత్వం అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు ప్రశంస పత్రాలు అందుకున్న ట్రాన్స్‌జెండర్లు ఎన్‌సీసీ ఎన్ఎస్ఎస్ వాల్మీకి ఆవాస్ విద్యార్థులు తమ సేవలను గుర్తించి ప్రోత్సహించినందుకు జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు ప్రజల భద్రత శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖ నిర్వహించే కార్యక్రమాల్లో భవిష్యత్తులో కూడా తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి చేతన్ నితిన్ ఇన్స్పెక్టర్ లు కరుణాకర్ ఆరిఫ్ అలీ ఖాన్ వేణు ఎస్ఐ లు కుమారస్వామి మహేష్ సుప్రియా వాల్మీకి సేవా భారతి నుండి సుబ్రహ్మణ్యం సంపూర్ణ చారి 9వ బెటాలియన్ ఎన్‌సీసీ అధికారులు రాజు ఎస్‌కేఎన్ఆర్ ప్రొఫెసర్ ఎ శ్రీనివాస్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కె శ్రీనివాస్ ట్రాన్స్‌జెండర్లు ఎన్‌సీసీ ఎన్ఎస్ఎస్ వాల్మీకి ఆవాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 1న పెద్దపల్లిలో భారీ జాబ్ డ్రైవ్

- జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం. రాజశేఖర్
- నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

**పెద్దపల్లి, సెప్టెంబర్ 28 (వుదయం ప్రతినిధి)**

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు జిల్లా ఉపాధి శాఖ, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) రీజినల్ సెంటర్ సహకారంతో అక్టోబర్ 1న గురువారం పెద్దపల్లిలో భారీ జాబ్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం. రాజశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి బస్ స్టాండ్ సమీపంలోని బస్ డిపో ప్రాంగణంలో ఉన్న టాస్క్ రీజినల్ సెంటర్‌లో ఈ జాబ్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన యువతీ, యువకులు ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 2:00 గంటల వరకు హాజరుకావాలని సూచించారు. ఈ జాబ్ డ్రైవ్‌లో పలు ప్రముఖ కంపెనీల్లో వివిధ ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎల్.ఎన్. గ్రూప్‌లో అసెంబ్లీ ఆపరేటర్ పోస్టులకు నెలకు రూ.18,000 నుంచి రూ.21,000 వరకు, రేడియంట్ సంస్థలో ఇంటర్న్‌షిప్ ప్లేస్‌మెంట్ ప్రోగ్రామ్ ద్వారా రూ.13,000 నుంచి రూ.15,000 వరకు స్టైపెండ్, ఉద్యోగాలకు రూ.13,000 నుంచి రూ.20,000 వరకు వేతనం లభించనున్నట్లు తెలిపారు. ఐసీఐసీఐ బ్యాంక్‌లో రిలేషన్‌షిప్ మేనేజర్ పోస్టులకు సంవత్సరానికి రూ.3.1 లక్షల నుంచి రూ.3.5 లక్షల వరకు, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్‌లో బ్యాంకింగ్ అసోసియేట్ పోస్టులకు రూ.25,000 నుంచి రూ.45,000 వరకు వేతనం ఉంటుందని పేర్కొన్నారు. అదే విధంగా డి-మార్ట్‌లో క్యాషియర్, ప్రమోటర్స్ పోస్టులకు నెలకు రూ.18,000, నీమ్యాన్స్‌లో సేల్స్ ప్రమోటర్ పోస్టులకు నెలకు రూ.15,000 నుంచి రూ.25,000 వరకు, టెక్ మహీంద్రాలో డేటా అనలిస్ట్ పోస్టులకు సంవత్సరానికి రూ.3.8 లక్షల నుంచి రూ.4.1 లక్షల వరకు వేతనం లభించనున్నట్లు తెలిపారు. ఈ ఉద్యోగ అవకాశాలకు సంస్థలను బట్టి 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, డిప్లొమా, ఐటీఐ, పీజీ తదితర విద్యార్హతలు కలిగిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. కొన్ని పోస్టులకు వయస్సు, విద్యా విరామం తదితర ప్రత్యేక అర్హతలు వర్తిస్తాయని పేర్కొన్నారు. అర్హత కలిగిన పురుషులు, మహిళలు ఈ జాబ్ డ్రైవ్‌లో పాల్గొనవచ్చని, నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన వసతులు కల్పించాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు
- కలెక్టర్లు క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి
- ఆహారం, పారిశుధ్యం, హాజరు, మౌలిక వసతులపై నిరంతర పర్యవేక్షణ
- విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత.. అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా చర్యలు
- దసరా నాటికి ప్రతి విద్యార్థికి రెండు జతల కుట్టిన యూనిఫారాలు అందేలా చర్యలు
- రెసిడెన్షియల్ విద్యాసంస్థల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

**పెద్దపల్లి, సెప్టెంబర్-28 (వుదయం ప్రతినిధి)**



రాష్ట్రంలోని పాఠశాల విద్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల పరిధిలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థలను పటిష్టంగా పర్యవేక్షిస్తూ, విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం రెసిడెన్షియల్ విద్యాసంస్థల నిర్వహణ, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, విద్యతో పాటు వారికి అందుతున్న మౌలిక వసతులపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. కలెక్టర్లు క్రమం తప్పకుండా రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ఆకస్మికంగా తనిఖీ చేసి, క్షేత్రస్థాయి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించాలని సూచించారు. ముఖ్యమంత్రి ఇటీవల నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతున్నప్పటికీ కొన్ని చోట్ల ఆహార విషబాధ, ఎలుకలు, పాముకాటు వంటి ఘటనలు చోటుచేసుకోవడంపై ఆవేదన వ్యక్తం చేసిన విషయాన్ని సీఎస్ ప్రస్తావించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో ఆహారం తయారీ, ఆహార పదార్థాల నిల్వ, వినియోగంలో నిర్దేశిత ప్రామాణిక నిర్వహణ విధానాలను తప్పనిసరిగా పాటించాలని సీఎస్ తెలిపారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత, పారిశుధ్య నిర్వహణ, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, మౌలిక వసతుల లోపాలు తదితర అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. వంటశాలలను ఆధునీకరించే అవకాశం ఉన్న చోట్ల పనులను వీలైనంత త్వరగా చేపట్టాలని సూచించారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో క్షేత్రస్థాయి పరిస్థితులను ఉన్నతస్థాయిలో పర్యవేక్షించేందుకు రూపొందించిన డ్యాష్‌బోర్డ్‌ను కలెక్టర్లు క్రమం తప్పకుండా పరిశీలించాలని సంజయ్ జాజు తెలిపారు. విద్యాసంస్థల్లోని సౌకర్యాలు, లోపాలు, చేపట్టిన పరిష్కార చర్యల వివరాలను ఇంటిగ్రేటెడ్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని అన్నారు. తద్వారా క్షేత్రస్థాయిలో చేపట్టిన మార్పులను ఉన్నతస్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షించేందుకు వీలుంటుందని తెలిపారు. జిల్లాలో రెసిడెన్షియల్ విద్యాసంస్థలకు సంబంధించి ప్రతికూల నివేదికలు వచ్చినప్పుడు అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో విచారణ జరపాలని సీఎస్ సూచించారు. ఏదైనా సమాచారం తప్పుడు ప్రచారంగా ఉన్నట్లు నిర్ధారణ అయితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, వాస్తవంగా సమస్య ఉన్నట్లు తేలితే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వం డైట్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలను పెంచి అమలు చేస్తోందని, కాస్మెటిక్ ఛార్జీలను డీబీటీ ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు.

రానున్న శీతాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు స్నానానికి వెచ్చని నీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన దుప్పట్లను ముందుగానే సమకూర్చాలని సీఎస్ ఆదేశించారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న రెసిడెన్షియల్ విద్యాసంస్థల భవన యజమానులతో కలెక్టర్లు సమావేశమై అవసరమైన మార్పులు, మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఉపాధ్యాయుడికి అవసరమైన శిక్షణ అందేలా చర్యలు చేపట్టాలని సీఎస్ తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇకపై ప్రతిరోజూ ఒక లక్ష యూనిఫారాలు కుట్టేలా చర్యలు తీసుకోవాలని, దసరా నాటికి ప్రతి విద్యార్థికి రెండు జతల కుట్టిన యూనిఫారాలు అందేలా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. యూనిఫాం క్లాత్ ఇప్పటికే జిల్లాలకు చేరినందున కుట్టు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థల నిర్వహణకు సంబంధించిన అన్ని అంశాలను సమగ్రంగా పర్యవేక్షిస్తూ, క్షేత్రస్థాయిలో చేపట్టిన చర్యలు, సమస్యల పరిష్కార వివరాలను ఇంటిగ్రేటెడ్ పోర్టల్‌లో క్రమం తప్పకుండా అప్‌డేట్ చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు కలెక్టర్లను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా విద్యాశాఖ అధికారి శారద, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి ఎం.రవీందర్ ,బీసీ గురుకులాల కోఆర్డినేటర్ మణిదీప్తి, జిసిడిఓ కవిత, రెసిడెన్షియల్ సంస్థల పర్యవేక్షకులు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల అధికారి శ్రీనాథ్, మైనారిటీ సంక్షేమ గురుకుల పాఠశాలలు అధికారి,భాగ్యలక్ష్మి , గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలు శ్రీలత, అశోక్ కుమార్ సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలి

**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్‌రావు**

**కరీంనగర్, సెప్టెంబర్ 28 (వుదయం ప్రతినిధి) :**

ఓట్ల చోరీ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం ప్రజలకు సమాధానం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు డిమాండ్ చేశారు.ఏఐసీసీ పిలుపు, టీపీసీసీ ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కరీంనగర్ లో ఇందిరాచౌక్ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, అర్బన్ డీసీసీ అధ్యక్షుడు వైద్యుల అంజన్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, కాంగ్రెస్ నేతలు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, అనుబంధ సంఘాల నేతలు సర్పంచులు కార్యకర్తలు తదితరులు వందలాది మంది పాల్గొన్నారు

ఈ సందర్భంగా జరిగిన నిరసన కార్యక్రమంలో వెలిచాల రాజేందర్‌రావు మాట్లాడుతూ ఓట్ల చోరీ వ్యవహారంలో సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ వ్యవస్థకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఆయన వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం సీఈసీని ముందు పెట్టుకుని ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపించారు. పశ్చిమ బెంగాల్, బీహార్ సహా పలు రాష్ట్రాల్లో లక్షలాది మంది ఓటర్ల పేర్ల తొలగింపుపై ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోందన్నారు. తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఓటు హక్కును కాపాడుకునేందుకు ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాడాలని పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని కోరారు. ఓటర్ల హక్కులకు భంగం కలిగించే చర్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేసే వరకు ఆందోళన కొనసాగిస్తామని వెలిచాల రాజేందర్‌రావు స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ భారీ నిరసన - సీఈసీ జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మ దహనం!

**ఓటు చోరీ వ్యవహారంలో కేంద్ర ఎన్నికల కమిషనర్ తీరును నిరసిస్తూ పెద్దపల్లి కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ ఆందోళన. పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయ రమణారావు**

**పెద్దపల్లి, సెప్టెంబర్ 28 (వుదయం ప్రతినిధి)**



ఓటు చోరీ వ్యవహారంలో కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తీరును నిరసిస్తూ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు.అనంతరం కాంగ్రెస్ శ్రేణులు కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి తమ నిరసనను తెలిపారు. CEC కి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు హాజరై మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ... కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికల కమిషన్ ను అడ్డుపెట్టుకుని దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. CEC జ్ఞానేశ్ కుమార్ బీజేపీకి తొత్తుగా వ్యవహరిస్తూ... బీజేపీ చెప్పినట్లుగా ఓట్లను తొలగిస్తున్నారని, దొంగ ఓట్లను చేరుస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. AICC అగ్రనేత రాహుల్ గాంధీ గారు పార్లమెంటులో ఆధారాలతో సహా బయటపెట్టిన ఓటు చోరీ వ్యవహారం నూటికి నూరు శాతం నిజమని అన్నారు. బీజేపీ గెలిచిన చోట్ల ఓటర్ల జాబితాలో భారీగా అవకతవకలు జరిగాయని, దీనిపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్, NSUI నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని CEC కి వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు.

# మా చెరువు మాకే కావాలి

**హరిపురం కొత్తచెరువును ఇతర సొసైటీలో కలపొద్దంటూ ప్రజావాణిలో వినతి**

**ముత్తారం సెప్టెంబర్ 28(వుదయం ప్రతినిధి):**



ముత్తారం మండలం హరిపురం గ్రామానికి చెందిన కొత్త చెరువును ఇతర గ్రామాల మత్స్యకార సహకార సంఘంలో విలీనం చేయవద్దని కోరుతూ స్థానిక సర్పంచ్ మెంగని సమత తిరుపతి గ్రామస్తులతో కలిసి సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ హరిపురం గ్రామానికి చెందిన కొత్తచెరువుకు సంబంధించిన పన్నులను ఉమ్మడి గ్రామపంచాయతీ కాలం నుంచి హరిపురం గ్రామ ప్రజలే చెల్లిస్తున్నారని తెలిపారు.చెరువు నిర్మాణం జరిగిన నాటి నుంచి అది హరిపురం గ్రామ ఆధీనంలోనే ఉందని పేర్కొన్నారు.గతంలో ఈ చెరువు విషయంలో హరిపురం,మైదంబండ గ్రామాల మధ్య వివాదాలు కూడా చోటుచేసుకున్నాయని గుర్తు చేశారు.చెరువుపై హక్కు కోసం గ్రామస్తులు పోరాటం చేసి,పన్నులు చెల్లిస్తూ చెరువును కాపాడుకున్నారని తెలిపారు.గ్రామంలో ముదిరాజ్ కులానికి చెందిన వారి సంఖ్య తక్కువగా ఉండటంతో ఇప్పటివరకు ప్రత్యేక మత్స్యకార సహకార సంఘం ఏర్పాటు కాలేదన్నారు.గ్రామంలోని దళితులు,ముదిరాజ్ కులస్తులను కలిపి హరిపురం గ్రామానికే ప్రత్యేకంగా మత్స్యకార సొసైటీ ఏర్పాటు చేయాలని కోరారు.అలాగే కొత్తచెరువును ఇతర గ్రామాల సొసైటీలో కలపకూడదని,ఒకవేళ ఇప్పటికే ఏదైనా సొసైటీలో చేర్చినట్లయితే దానిని రద్దు చేసి హరిపురం గ్రామానికి ప్రత్యేక సొసైటీ మంజూరు చేయాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో యార రాజయ్య,గుర్రాల రాజయ్య,ఎండి రాజ్ మహ్మద్,రామంచ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారమే భూముల రీసర్వే ప్రక్రియ లక్ష్యం..

- భూ రీసర్వే ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి
- 120 ఏళ్ళ కింద భూ సర్వే జరిగింది.. మళ్ళీ మేము ఇప్పుడు నిర్వహిస్తున్నాం
- ఈ విషయంలో అలసత్వం ప్రదర్శించే అధికారులపై చర్యలు తప్పవు
  రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- రెవెన్యూ భూ రీసర్వే, ఇందిరమ్మ ఇండ్లు తదితర అంశాలపై ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సమీక్షలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలు



**వనపర్తి జిల్లా, వుదయం ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూముల రీసర్వే ప్రక్రియ భూ సమస్య లన్నింటికీ శాశ్వత పరిష్కారం చూపే మార్గమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సోమవారం వనపర్తి ఐడీఓసీ సమావేశ మందిరంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పరిధిలోని రెవెన్యూ, గృహ నిర్మాణం, భూముల సర్వే తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశానికి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తన సహచర మంత్రులైన జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి హాజరై సమీక్షించారు. ఈ సమావేశంలో మహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి లోకేష్ కుమార్, రిజిస్ట్రేషన్లు, స్టాంప్స్ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ హనుమంతు, గృహ నిర్మాణ శాఖ ఎండీ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉమ్మడి జిల్లాలోని మండలాల వారీగా భూముల రీ సర్వే ప్రక్రియపై తహసిల్దార్లు, సర్వేయర్లతో ఒక్కొక్కరిగా సమీక్షించి, పురోగతిపై ఆరా తీశారు. అదేవిధంగా సర్వే ప్రక్రియ పై రైతుల నుంచి వ్యక్తమవుతున్న అనుభవాలపై ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, దాదాపు 120 ఏళ్ల క్రితం భూముల సర్వే నిర్వహించారని, మళ్లీ ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించాలనే లక్ష్యంతో సమగ్ర రీసర్వే ప్రక్రియను చేపట్టిందని తెలిపారు. ఈ ప్రక్రియను అధికారులు అత్యంత ప్రాధాన్యతతో, పూర్తి బాధ్యతతో నిర్వహించాలని ఆదేశించారు. భూముల రీ సర్వే ద్వారా భూముల హద్దులు, యాజమాన్యానికి సంబంధించిన సమస్యలతో పాటు సాదా బైనామా వంటి దీర్ఘకాలిక సమస్యలకు కూడా పరిష్కారం లభించే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో రీసర్వేను పకడ్బందీగా నిర్వహించి ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో తొలి దశలో రీసర్వే ప్రక్రియ చేయడంతో పాటుగా, రాష్ట్రంలోని 413 నక్షాలో లేని గ్రామాలను సైతం రిసర్వే నిర్వహిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ముందుగా గ్రామాల సరిహద్దులను పక్కాగా నిర్ధారించుకుని, ఆ తర్వాత భూముల సర్వేను పక్కాగా చేపట్టాలని ఆదేశించారు. తహసీల్దార్ స్థాయి నుంచి జిల్లా కలెక్టర్ వరకు అధికారులందరూ క్షేత్రస్థాయికి వెళ్లి సర్వే ప్రక్రియను తప్పనిసరిగా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. రీ సర్వే కోసం ఆధునిక రోవర్లను అన్ని జిల్లాలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. నిర్దేశిత ప్రణాళిక ప్రకారం, నాణ్యతతో రీసర్వే ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని, నవంబర్ 15వ తేదీలోపు ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సర్వే విషయంలో అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అటవీ అధికారులు భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలి. రీ సర్వే ప్రక్రియకు సంబంధించి రైతులకు ఎప్పటికప్పుడు సమగ్ర సమాచారాన్ని అందించాలని, సర్వే విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు ఏవైనా సందేహాలు ఉంటే క్షేత్రస్థాయిలోనే వాటిని నివృత్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించినా, అవినీతికి పాల్పడినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో రీసర్వే ప్రక్రియ ఆశించిన స్థాయిలో ముందుకు సాగకపోవడంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. భూ సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకు అనుగుణంగా అధికారులు రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. లైసెన్స్డ్ సర్వేయర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీకి మించి ఎకరానికి రూ.60 చొప్పున చెల్లిస్తున్నామని, ప్రతి 15 రోజులకు ఒకసారి చెల్లింపులు చేస్తున్నామని తెలిపారు. సర్వేయర్లకు నెలవారీ వేతనం ఇస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వలేదని, అలాంటి విధానం సాధ్యం కాదని మంత్రి స్పష్టం చేశారు. రైతులను అనవసర కారణాలతో కార్యాలయాల చుట్టూ తిప్పుకోవడం సరికాదని, వారి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అధికారులను హెచ్చరించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న న్యాయమైన సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో నిజమైన అర్హులైన లబ్ధిదారులకు మంజూరు చేయాలని సూచించారు. ఇప్పటికే మొదటి దశలో ప్రతి నియోజకవర్గానికి 3,500 కేటాయించడం జరిగిందని తెలిపారు. రెండో దశలో ప్రతి నియోజకవర్గానికి 2000 ఇళ్లను కేటాయిస్తున్నట్లు తెలిపారు. తొలి దశలో చేసిన తప్పులు రెండో దశలో పునరావృతం కాకుండా చూడాలని ఆదేశించారు.

**వనపర్తి భూ సమస్యలను త్వరగా పరిష్కరించాలి**

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సమావేశంలో ప్రస్తావించిన రెవెన్యూ, భూ సమస్యలపై మంత్రి పొంగులేటి స్పందించారు. వనపర్తి పట్టణ శివారులోని సర్వే నంబర్ 9లో రెవెన్యూ, దేవాదాయ శాఖల మధ్య ఉన్న సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా వనపర్తి బైపాస్ రహదారికి సంబంధించి అటవీ శాఖకు ఇప్పటికే ప్రత్యామ్నాయ భూమి (సీఏ ల్యాండ్) కేటాయించినందున, ఈ అంశంలో మిగిలి ఉన్న సమస్యలను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ రెండు అంశాలకు సంబంధించి రెండు వారాల్లోగా పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు.

ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలు,కళాశాలలు,నైపుణ్య అభివృద్ధి కేంద్రాలకు భూములు కేటాయింపు సమస్యలు ప్రాధాన్యత నిచ్చి పరిష్కరించాలని అన్నారు.విద్యార్థుల భవిష్యత్ ముఖ్యమని,డిజిటల్ ,కృత్రిమ మేధ యుగంలో విద్యార్థులను ప్రపంచంతో. పోటీ పడేలా వారికి విద్య ను అందించవలసిన బాధ్యత ఉందని అన్నారు.రైల్వే బ్రిడ్జి ,రోడ్ల నిర్మాణం కు భూములు త్యాగం చేసిన వారికి పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వెంకటాపూర్ గ్రామంలో అటవీ,రెవెన్యూ శాఖలు సర్వే చేసి భూ సమస్య పరిష్కారం చేయాలని అన్నారు.మహబూబ్ నగర్ లో రాజీవ్ స్వగృహ శిథిలావస్థకు చేరుకుందని,అక్కడ ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం చేయాలని సూచించారు.జిల్లా కలెక్టర్ లు ప్రతి నెల నియోజకవర్గ సమస్యలపై సంబంధిత శాసన సభ్యులు,అధికారులతో సమావేశం ఏర్పాటు చేస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు.మహబూబ్ నగర్ పట్టణం లో ఇసుక సరఫరా కు రీచ్ ల రవాణా చేసి డంప్ చేస్తే ఇసుక సమస్య పరిష్కారం చేయాలని అన్నారు.

**దేవరకద్ర నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి ఆదేశాలు**

దేవరకద్ర ఎమ్మెల్యే ప్రస్తావించిన పలు సమస్యలపై మంత్రి పొంగులేటి స్పందిస్తూ, కొత్తకోట మండలం రాఘవేంద్ర కాలనీలోని టెనెంట్ ల్యాండ్ సమస్య పరిష్కారానికి మార్గాలు అన్వేషించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదే విధంగా కొత్తకోట మండలం ఈదులబావితండాలో దేవాదాయ శాఖ అదీనంలో ఉన్నట్లు చూపిస్తున్న భూముల సంబంధించిన సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి నియోజకవర్గం లో పలు రెవెన్యూ భూమి సంబంధిత సమస్యలు సమావేశంలో మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు.జడ్చర్ల లో దేవదయా భూములు గురించి,నిషేధిత జాబితా లో పెట్టిన వాటి పై సమావేశంలో ప్రస్తావించారు.

**ప్రజల అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి: మంత్రి జూపల్లి**

మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చే అర్జీలను జిల్లా అధికారులు క్రమబద్ధమైన విధానంలో పరిశీలించి పరిష్కార మార్గాలు చూపాలని సూచించారు. ప్రతి నెలలో ఒక్కో మండలానికి ఒక రోజును కేటాయించి, ఆ మండలానికి సంబంధించిన ప్రజా సమస్యలపై సమీక్ష నిర్వహించాలని తెలిపారు. సాధ్యమైన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యలు, అర్జీల స్వీకరణ కోసం ప్రత్యేక వాట్సాప్ నంబర్‌ను ఏర్పాటు చేసి ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ప్రజలు పంపించే అర్జీలను పరిశీలించి, వాటిపై సమీక్షలు నిర్వహిస్తూ పరిష్కార మార్గాలను చూపాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలు వారం రోజులకు మించి పెండింగ్‌లో ఉండకూడదని, ప్రతి అర్జీకి తగిన పరిష్కారం చూపేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు.

**రెవెన్యూ డివిజన్ ఏర్పాటు, ఇతర సమస్యలపై మంత్రి వాకిటి విజ్ఞప్తి**

మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, తన నియోజకవర్గంలో మక్తల్, ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా, గతంలో తన నియోజకవర్గం లో ప్రతిపాదిత పవర్ ప్లాంట్ కు సంబంధించిన భూ సమస్యను పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల భూ సమస్యలు, రెవెన్యూ అంశాలు, గృహ నిర్మాణ పథకాలకు సంబంధించిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రులు ఈ సందర్భంగా ఆదేశించారు. అంతకుముందు, వనపర్తి ఐడీఓసీ నుంచి జిల్లాలో నూతనంగా నిర్మించనున్న ఐదు ప్రభుత్వ కార్యాలయాల భవనాల నిర్మాణానికి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన చేసిన వాటిలో శ్రీరంగాపురం తహసీల్దార్ కార్యాలయం రూ.2.25 కోట్లు, ఆత్మకూరు తహసీల్దార్ కార్యాలయం రూ.2.25 కోట్లు, వీపనగండ్ల తహసీల్దార్ కార్యాలయం రూ.2.25 కోట్లు, చిన్నంబావి తహసీల్దార్ కార్యాలయం రూ.2.25 కోట్లు, వనపర్తి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం రూ.2.10 కోట్లు ఉన్నాయి. సమావేశంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, నాగర్ కర్నూల్ కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, నారాయణపేట జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక, మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా, కార్పొరేషన్ చైర్మన్ సరిత తిరుపతయ్య, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ, గృహ నిర్మాణ, అటవీ, దేవాదాయ శాఖల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రెసిడెన్షియల్ పాఠశాలలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి

**సి.ఎస్ సంజయ్ జాజు**
**మహబూబ్‌నగర్, వుదయం ప్రతినిధి**



జిల్లాలోని బి.సి, ఎస్.సి, ఎస్.టి, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల పని తీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, విద్యార్థులకు మెరుగైన విద్య, నాణ్యమైన ఆహారం, సురక్షితమైన వాతావరణం, అవసరమైన మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో రెసిడెన్షియల్ పాఠశాలల పనితీరుపై ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహబూబ్‌నగర్ జిల్లా నుండి, కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా రెవెన్యూ అధికారి ఎ. నిర్మల, సంబంధిత అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంజయ్ జాజు మాట్లాడుతూ, రెసిడెన్షియల్ పాఠశాలల్లో, వసతి గృహాల్లో పారిశుధ్యం, తాగునీరు, ఆహార నాణ్యత, వంటశాలల పరిశుభ్రత, ఆరోగ్య పరిస్థితులు, మౌలిక వసతులను అధికారులు తరచుగా తనిఖీ చేయాలని తెలిపారు. అలాగే విద్యార్థుల హాజరుతో పాటు సిబ్బంది హాజరును కూడా క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, మానసిక స్థితిపై ప్రత్యేక దృష్టి సారించాలని, అవసరమైన చోట కౌన్సెలింగ్ సదుపాయాలను బలోపేతం చేయాలని సూచించారు. విద్యార్థులకు సంబంధించిన సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించేందుకు నిరంతర పర్యవేక్షణ అవసరమని చెప్పారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో జరుగుతున్న తనిఖీలను ఒకే సమగ్ర యాప్ ద్వారా పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి సంస్థలో నిర్వహించే తనిఖీల వివరాలు, గుర్తించిన లోపాలు, తీసుకున్న చర్యలు, వాటి పురోగతిని ఆన్‌లైన్‌లో నమోదు చేసే విధంగా వ్యవస్థను రూపొందించాలని సూచించారు. సాంకేతికతతో పాటు క్షేత్రస్థాయి మానవ పర్యవేక్షణ కూడా సమాంతరంగా కొనసాగాలని స్పష్టం చేశారు.

పాఠశాలల్లో అమలు చేస్తున్న మంచి విధానాలు, ఉత్తమ పద్ధతులను జిల్లాల మధ్య పరస్పరం పంచుకోవాలని, తద్వారా అన్ని రెసిడెన్షియల్ సంస్థల్లో మెరుగైన ప్రమాణాలను అమలు చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. సమస్యలను గుర్తించడమే కాకుండా వాటికి శాశ్వత పరిష్కారాలు చూపే విధంగా అధికారులు పనిచేయాలని సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వంటశాలలు, ఆహార పదార్థాల నిల్వ, పారిశుధ్యం తదితర అంశాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని ఆదేశించారు. క్యాంపస్ పరిసరాల్లో డ్రైనేజీ, పెస్ట్ కంట్రోల్, తాగునీరు, ఇతర మౌలిక వసతులపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు, వైద్య సేవలు, భద్రతా చర్యలు పకడ్బందీగా అమలు చేయాలని, అవసరమైన చోట సంబంధిత శాఖల సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి విజయకుమారి, జిల్లా ఎస్ .సి సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి సునీత, జిల్లా ఎస్.టి సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి ఛత్రు నాయక్, ఆర్.సి.ఓ లు, రెసిడెన్షియల్ పాఠశాలల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సాయిరామ దేవాలయంలో టెండర్ ప్రక్రియ

**కోరుట్ల సెప్టెంబర్ 28 (వుదయం ప్రతినిధి)**

పట్టణ సాయిరామ దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం ఏడాది అనగా 5 10 2026 నుండి 24 5 2027 వరకు వివిధ వెళముల హక్కులకై దేవాలయ ఆవరణలో గల షాపుల లీజు హక్కలకై 1.10. 2026 గురువారం ఉదయం 11గంటలకు దేవాలయ కార్యాలయము నందు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో దేవాలయ కార్య నిర్వహణ అధికారిచే బహిరంగ వేలంలో నిర్వహించబడును

**బహిరంగ వేలం వివరములు ధరావత్తు సొమ్ము కాలపరిమితి**

కొబ్బరికాయలు అమ్ముకొని హక్కు కొరకు రూ. రెండు లక్షలు తేదీ 5.10.2026 నుండి 24.9.2027 వరకు, పూల దండలు అమ్ముకోవడానికి రూ.లక్ష తేదీ 5.10.2026 నుండి 24.9.2027 ,కొబ్బరి ముక్కలు పోగు చేసుకొనుటకు రూ.10 వేలు తేదీ 5.10 2026 నుండి 24.9.2027 పెళ్లి పందిళ్లు వేసుకుంటా వంట పాత్రలో కిరాయికి ఇచ్చు కొనుట క్యాటరింగ్ చేసుకుని హక్కు కొరకు రెండు లక్షల రూపాయలు తేదీ 5.10.2026 నుండి 24.9.2027 దేవాలయ ఆవరణలో షేట్టర్ లీజు హక్కు కొరకు 20 వేల రూపాయలు తేదీ 5.10.2026 నుండి 24. 9. 2027 వేలంపాట పూర్తయిన తర్వాత హెచ్చుపాటదారుడు ఆడిన మొత్తం డబ్బులు 50శాతం డబ్బులు వెంటనే చెల్లించి రసీదు పొందగలరు కావున ఎట్టి వేలంలో పాల్గొను ఆసక్తిగల వారు సకాలంలో విచ్చేసి ఫీల్డ్ టెండర్ కం బహిరంగ వేలంలో పాల్గొనగలరు వేలంలో పాల్గొన్న దలచిన వారు డిడి కార్యనిర్వాహణాధికారి సాయి రామా దేవాలయం కోరుట్ల పేరిట ఏదైనా షెడ్యూల్ బ్యాంకు లో చెల్లుబాటు ఆగునట్లు తీసుకొని రాగలరు లేదా నగదు రూపం లో చెల్లించగలరు వేలం పాట షరతులు వేలం సమయంలో చదివి వినిపించబడును.

# మతిస్థిమితం లేని బాలుడిని అన్నం సేవా ఫౌండేషన్‌కు అప్పగించిన చింతకాని ఎస్ఐ

**చింతకాని, సెప్టెంబర్ 28 (వుదయం ప్రతినిధి)**



మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో కొన్ని రోజులుగా మతిస్థిమితం లేని బాలుడు రోడ్లపై తిరుగుతూ కనిపిస్తున్నాడు. ఈ విషయాన్ని స్థానికులు, చింతకాని ఎస్ఐ జి. నరేష్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎస్ఐ జి. నరేష్ ఖమ్మంలోని అన్నం సేవా ఫౌండేషన్ నిర్వాహకులకు సమాచారం అందించారు. అనంతరం అన్నం సేవా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ అన్నం శ్రీనివాసరావుకు బాలుడిని అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ మండల పరిధిలో మతిస్థిమితం లేని వారు లేదా ఆపదలో ఉన్న వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు,నాగులవంచ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కంభం వీరభద్రం. హేచ్చ మంగపతి రావు, సిరిసేని బాబు, వంకాయలపాటి శ్రీను, కొల్లి సైదులు, జల్ల నాగేశ్వరరావు, ఆవుల విక్రం,మరియు పోలీస్ సిబ్బంది,స్థానిక గ్రామస్థులు పాల్గొనడం జరిగింది. బాలుడికి ఆశ్రయం కల్పించేందుకు ముందుకు వచ్చిన అన్నం సేవా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ అన్నం శ్రీనివాసరావుకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# పదోన్నతి బాధ్యతలను మరింత పెంచుతుంది

**ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి.పాటిల్**
**నాగర్ కర్నూల్,**
**సెప్టెంబరు 28 (వుదయం ప్రతినిధి):**

పదోన్నతి అనేది కేవలం ఉద్యోగంలో ఉన్నత స్థానానికి ఎదగడమే కాకుండా బాధ్యతలను మరింత పెంచుతుందని జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి. పాటిల్ అన్నారు. జిల్లాలోని వెల్దండ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ కే. శ్రీనివాసులు, వంగూరు పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ ఇబ్రహీం, కొల్లాపూర్ ఏఎస్ఐ రామస్వామి గౌడ్ ఇటీవలే ఎస్ఐలుగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ కి అభినందనలు తెలిపి, తన చేతుల మీదుగా ఎస్ఐ హోదాకు సంబంధించిన స్టార్స్ అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పదోన్నతి పొందిన ప్రతి పోలీస్ సిబ్బంది తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలన్నారు. పోలీస్ శాఖలో క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావం వంటి విలువలను పాటిస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, ఆర్ఐ రాఘవరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

